సూర్య 18 వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

మంగళవారం | 3 జూన్ 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 221
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, జ్యేష్ఠ శుద్ధ అష్టమి రా.12.44, పుబ్బ తె.3.52 వర్జ్యం ఉ.11.02 నుంచి 12.43 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.03 నుంచి 8.55 వరకు తిరిగి రా.10.51 నుంచి 11.35 వరకు

## ఆశలు, ఆకాంక్షలే కాదు
# సవాళ్లు ఒకటే

● ప్రజల అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాం ● భౌగోళికంగా వేరైనా ఒకేతరహా ప్రజాస్వామ్యం ● ఖనిజాలు, ఇంధనం, వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, రక్షణ, రైల్వేలతో పరస్పర సహకారం ● అంతరిక్షంతో పాటు సమగ్ర ఆర్థిక భాగస్వామ్యంతో కొత్త కొత్త అవకాశాలు ● లాటిన్ అమెరికా దేశాలతో మనం కలిసి పనిచేయవచ్చు ● భారత ప్రధాని నరేంద్రమోడీతో పరాగ్వే అధ్యక్షుడు భేటీ ● సీనియర్ మంత్రులు ప్రతినిధి వర్గంతో ప్రత్యేక సమావేశం

మీతో పాటు మీ ప్రతినిధి వర్గానికి మేం చాలా స్నేహపూర్వకమైన స్వాగతాన్ని పలుకుతున్నా అన్నారు భారత ప్రధాని నరేంద్రమోడీ. పరాగ్వే అధ్యక్షుడు భారత్ను సందర్శించిన సందర్భంగా ప్రధాని ఆయనతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ది ణ అమెరికాలో పరాగ్వే ఒక ముఖ్య భాగస్వామ్య దేశంగా ఉంది. భౌగోళికంగా చూస్తే మన దేశాలు వేరు కావచ్చు, కానీ మనం ఒకే తరహా ప్రజాస్వామిక విలువలను పంచుకొంటున్నాం. అంతేకాక మన దేశాల ప్రజల అభ్యున్నతి పట్ల కూడా మనం శ్రద్ధ తీసుకొంటున్నామన్నారు ప్రధాని నరేంద్రమోడీ.



6 లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

● 77 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్ ● 34 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ ● నష్టాలు మూటగట్టుకున్న మెటల్, ఐటీ సూచీలు

## అగ్రరాజ్యంపై భారత్ ప్రతిసుంకాలు



● నోటీసులకు స్పందించని అమెరికా ● రాయితీలకు కోత విధించే యోచనలో భారత్

వివరాలు-6లో

## ఉక్రెయిన్ ఆపరేషన్ స్పైడర్స్ వెబ్



6 లో

● రష్యా ఇంటెలిజెన్స్ కార్యాలయం పక్కనే గూఢచారుల మకాం ● రష్యా వ్యూహాత్మక బాంబర్ల దళంపై అనూహ్యదాడి

రష్యా నట్టింట ఉక్రెయిన్ గూఢచారులు కమాండ్ సెంటర్ ఏర్పాటు చేసుకొని.. 41 బాంబర్ విమానాలను పేల్చేశారు. కీవ్ నిర్వహించిన ఈ షాకింగ్ ఆపరేషన్ వివరాలు మెల్లగా బయటకు వస్తున్నాయి. దీనిని సమన్వయం చేసుకోవడానికి ఏకంగా రష్యా ఇంటెలిజెన్స్ సంస్థ ఎఫ్ఎస్బీ కార్యాలయం పక్కనే కోఆర్డినేషన్ సెంటర్ను నిర్వహించింది.

## బీఆర్ఎస్ పదేళ్ల
# పాలనలో విధ్వంసం

● నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నాం ● రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే మా అజెండా ● సీఎం రేవంత్‌రెడ్డి

తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ అజెండా అని ముఖ్యమంత్రి ఏ. రేవంతడ్డి అన్నారు. తమ ప్రభుత్వం బాధ్యతలు చేపట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



2 లో

## 100 శాతం 2 వేల నోట్లు వెనక్కి రాలేదు

● ఇంకా ప్రజల వద్ద ఉన్న నోట్లు రూ.6,181 కోట్ల పైమాటే ● ఎంపిక చేసిన పోస్టాఫీసుల్లో తక్షణం మార్చుకోవచ్చు ● ప్రకటన విడుదల చేసిన ఆర్బీఐ



6 లో

## ఉగ్రవాదానికి తావు లేదు

కొలరాడో దాడిపై శశి థరూర్



6 లో

## 8న మహా అనంత కుంభాభిషేకం



● 270 ఏళ్ల తర్వాత పద్మనాభస్వామి ఆలయంలో అతి పెద్ద కార్యక్రమం ● ఆలయం పునర్నిర్మాణ పనులు పూర్తయిన నేపథ్యం

వివరాలు-6లో

## బీసీ కులగణన
# దేశానికి ఆదర్శం

● రైతులకు పెట్టుబడి సాయం పెంచాం ● దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ ● మంత్రి పొన్నం ప్రభాకర్

బీసీ కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. జూన్2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేటలోని క్రికెట్ స్టేడియంలో జాతీయ జెండాను మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆవిష్కరించారు. సిద్దిపేట పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడానికి చాలా కార్యక్రమాలు చేపట్టామని వివరించారు మంత్రి పొన్నం ప్రభాకర్.రైతులకు పెట్టుబడి సాయం పెంచామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.



2 లో

## సంపన్న తెలంగాణ దిశగా
# సీఎం కృషి



2 లో

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

తెలంగాణను దేశంలోనే సుసంపన్నంగా నిలిపేందుకు సీఎం రేవంతడ్డి కృషి చేస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఎందరో అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణపై దేశంలోని అన్ని రాష్ట్రాల చూపు ఉండేలా చేశామని చెప్పారు.

## రెవెన్యూ వ్యవస్థలో
# మరో ముందడుగు

● ప్రజల వద్దకే రెవెన్యూ అధికారులు ● నేటి నుండి 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు ● మానవీయ కోణంలో భూ సమస్యలను పరిష్కరించాలి ● రెవెన్యూ అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హితవు

తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం తమ స్వార్ధం కోసం రెవెన్యూ వ్యవస్థను దుర్వినియోగపరచిన విధానాన్ని జరిగిన తప్పులను సరిచేసి మొత్తం వ్యవస్థను ప్రక్షాళన చేసి భూ పరిపాలనను ప్రజల వద్దకే తీసుకువెళ్తున్నామని రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.



3 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## 5న కాళేశ్వరం కమిషన్
# విచారణకు డుమ్మా?



2 లో

● 11న కమిషన్ ఎదుట హాజరుకానున్న కేసీఆర్ ● కేసీఆర్ కోరికను అంగీకరించిన కాళేశ్వరం కమిషన్

## తెలంగాణను ప్రేమించడంలో
# ముందున్నాం

● నాలుగు కోట్ల మంది కోసం మహాత్ముని స్ఫూర్తిగా తెలంగాణ కలగన్న కేసీఆర్ ● ఎన్నో అవమానాలను అధిగమించి తెలంగాణను సాధించిన గొప్ప నేత ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



2 లో

## కొండా లక్ష్మణ్ బాపూజీని
# జాతిపితగా ప్రకటించాలి

● బాపూజీ చరిత్రను పాఠ్యపుస్తకాలలో పొందుపరచాలి ● సామాజిక తెలంగాణ వస్తేనే బాపూజీకి నిజమైన నివాళులు ● బాపూజీ జన్మించిన సొంత ప్రాంతం ఆసిఫాబాద్ జిల్లాకు బాపూజీ పేరు పెట్టాలి ● రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ● బాపూజీ ఫెడరేషన్‌కు సహకరించిన వారికి కృతజ్ఞతలు ● రాపోలు జ్ఞానేశ్వర్

తెలంగాణ కోసం తన పదవిని త్యాగం చేసి చనిపోయినంత వరకు ఏది ఎలాంటి రాజకీయ పదవి చేపట్టని నిస్వార్థ నాయకుడు ఆచార్యకుండా లక్ష్మణ్ బాపూజీ అని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆచార్యకొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



2 లో

## తెలంగాణ ప్రముఖులకు రాష్ట్ర ప్రభుత్వ అవార్డులు



3 లో

● చెక్కులు అందజేసిన సీఎం ● అందెశ్రీ, గోరటి వెంకన్న, పాశం యాదగిరి, సుద్దాల అశోక్ తేజ, ఎక్కా యాదగిరి, జయరాజ్, గూడా అంజన్నలు ఎంపిక ● నలుమెల భాస్కర్‌కు కాళోజి పురస్కారం



# బీసీ కులగణన దేశానికి ఆదర్శం

● రైతులకు పెట్టుబడి సాయం పెంచాం
● దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ
● మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీసీ కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. జూన్2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేటలోని క్రికెట్ స్టేడియంలో జాతీయ జెండాను మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆవిష్కరించారు. సిద్దిపేట పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడానికి చాలా కార్యక్రమాలు చేపట్టామని వివరించారు మంత్రి పొన్నం ప్రభాకర్.రైతులకు పెట్టుబడి సాయం పెంచామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని తెలిపారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. హైదరాబాద్లో అంతర్జాతీయ స్థాయి పోటీలు నిర్వహించామని చెప్పుకొచ్చారు. సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్ని నిఘా ఏర్పాటు చేసి, నిర్మూలించామని చెప్పారు. ప్రజాపాలనే పరమావధిగా, జిల్లాను మరింతగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటున్నామని మంత్రి పొన్నం పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో విధ్వంసం

● నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నాం
● రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే మా అజెండా ● తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ అజెండా అని ముఖ్యమంత్రి ఏ. రేవంతడ్డి అన్నారు. తమ ప్రభుత్వం బాధ్యతలు చేపట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంతడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు మహిళలు మూలస్తంభాలు. కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. వారికి రూ.21వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు ఇచ్చాం. పాఠశాలల నిర్వహణ మహిళలకే అప్పగించాం. రుణాలిచ్చి బస్సులు కొనుగోలు చేయించాం. మహిళా సంఘాల బస్సులను ఆర్టీసీకి అద్దెకు తీసుకుని వాళ్లకి ఆదాయం కల్పిస్తున్నాం. క్యూఆర్ కోడ్ కార్డు ఇచ్చి మహిళలకు ఉచితంగా వైద్యపరీక్షలు చేయించే పథకాన్ని తీసుకొస్తాం. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజాప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రూ.2లక్షలలోపు రుణాలను మాఫీ చేశాం. ఆ పథకం కింద రైతుల ఖాతాల్లో రూ.26వేల కోట్లు జమ చేశాం. సన్నవడ్లు పండించిన రైతులకు క్వింటాల్కు రూ.500 బోనస్ ఇస్తున్నాం. దీనివల్ల రాష్ట్రంలో సన్నవడ్ల సాగు గణనీయంగా పెరిగింది. ఇవాళ రూ.2.75 లక్షల మెట్రిక్ టన్నుల సన్నధాన్యం ఉత్పత్తి అవుతోంది. రైతుల భూములపై వివాదాలు లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యం. అందుకే భూభారతి తీసుకొస్తున్నాం.
ఉద్యోగ నియామకాల్లో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేరుస్తూ వారి విశ్వాసాన్ని పొందాం. సివిల్స్కు ఎంపికైన వారికి ప్రోత్సాహకంగా రూ.లక్ష అందజేస్తున్నాం. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. గురుకుల విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో ఉండాలనేది మా ప్రభుత్వ ఉద్దేశం. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. రూ.200 కోట్లతో ఆయా చోట్ల భవన నిర్మాణాలు చేపట్టాం. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాన్ని ప్రక్షాళన చేశాం. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచాం. ఉస్మానియా ఆసుపత్రికి పూర్వవైభవం తీసుకొస్తాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.10లక్షలకు పెంచాం. వందేళ్లలో జరగని కులగణను తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది. ఈ విప్లవాత్మక నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోనూ కదలిక వచ్చింది. వచ్చే జనగణనలో కులగణన కూడా చేర్చుతామని కేంద్రం ప్రకటించింది అని సీఎం వివరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన తొమ్మిది



మందికి రూ.కోటి నగదును సీఎం రేవంతడ్డి అందజేశారు. ఉద్యమ సమయంలో ప్రజల గుండెల్లో నిలిచిన కవులు, కళాకారులు సాహితీవేత్తలకు నగదు పురస్కారం అందిస్తామని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సమయంలో సీఎం ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎక్కా యాదగిరిరావు, అందెశ్రీ, సుద్దాల అశోక్తేజ, జయరాజు, పాశం యాదగిరికి నగదు పురస్కారాన్ని అందించారు. దివంగత గూడ అంజయ్య, గద్దర్, బండి యాదగిరి తరఫున వారి కుటుంబసభ్యులు అందుకున్నారు. విదేశీ పర్యటనలో ఉన్న గోరటి వెంకన్న తరఫున ఆయన కుమార్తె పురస్కారాన్ని స్వీకరించారు.

## తెలంగాణను సుసంపన్నంగా
# నిలిపేందుకు సీఎం కృషి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణను దేశంలోనే సుసంపన్నంగా నిలిపేందుకు సీఎం రేవంతడ్డి కృషి చేస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఎందరో అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణపై దేశంలోని అన్ని రాష్ట్రాల చూపు ఉండేలా చేశామని చెప్పారు. ఖమ్మంలో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భట్టి విక్రమార్క మాట్లాడారు. తెలంగాణ ఆవిర్భ వించి నేటితో 11 ఏళ్లు పూర్తయింది. రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పిస్తున్నాను. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మాటలను స్ఫూర్తిగా తీసుకుని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను తీసుకొచ్చాం. కులమతాలకు అతీతంగా విద్యను అందిస్తున్నాం. మధిర నియోజకవర్గం బోనకల్ మండలాన్ని రెండో పైలట్ మండలంగా తీసుకున్నాం. రెవెన్యూ శాఖను పటిష్ఠం చేసేందుకు ప్రతి గ్రామానికి పరిపాలనాధికారిని నియమిస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం. ఆడబిడ్డల ప్రయాణ ఖర్చుల గురించి ఆలోచించి ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను కేటాయించాం. ప్రస్తుత యాసంగికి బోనస్ చెల్లించనున్నాం.
బాలిక పుట్టడం అదృష్టంగా భావించాలని మా పాప.. మా ఇంటి మణిదీపం అనే కార్యక్రమాన్ని చేపట్టాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తున్నాం. ఖమ్మం నగరం చుట్టూ జాతీయ రహదారులు రానున్నాయి. రింగ్ రోడ్డుకు చర్యలు చేపట్టాం. మున్నేరు నదిపై తీగల వంతెన నిర్మాణం చేపడుతున్నాం అని భట్టివిక్రమార్క వివరించారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీని జాతిపితగా ప్రకటించాలి

● బాపూజీ చరిత్రను పాఠ్యపుస్తకాలలో పొందుపరచాలి ● సామాజిక తెలంగాణ వస్తేనే బాపూజీకి నిజమైన నివాళులు
● బాపూజీ జన్మించిన సొంత ప్రాంతం ఆసిఫాబాద్ జిల్లాకు బాపూజీ పేరు పెట్టాలి ● రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ● బాపూజీ ఫెడరేషన్‌కు సహకరించిన వారికి కృతజ్ఞతలు రాపోలు జ్ఞానేశ్వర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ కోసం తన పదవిని త్యాగం చేసి చనిపోయినంత వరకు ఏది ఎలాంటి రాజకీయ పదవి చేపట్టని నిస్వార్థ నాయకుడు ఆచార్యకుండా లక్ష్మణ్ బాపూజీ అని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆచార్యకొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సచివాలయం ఎదురుగా ఉన్న జలదృశ్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులు అర్పించి కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ వ్యవస్థాపక చైర్మన్ రాపోలు జ్ఞానేశ్వర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమం సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఎంపీ కృష్ణయ్య పాల్గొని తెలంగాణ బాపూజీ గా ప్రకటించాలని రా రాష్ట్రంలోని కోట్లాదిమంది ప్రజలు కోరుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతిపితగా ప్రకటించి ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించాలని ఆయన కోరారు. ముఖ్యంగా భారతదేశ స్వాతంత్రోద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో బాపూజీ ని మించిన త్యాగాలు చేసిన వారు మరొకరు ఉండాలని ఆయన అన్నారు. ఇదే కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ మాట్లాడుతూ స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ జాతిపితగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ని సంబోధించడం అంటే చాలా గొప్పదని ఆ విషయం త్వరలో సాకారం కావాలని కోరుకున్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రితో మాట్లాడి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీని జాతిపితగా ప్రకటించేందుకు తనవంతుగా కృషి చేస్తానని మాట ఇచ్చారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని కోట్లాది మంది ప్రజల్లో ఉన్న ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అందరికీ గొప్ప స్ఫూర్తి అన్నారు. తర్వాత బీసీ కమిషన్ వకులాభరణం కృష్ణమోహన్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర ప్రజల హృదయాల్లో ఉన్నారని ఆయనను జాతిపితగా ప్రకటిస్తే కోట్లాదిమంది ప్రజలు రాష్ట్ర ప్రభుత్వానికి మళ్లీ పట్టం కడతారని భౌగోళిక తెలంగాణ వచ్చింది కానీ సామాజిక తెలంగాణ రాలేదని సామాజిక తెలంగాణ సాధించినప్పుడే కొండా లక్ష్మణ్ బాపూజీకి నిజమైన నివాళులు అని చెప్పి కొనియాడారు. బాపూజీ తోని ఆయనకు ఉన్న అనుబంధాన్ని బాపూజీ నుంచి తీసుకున్న స్ఫూర్తిని ఆయన తెలియజేశారు. అదేవిధంగా ఓబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ విషయంలో వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కొండ లక్ష్మణ్ బాపూజీ విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేసి అక్కడ బాపూజీకి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసి లైబ్రరీ ఏర్పాటు చేసి బాపూజీ గొప్పతనాన్ని భావితరాలకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ కార్యక్రమానికి నాంది పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి బిఆర్ఎస్ అండ్ కాంగ్రెస్ అండ్ టిడిపి ప్రజా సంఘాలు ఉద్యమ సంఘాలు అన్ని సంఘాల నుంచి బడుగు బలహీన వర్గాలు దళిత సంఘాలు గిరిజన సంఘాలన్నీ పాల్గొని బాపూజీ స్ఫూర్తిని తెలంగాణ రాష్ట్రంలోని భావితరాలకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వాటికి తమ మద్దతు ఉంటాయని ప్రజా సంఘాలు ఉద్యమ సంఘాలు నాయకులు తెలియజేశారు. తెలంగాణ అంటేనే బాపూజీ జి అంటేనే తెలంగాణ చరిత్ర అని ప్రొఫెసర్ రియాజ్ బాలయ్య పరిషత్ చైర్మన్ కొనియాడుతూ ఆయనతో ఉన్న అనుబంధాన్ని ఉద్యమ సమయంలో ఆయనతో నడిచిన సమయాన్ని గుర్తు చేసుకుంటూ ఒక ఉన్నత విలువలు పాటించిన నాయకుడు అని కొనియాడారు. బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత అని కొండా లక్ష్మణ్ బాపూజీ గారిని ఎప్పటి నుంచో ప్రజలు వాడుతూనే ఉన్నారు ఇప్పటినుంచి ఇంకా ఎక్కువగా కొనియాడుతూ వారి గౌరవాన్ని ఇనుమడింప చేస్తూ ఆయన ఆశయాలను సాధించడానికి బీసీ సంఘాలు ప్రజలందరూ సమాయత్తం కావాలని సామాజిక న్యాయం పొందే దిశగా కృషి చేయాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ జనార్దన్ రెడ్డి తనయ మాట్లాడుతూ జనార్దన్ రెడ్డి అనునిత్యం తెలంగాణ గురించి ఆలోచన చేస్తూ బాపూజీని స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఆయన బాటలో నడిచేవారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ ప్రతినిధులు పెద్ద జగదీష్ ప్రధాన కార్యదర్శి, ప్రొఫెసర్ తడక యాదగిరి, స్వాతిన్ రవికుమార్, జిల్లా నరేందర్, అన్ని ప్రజా సంఘాలు ఉద్యమ సంఘాలు ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినందుకు చేసినందుకు చైర్మన్ రాపోలు జ్ఞానేశ్వర్ కృతజ్ఞతలు తెలియజేశారు కార్యకర్తలు అన్ని సంఘాల నుంచి బీసీ సంఘాలు దళిత సంఘాలు గిరిజన సంఘాల నుంచి, మహిళా నాయకురాలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీని జాతిపితగా ప్రకటించాలని కోరుతూ వచ్చిన అతిథులు ప్రముఖులు అందరూ కూడా చేనేత వస్త్రం పైన వారి సంఘీభావాన్ని తెలిపారు. అలాగే బాపూజీ చరిత్రను పాఠ్యపుస్తకాంశాల్లో చేర్చాలని బాపూజీకి భారతరత్న పురస్కారాన్ని కూడా అందించాలని బాపూజీ విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆసిఫాబాద్ జిల్లాకు బాపూజీ జిల్లాగా నామకరణం చేయాలని కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

# తెలంగాణకు బీజేపీ అన్యాయం

● బనకచర్ల అక్రమ ప్రాజెక్టు అనుమతి ఇచ్చిన కేంద్రం
● మాజీమంత్రి హరీష్‌రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు వార్తలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్రావు స్పందించారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటుందని కొందరు అంటున్నారని.. కేసీఆర్ మొన్ననే కుండబద్దలు కొట్టినట్లు చెప్పారని తెలిపారు. తెలంగాణ భవన్లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భగా మీడియాతో హరీశ్రావు మాట్లాడారు. ఏ పార్టీతో తాము పొత్తు పెట్టుకోమని హరీశ్రావు తేల్చిచెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో ఒంటరిగానే బీఆర్ఎస్ పోటీ చేసి.. వంద సీట్లతో మళ్లీ అధికారంలోకి వస్తుందని హరీశ్రావు ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే రెడ్బుక్లో పేర్లు రాసుకుంటామని పోలీస్, ఇతర అధికారులను హెచ్చరించారు. జాగ్రత్త , రాబోయేది తమ ప్రభుత్వమేనని వార్నింగ్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితంగా ఉండే ఒక ఎంపీ, ఒక కార్పొరేషన్ చైర్మన్ మిల్లీ మ్యాగీతో అసభ్యకరంగా ప్రవర్తించారనీ వార్తలు వస్తున్నాయని అన్నారు. ఈ విషయంలో వెంటనే సీసీటీవీ ఫుటేజ్ రిలీజ్ చేసి వారి పైన చర్యలు తీసుకోవాలని కోరారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టినందుకే.. పోలీస్ కమాండ్ కంట్రోల్లో సమీక్షలు చేస్తున్నావా రేవంత్ రెడ్డి అని ప్రశ్నల వర్షం కురిపించారు హరీశ్రావు. ద్రబాబుకు భయపడి తెలంగాణ ఇవ్వకుండా మోసం చేసింది బీజేపీనేనని హరీశ్రావు విమర్శించారు. బీజేపీ ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే గోదావరి బనకచర్ల ప్రాజెక్టు అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టు రూ. 12 వేల కోట్లతో నిర్మిస్తున్నారని.. వీటి పనులను నలుగురు బడా కాంట్రాక్టర్లకే కట్టబెట్టారని మండిపడ్డారు. రాష్ట్ర బీజేపీ నేతలకు దమ్ముంటే ఈ ప్రాజెక్టు ఆపాలని సవాల్ విసిరారు. బనకచర్ల అక్రమ ప్రాజెక్టు అనుమతి ఇచ్చి తెలంగాణకు అన్యాయం చేస్తుంది బీజేపీ ప్రభుత్వమేనని ఆరోపించారు. బీజేపీ తెలంగాణకు ఇప్పటివరకు ఏం చేసిందని ప్రశ్నించారు. బనకచర్ల తెలంగాణకు శాపమని ఆరోపించారు. బనకచర్లను ఆపడంలో రేవంత్ ప్రభుత్వం ఫెయిల్ అయిందని విమర్శించారు. సుప్రీంకోర్టుకు వెళ్లి అయినా బనకచర్లను అవుతామని హరీశ్రావు పేర్కొన్నారు. బనకచర్ల అక్రమ ప్రాజెక్టు అనుమతి ఇచ్చి అన్యాయం చేస్తుంది బీజేపీనేనని తెలిపారు. బీజేపీ తెలంగాణాకు ఏం చేసిందని ప్రశ్నించారు. బనకచర్ల తెలంగాణకు శాపమని ఆరోపించారు. బనకచర్లను ఆపడంలో రాష్ట్ర ప్రభుత్వం ఫెయిల్ అయిందని విమర్శించారు. సుప్రీంకోర్టుకు వెళ్లి అయినా బనకచర్లను అవుతామని అన్నారు.

# ఆకుపచ్చని భారత వానిని నిర్మిద్దాం

### రిచ్ మాక్స్ గోల్డ్ లోన్ కంపెనీ ఎండి పిలుపు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర 11 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని రిచ్ మాక్స గోల్డ్ లోన్ కంపెనీ ఎండి అడ్వకేట్ జార్జ్ జాన్ వాలెత్ గ్రీన్ ఆలోచన మేరకు రాష్ట్ర వ్యాప్తంగా తమ సమస్యలు పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి కనీసం ఆరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు భవిష్యత్తు తరాల మనుగడ కోసం జీవజాతి సంరక్షణ కోసం తమ సమస్య గత మూడు సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న అన్నారు.
ప్రధానంగా నాలుగు లక్షలతో రిచ్ మ్యాక్స్ గోల్డ్ లోన్ కంపెనీ సమాజంలోని అసమానతలు మీద పనిచేస్తుందన్నారు అందులో మొదటిది తమ సమస్త ఉద్యోగులు కస్టమర్ దేవుళ్ళను పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం చేస్తూ ప్రతి సంవత్సరం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తు ముఖ్యంగా యువతను చెడు మార్గాల నుంచి సన్మార్గంలో నడిపిస్తూ దేశ్ అభివృద్ధిలో యువతే కీలకమైన పాత్ర పోషిస్తుంది కాబట్టి తమ సంస్థలో ఉన్న ప్రతి ఉద్యోగి కూడా డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సే నోటు డ్రగ్స్ క్యాంపియన్ పెద్ద మొత్తంలో నిర్వహిస్తున్నది పాఠశాల విద్యార్థులు మొదలుకొని కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తు విద్యార్థిని విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడానికి విద్యా జ్యోతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది విద్యార్థిని విద్యార్థులను క్రీడారంగంలో ప్రోత్సహిస్తూ క్రీడ రంగం కొరకు క్రీడా వేదిక ఏర్పాటు చేయడం జరిగింది మహిళలకు ఆత్మగౌరవంతో బతికే విధంగా ఉద్యోగ కల్పనలు చేస్తుంది ఎండి కేవలం తను తన కుటుంబం కొరకు ఆలోచించకుండా సమాజమే తన కుటుంబం గా భావిస్తూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం జరిగినప్పుడే అభివృద్ధి చెందిన దేశం సాధ్యమవుతుందని నమ్మి చేసి చూపిస్తున్నారు అందులో భాగంగా ప్రతి వ్యక్తిని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆయన పిలువునిచ్చారు. సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి ఆరు మొక్కలు నాటి దేశవ్యాప్తంగా 25 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5వ తారీఖున పురస్కరించుకొని ఇప్పటికే కేరళ, తమిళనాడు, ఒరిస్సా, తెలంగాణ



రాష్ట్రాలలో తమ సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి 1200 మొక్కలు నాటాలని పిలువునిచ్చారు. ఈ మేరకు సికింద్రాబాద్ లోని ప్రధాన కార్యాలయం ఎదుట పార్కులో ఉద్యోగులు మొక్కలు నాటారు. అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జోసఫ్, విజిలెన్స్ ఆఫీసర్ ఆరిఫ్, సీనియర్ ఆర్ఎం ఉపేందర్, పీఆర్వో సిహెచ్ భద్ర, సీనియర్ క్లస్టర్ మేనేజర్ తిరుపతి ఏరియా మేనేజర్ మహేందర్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన బ్రాంచి మేనేజర్లు రీజనల్ కార్యాలయం చెందిన స్టాఫ్ పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.



# ఈ నెల 5న కాళేశ్వరం కమిషన్ విచారణకు డుమ్మా

● ఈ నెల 11న కమిషన్ ఎదుట హాజరుకానున్న కేసీఆర్ ● కేసీఆర్ కోరికను అంగీకరించిన కాళేశ్వరం కమిషన్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కీలక నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదురుగా విచారణకు ఈ నెల 5వ తేదీన హాజరు కావడం లేదు అని స్పష్టం చేశారు. ఈ నెల 11వ తేదీన హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.
అయితే, విచారణకు మరింత సమయం కావాలని కమీషన్ చైర్మన్ పీసీ ఘోష్ ను ఆయన కోరినట్లు తెలుస్తుంది. ఇప్పటికే, ఈ విషయాన్ని కాళేశ్వరం కమిషన్ కు సమాచారం అందజేశారు కేసీఆర్.. గులాబీ బాస్ కోరిక ప్రకారం ఈ నెల 11వ తేదీన విచారణకు వచ్చేందుకు కాళేశ్వరం కమిషన్ అంగీకరించింది.అయితే, మరోవైపు, సోమవారం తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు మీద చేపట్టిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కూడా వాయిదా వేశారు. ఈ నెల 9వ తేదీన కమీషన్ ముందు హాజరు కానున్నారు.. అలాగే, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కూడా కాళేశ్వరం కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ముందు విచారణకు వెళ్లనున్నారు. ఇక, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై విచారణ కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపుగా తుది దశకు చేరుకుంది. కాగా, ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు సీఎంగా ఉన్న కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన ఈటెల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీసులను ఇప్పటికే అందజేసింది.

# రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రతపై సమీక్ష

### దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్



తెలంగాణ బ్యూరోప్రతినిధి : దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ సికింద్రాబాద్లోని రైలు నిలయంలో జోన్వ్యాప్తంగా రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రతపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ్రవాల్ తోపాటు దక్షిణ మధ్య రైల్వేకు చెందిన వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులు ఆరు డివిజన్లు సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ కు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్లు (డీఆర్ఎంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. జనరల్ మేనేజర్ సమీక్షా సమావేశంలో, జోన్ వ్యాప్తంగా ఎ.బి.ఎస్.ఎస్. (అమృత్ భారత్ స్టేషన్ పథకం)క్రింద పునరాభివృద్ధి పనులు చేపట్టేటప్పుడు అన్ని భద్రతా మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని నొక్కి చెప్పారు. అధికారులు, సూపర్వైజర్లు పనులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, భద్రతా ప్రమాణాలను పాటించాలని ఆయన సూచించారు. ట్రాక్ నిర్వహణ పనులు చేపట్టేటప్పుడు భద్రతా మార్గదర్శకాలను పాటించాలని కూడా ఆయన సూపర్వైజర్లకు సూచించారు. భద్రతా సూచనలు, అనుసరించాల్సిన మార్గదర్శకాలపై క్షేత్రస్థాయి సిబ్బందికి క్రమం తప్పకుండా కౌన్సెలింగ్ ఇవ్వాలని ఆయన ఆదేశించారు. అరుణ్ కుమార్ జైన్ వర్షాకాలం నేపథ్యంలో ముందస్తు చర్యలలో భాగంగా తీసుకోవలసిన జాగ్రత్తలను పునరుద్ఘాటించారు. అనుకోని చిన్న సంఘటనలను నివారించడానికి ట్రాక్ పెట్రోలింగ్ను బలోపేతం చేయాలని సూచించారు. వాతావరణ మార్పులు, రాబోవు భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకుని స్టేషన్లలో అత్యవసర లైటింగ్, ఇతర భద్రతా పరికరాల లభ్యతను, వాటి పనితీరును ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన సూచించారు. జనరల్ మేనేజర్ ట్రాక్ల భద్రత, సిబ్బందికి కౌన్సెలింగ్ మొదలైన వాటికి సంబంధించి జోన్లో నిర్వహిస్తున్న వివిధ భద్రతా డ్రైవ్ల స్థితిని సమీక్షించారు. సమాయనుసారం పాటించవలసిన అన్ని భద్రతా సూచనలను క్షేత్ర స్థాయి సిబ్బంది అందరూ అమలు చేస్తున్నారని నిర్ధారించుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.

# తెలంగాణను ప్రేమించడంలో ముందున్నాం

● నాలుగు కోట్ల మంది కోసం మహాత్ముని స్ఫూర్తిగా తెలంగాణ కలగన్న కేసీఆర్
● ఎన్నో అవమానాలను అధిగమించి తెలంగాణను సాధించిన గొప్ప నేత ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః నాలుగు కోట్ల మంది కోసం మహాత్ముని స్ఫూర్తిగా తెలంగాణ కలగన్న కేసీఆర్.. ఒకే ఒక్కడిగా బయల్దేరారని, ఎన్నో అవమానాలను అధిగమించి తెలంగాణను సాధించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎంతో మంది ప్రాణత్యాగాలు చేస్తే.. దశాబ్దాలుగా కొట్లాడితే తెలంగాణ వచ్చిందని చెప్పారు. పోరాడి సాధించిన యోధుడు ముఖ్యమంత్రిగా ఉండటంతో అదే కసి.. స్ఫూర్తితో పనిచేశామన్నారు. 2023లో ఓడిపోయినా తెలంగాణను ప్రేమించడంలో ఎప్పుడూ ముందున్నామని చెప్పారు. మూడేండ్లలో కేసీఆర్ మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి అవుతారని వెల్లడించారు. అమెరికాలోని డాలస్ నగరంలోని డాక్టర్ పెప్పర్ ఎరీనాలో రాష్ట్ర ఆవిర్భావ సంబురాలు, బీఆర్ఎస్ రజతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఎన్నారైలు పెద్దసంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సంర్భంగా మాట్లాడుతూ.. మిమ్మల్ని చూసి తెలంగాణ గడ్డ గర్విస్తున్నది. ఖండాలను దాటి తెలంగాణ నైపుణ్యాన్ని చాటిన మీ అందరికీ వందనం. తెలంగాణకు ప్రతీకగా నిలిచిన మీ అందరికీ అభివందనం. అమెరికాలోని తెలంగాణవాసులను చూసి తెలంగాణ తల్లి గర్విస్తున్నది. పుట్టిన గడ్డకు వేలాది మైళ్ల దూరంలో ఉన్నా బతుకమ్మను మరచిపోలేదు. బతుకును ఇచ్చిన తెలంగాణను మీరు మరచిపోలేదు. దశాబ్ద కాలంగా ఎలాంటి ఉత్సాహం కనిపించిందో ఇప్పుడూ అలాగే కనబడుతున్నది. నిన్నటి వరకు తెలుగు వారికి రెండు రాష్ట్రాలే ఉన్నాయి అనుకున్నా.. కానీ నాకు నిన్ననే అర్థం అయింది మనకి రెండు కాదు మూడు రాష్ట్రాలు ఉన్నాయని.. అది టెక్సాస్లో ఉందని.
అమెరికాలో ఉన్నట్లు ఎంతమాత్రం అనిపించడం లేదు. 2015లో పెట్టుబడుల కోసం అమెరికాలో తిరుగుతూ డాలస్కు వచ్చాం. పదేండ్ల తర్వాత ఇక్కడకు వచ్చి చూస్తే కేసీఆర్ దూతలుగా ఎన్నో చేసి చూపించారు. జీవితంలో ఎన్నో కలలు కంటారు. కొందరు వాటిని సాకారం చేసుకుంటారు. 2001లో నాలుగు కోట్ల మంది కోసం మహాత్ముని స్ఫూర్తిగా కేసీఆర్ తెలంగాణ కలగన్నారు. ఒకే ఒక్కడిగా బయల్దేరారు. ఉద్యమం నుంచి తప్పుకుంటే రాళ్లతో కొట్టండన్నారు. శూన్యం నుంచి బయల్దేరి అందరినీ ఏకం చేసి తెలంగాణను సాధించారు. విదేశీ గడ్డపైనా జై తెలంగాణ అని నినదించారు. ఎన్నో అవమానాలను అధిగమించి తెంగాణను సాధించారు. మేం బాధ్యతగా భావించడంతోనే అనితర సాధ్యమైన విజయాలు చేకూరాయి. స్వరాష్ట్రాన్ని నంబర్వన్గా నిలువుకోవడంలో ఏ అవకాశాన్ని వదులుకోలేదు. 2023లో ఓడిపోయినా తెలంగాణను ప్రేమించడంలో ఎప్పుడూ ముందున్నాం. మళ్లీ మూడేండ్లలో తిరిగి బిడ్డ తెలంగాణ తల్లి వద్దకు చేరుతుంది. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారు. ఎంతో మంది ప్రాణత్యాగాలు చేస్తే.. దశాబ్దాలుగా కొట్లాడితే తెలంగాణ వచ్చింది. పోరాడి సాధించిన యోధుడు ముఖ్యమంత్రిగా ఉండటంతో అదే కసి.. స్ఫూర్తితో పనిచేశాం. 2014 జూన్ 2న అసాధ్యమైనది సుసాధ్యం చేసిన రోజు. 60 ఏండ్ల కల నిజమైన రోజు. దశాబ్దాల ఆశయాలు, ఆశలు, ఆకాంక్షలు.. కలలు ఫలించిన రోజు. అసాధ్యాలను సుసాధ్యం చేయడమే తెలంగాణ స్టైల్. అసంభవం అనుకున్న ఎన్నో



కార్యాలను సంభవం చేసి చూపించింది తెలంగాణ, దేశానికి దిక్సూచిగా మారింది. దశాబ్దాలుగా స్థిరపడ్డ పెద్ద పెద్ద రాష్ట్రాలను తలదన్నేలా అనతికాలంలోనే అగ్రగామి రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది.
పదేండ్ల పాలనలో వలసలను నివారించి విముక్తికలిగించాం. కేసీఆర్ ఆలోచనలు, ఊహలు కొందరికి అతిశయోక్తిగా అనిపించవచ్చు. ఉద్యమ సమయంలోనే తెలంగాణను ఓ రూపంగా నిలువుకున్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందింది. తెలంగాణ అద్భుతమైన అక్షయపాత్రగా అవతరించింది. తలసరి ఆదాయం రూ.1.12 లక్షల నుంచి రూ.3.56 లక్షలకు చేరింది. దేశంలోనే ఆర్థికాభివృద్ధిలో నంబర్వన్గా నిలిపాం. 8 ఏండ్లలోనే 10 శాతం పేదరిక నిర్మూలన జరిగింది. అప్పులు చేసి ఆదాయాన్ని పోగుచేసి పేదలకు, ప్రజలకు పంచాం. ఎప్పుడూ మితిమీరి అప్పులు చేయలేదు. ఆర్థిక క్రమశిక్షణ వల్ల అప్పుల్లో కింది నుంచి ఆరో స్థానంలో ఉన్నాం. కరో నా కాలంలోనూ తెలంగాణను ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లాం. ఆనాడు కరెంటు కోత లతో ప్రజలు సతమతమయ్యారు. విద్యుత్ సంస్కరణలు చేపట్టి సమస్యను పరిష్కరించాం.



## మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ పైనే మా దృష్టి

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జపాన్ కిటాక్యూషు నగర ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర భవిష్యత్తు కోసం కొత్త అంతర్జాతీయ భాగస్వామ్యాలు ఎలా నిర్మించబడుతున్నాయో వివరించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు, రాష్ట్ర పురోగతిని వేగవంతం చేయడం కోసం, కొత్త ప్రపంచ భాగస్వామ్యాలను ఏర్పాటు చేయడమే మా లక్ష్యం, అని సీఎం పేర్కొన్నారు.అప్రిల్లో జపాన్ను సందర్శించిన సమయంలో, కిటాక్యూషు నగర అభివృద్ధిని దగ్గర నుంచి పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ఎకో-టౌన్ మోడల్ నాకు గట్టిగా ప్రేరణనిచ్చింది. ఆ ప్రేరణతో హైదరాబాద్లో కూడా అలాంటి మోడల్ను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందడుగు వేస్తున్నాం, అన్నారు. ఈ దిశగా ఇప్పటికే అనేక జపనీస్ కంపెనీలతో అవగాహన ఒప్పందాలపై తెలంగాణ ప్రభుత్వం సంతకాలు చేసింది. ఈ ఒప్పందాలు సమ్మిళిత ఆర్థిక వ్యవస్థ, సున్నా ఉద్గారాల లక్ష్యం, పట్టణ ఆవిష్కరణలలో భాగస్వామ్యానికి పునాది కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కిటాక్యూషు-తెలంగాణ సహకార ఒప్పందంపై ఈ రోజు సంతకం చేయడం ఎంతో ఆనందంగా ఉంది, అని తెలిపారు. రాష్ట్రం ప్రస్తుతం మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై కేంద్రీకృతమైన దృష్టితో పనిచేస్తోందని చెప్పారు. అలాగే, తెలంగాణ యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. మా విద్యార్థులు జపనీస్ భాష నేర్చుకోవాలనే ఆసక్తి చూపుతున్నారు. జపాన్లో అవకాశాలను అన్వేషించాలనుకుంటున్నారు. మీ సహకారంతో వారికి జపనీస్ నేర్పించే అవకాశాలపై పని చేస్తాం, అన్నారు. ఇక హైదరాబాద్, కిటాక్యూషు మధ్య ప్రత్యక్ష విమాన కనెక్టివిటీ ఏర్పాటుకు కూడా ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం వెల్లడించారు.

# తెలంగాణ ప్రముఖులకు రాష్ట్ర ప్రభుత్వ అవార్డులు

- ఒక్కొక్కరికి కోటి రూపాయల చొప్పున 9 మందికి నగదు
- చెక్కులు అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి
- అందెశ్రీ, గోరటి వెంకన్న, పాశం యాదగిరి, సుద్దాల అశోక్ తేజ, ఎక్కా యాదగిరి, జయరాజ్, గూడా అంజన్నలు ఎంపిక
- నలుమెల భాస్కర్‌కు కాళోజి పురస్కారం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన ప్రముఖులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి కోటి రూపాయల చొప్పున 9 మందికి పురస్కారం ప్రకటించింది. చెక్కులను సీఎం రేవంత్ రెడ్డి ఎంపిక చేసిన వారికి అందజేశారు. డిసెంబర్ 9, 2024 నాడు సెక్రటేరియట్ లో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సందర్భంలో తెలంగాణ ప్రజాపోరాటానికి స్ఫూర్తిని అందించిన 9 మంది ప్రముఖులకు ఒక్కొక్కరికి కోటి రూపాయల నగదు బహుమతిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆ బహుమతిని సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో చెక్కు రూపంలో అందించి వారి సేవలను కొనియాడారు.

**ఆ 8 మంది ప్రముఖుల వివరాలు:-**

**గద్దర్ :** ప్రజా యుద్ధ నౌక గద్దర్ గా ప్రసిద్ధి చెందిన ప్రజా పోరాట యోధుడు అసలు పేరు గుమ్మడి విట్టల్ రావు (31 జనవరి 1949 6 ఆగస్టు 2023). కవి, గాయకుడిగా, కమ్యూనిస్ట్ విప్లవకారుడిగా, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడిగా ప్రజలందరిలో చైతన్యం కలిగించారు. ఆయన రాసి పాడిన పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న కాలమా... పోరు తెలంగాణమా పాత ఉద్యమ బావుటాన్నై నిలిచింది. గద్దర్ 1949లో తెలంగాణలోని మెదక్ జిల్లాలోని తూప్రాన్లో జన్మించాడు. ఇంజనీరింగ్ చదువుతున్నప్పుడు, అతను దళిత పాంథర్స్ మరియు నక్సల్బరీ ఉద్యమం విప్లవాత్మక ఆలోచనలచే ప్రభావితమయ్యాడు. 2010 వరకు, గద్దర్ విప్లవ ఉద్యమంలో కొనసాగి, తరువాత తననుతాను అంబేద్కరైట్గా గుర్తించుకున్నాడు.

**గూడ అంజయ్య (1955 – జూన్ 21, 2016)**

జానపద శైలిలో ప్రజా గీతాలను రచించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఊతంగా నిలిచిన గేయ కవి. 1955లో ఆదిలాబాద్ జిల్లా, దండేపల్లి మండలం, లింగాపురం గ్రామంలో అంజయ్య జన్మించాడు. నలభై ఏళ్లు కవిగా, రచయితగా ఎన్నో కథలు, పాటలు రాసిన అంజయ్య రచనలలో ఊరు మనదిరా పాట 16 భాషలలో అనువాదమయింది. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఆయన రాసిన అయ్యోనివా... అవ్వోనివా అంటూ వలస పాలకులను ప్రశ్నిస్తూ... ఉస్మానియా క్యాంపస్ లో ఉదయించిన కిరణమా అంటూ యువతలో పోరాట స్ఫూర్తిని నింపారు. ఆయన పొలిమేర (నవల) ను, దళిత కథలు పేరిట (కథా సంపుటి) ని ప్రచురించారు. నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు, రాజిగా ఓరి రాజిగా, ఇగ ఎగబడుదాంరో ఎములాడ రాజన్న, లచ్చులో లచ్చన్న.. ఈ లుచ్చాగాళ్ళ రాజ్యంలో బిచ్చగాళ్ల బతుకులాయే, తెలంగాణ గట్టుమీద సందమామయ్యో, వంటి పాటలు తెలంగాణ ప్రజలను ఉద్యమం వైపు ఉత్తేజపరిచాయి.

**అందెశ్రీ :** అందెశ్రీ జూలై 18, 1961 లో వరంగల్ జిల్లా, జనగాం వద్ద గల రేబర్తి (మద్దూర్ మండలం) అనే గ్రామంలో జన్మించారు. ఈయన అసలు పేరు అందె ఎల్లయ్య. కాకతీయ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ పొందారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతం రచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈయన పాటలు ప్రసిద్ధం. తెలంగాణ, ప్రకృతి లాంటి అంశాలపై ఈయన గేయరచన చేసారు. ఈయన అశువు కవిత్వం చెప్పటంలో దిట్ట. 2006లో గంగ సినిమాకు గానూ నంది పురస్కారాన్ని అందుకున్నారు. పల్లెనీకు వందనములమ్మో, మాయమై పోతున్నడమ్మో మనిషన్నవాడు మొదలగునవి ప్రసిద్ధమైనవి.

**గోరటి వెంకన్న :** గోరటి వెంకన్న ప్రముఖ ప్రజా వాగ్గేయకారుడు. పల్లె ప్రజలు, ప్రకృతి ఆయన పాట లకు మూలాధారాలు. వల్లంకి తాళం పుస్తకానికి 2021లో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందుకున్నాడు. గోరటి వెంకన్న 1963 లో నాగర్కర్నూల్ జిల్లా, గౌరారం (తెల్కపల్లి)లో ఆయన జన్మించాడు. రైతుల సమస్యలపై పాటలు రాస్తున్న సమయంలో 1984 లో ఆయన రాసిన నీ పాట ఏమాయెరో నీ మాట ఏమాయరో అనే పాట చాలా పేరు సాధించిపెట్టింది. ఆయనను చిన్నతనంలో ప్రోత్సహించిన వెంకటరెడ్డి మాస్టారు ప్రోత్సాహంతో కమ్యూనిస్ట్ ఉద్యమాల్లో పాలుపంచుకోసాగాడు. అదే ప్రభావంతో అనేక పాటలు రాశాడు. అలా ఆయన రాసిన పాటలు జన నాట్యమండలి వాళ్ళు సభల్లో పాడేవారు. జై భోలో జై భోలో అమరవీరులకు జై భోలో అనే పాట, అలాగే కుబుసం సినిమా కోసం ఆయన రాసిన పల్లె కన్నీరు పెడుతోంది అనే పాట, పూసిన పున్నమి వెన్నెలలోన తెలంగాణ వీణ పాటలు ఆయనకు మంచి పేరు తెచ్చిపెట్టాయి. ఆయన రచనలలో ప్రముఖమైనవి 1994 – ఏకనాదం మోత, 2002 – రేల పూతలు, 2010 – అల చంద్రవంక, 2016 – పూసిన పున్నమి, 2019 – వల్లంకి తాళం, రవినీడ, సోయగం, పాతకతే నా కథ, పల్గాడి

**సుద్దాల అశోక్ తేజ :** సుద్దాల అశోక్ తేజ 1960, మే 16 న యాదాద్రి భువనగిరి జిల్లా, గుండాల మండలం, సుద్దాల గ్రామంలో జన్మించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రముఖుడైన సుద్దాల హన్మంతు వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న అశోక్ తేజ, సినీ రంగం వైపు దృష్టి మళ్ళిచారు. సుమారు 2000కి పైగా సినిమాల్లో 3000 పైచిలుకు పాటలు రాశారు. 2003లో వచ్చిన ఠాగూర్ సినిమాలోని నేను సైతం పాటకు 2014లో జాతీయ గీత రచయిత అవార్డును గెలుచుకున్నాడు. అశోక్ తేజ ఉపాధ్యాయుడిగా కెరీర్ ప్రారంభించి, సినీ గీత రచయితగా ప్రఖ్యాతి సాధించారు. ఇటీవలే శ్రీ శూద్ర గంగా పేరిట వచన రూప కావ్యాన్ని రచించారు.

**జయరాజు :** జయరాజు మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, గుమ్మనూర్ లో జన్మించాడు. జయరాజు గారి చదువంతా ఖమ్మం జిల్లా బయ్యారం మండలం గంధంపల్లిలో సాగింది. మహబూబాబాద్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చేస్తూ మధ్యలోనే ఆపి, కొత్తగూడెంలో ఐటీఐ పూర్తి చేశారు. డిగ్రీ పూర్తి చేయకముందే జయరాజు సింగరేణిలో ఫిట్టర్ గా ఉద్యోగంలో చేరారు. సింగరేణి కార్మికుల సమస్యలపై ఎన్నోసార్లు జైలుకు వెళ్ళారు. జయరాజు కవి, పాటల రచయిత, గాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు. తెలంగాణ ప్రభుత్వం నుండి రాష్ట్రస్థాయి సాహిత్య పురస్కారాన్ని, 2023లో కాళోజీ సాహిత్య పురస్కారాన్ని అందుకున్నారు. జయరాజ్ ప్రకృతి మీద 122 కథలు, గేయాలతో రాసిన అవని పుస్తకం హిందీ, ఇంగ్లిష్, కన్నడ సహా అనేక భాషల్లోకి అనువాదమై విస్తృత ప్రాచుర్యం పొందింది. వారు రాసిన పాటలలో వానమ్మ వానమ్మా.. వానమ్మ.. ఒకసారైన వచ్చిపోవే.. వానమ్మ.. ప్రసిద్ధిచెందినది.



**పాశం యాదగిరి :** తెలుగు పత్రికా రంగంలో పేరెన్నిక గన్న జర్నలిస్టు, మేధావి, సామాజిక తాత్వికుడు. హైదరాబాద్ గౌలిగూడలో 1952 సంవత్సరం మార్చి 15న జన్మించారు. రాజకీయ విశ్లేషకుడిగా, పత్రికాధిపతిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా ప్రత్యేక ముద్ర ఆయనది.

**ఎక్కా యాదగిరిరావు :** ఎక్కా యాదగిరిరావు అంతర్జాతీయ ఖ్యాతి గడించిన శిల్పి, చిత్రకారుడు. హైదరాబాద్ పాత బస్తీ లోని అలియాబాద్లో జన్మించారు. తెలంగాణ అమర వీరుల స్మారకస్థూపం శిల్పి, పద్మశ్రీ అవార్డు గ్రహీత. భారతీయ శిల్పకళను పరిశోధించి లోహ మిథున శిల్పాన్ని రూపొందించారు. మిథున శిల్పం యాదగిరిరావుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అమితమైన గుర్తింపును తీసుకొచ్చింది.

**కాళోజీ సాహిత్య పురస్కారం**

**నలిమెల భాస్కర్ :** నలిమెల భాస్కర్ కవి, రచయిత, అనువాదకుడు, బహుభాషావేత్త, వ్యాసకర్త, తెలంగాణ భాషపై పరిశోధన చేసిన భాషానిపుణుడు. 1956 ఏప్రిల్ 1 న రాజన్న సిరిసిల్ల జిల్లా, యల్లారెడ్డిపేట్ మండలం, నారాయణపూర్లో జన్మించాడు.తెలుగు, కన్నడ, తమిళ, మళయాళ సామెతలపై ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.ఫిల్ చేశారు. తెలుగు, మళయాళ కుటుంబ సామెతలపై పరిశోధన చేసి అదే విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్డీ పట్టా పొందారు. వారికి తెలుగు, హిందీ, ఆంగ్లం, తమిళం,కన్నడం,మలయాళం, బెంగాలీ, అస్సామీ, ఒరియా, గుజరాతి, పంజాబీ, ఉర్దూ, సంస్కృతం, మరాఠీ లు 14 భాషల్లో పట్టుంది. తెలంగాణ పదకోశాన్ని రూపొందించడమే కాకుండా పలు భారతీయ భాషల కథలను తెలుగులోకి అనువదించాడు. అద్దంలో గాంధారి, మట్టిముత్యాలు, సుద్దముక్క వంటి 17 ప్రచురించారు. 2013 సంవత్సరానికి గాను అనువాద సాహిత్యంలో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం పొందారు.

**తెలంగాణ రాష్ట్ర దినోత్సవం**

**గవర్నర్ చే తెలంగాణా ప్రముఖులకు సత్కారాలు!**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సంబరాలని రాజ్ భవన్ లో ఈ రోజు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ వర్మ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గారు తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సంబరాలు పేరిట హైదరాబాద్ నగరంలో నివాసం ఉంటున్న అన్ని ప్రాంతాలు రాష్ట్రాల ప్రతినిధులను ఆహ్వానించి వారి సమక్షంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ సంబరాలను నిర్వహించారు. ఇది ఏక్ భారత్



శ్రేష్ట్ భారత్ కి చక్కని నిదర్శనమని చెప్పవచ్చు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులకు గవర్నర్ సత్కరించి అభినందించారు. సాహిత్యం, సాంస్కృతిక, కళా రంగానికి సంబంధించి గవర్నర్ గారి చేతుల మీదుగా సత్కారం పొందిన వారి వివరాలు.

**పద్మశ్రీ గడ్డం సమ్మయ్య :** ప్రముఖ చిందు యక్షగాన కళాకారులు జనగామ జిల్లా అప్పిరెడ్డి పల్లి లో జన్మించిన గడ్డం సమ్మయ్య తన వంశ పారం పర్యంగా వచ్చిన చిందు యక్ష గాన కళా సంప్రదాయాన్ని ఎన్నో అంతర్జాతీయ జాతీయ వేదికల మీద తన ప్రతిభను ప్రదర్శించారు. వారికి భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారాన్ని కూడా ప్రదానం చేసింది

**అంతడుపుల నాగరాజు :** తెలంగాణ మలిదశ ఉద్యమ కాలంలో ప్రజలందరినీ ఏకీకృతం చేసిన సాంస్కృతిక విభాగం తెలంగాణ ధూమ్ దాం! పాటతో ప్రజలందరినీ ఏకం చేసి తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకత గురించి. ఉత్తేజాన్ని రేపిన పాటకి పట్టం కడుతూ జానపద శైలిలో ప్రజా గాయకుడిగా, కళాకారుడిగా విశిష్ట సేవలు అందించిన అంతడుపుల నాగరాజు మంచిర్యాల జిల్లాకు సంబంధించిన వ్యక్తి.

**దాస్యం తరుణ్ భాస్కర్ :** సైన్మా అనే షార్ట్ ఫిలిం తో ప్రారంభించి. తెలంగాణ సినిమాకు కొత్త బాటలు వేసిన పెళ్లి చూపులు సినిమా దర్శకుడిగా తనదైన ముద్ర వేశాడు. జాతీయస్థాయిలో ఉత్తమ మాటల రచయితగా, జాతీయ చలనచిత్ర పురస్కారంని గెలుచుకొని, తెలంగాణ భాషకు జాతీయ గౌరవాన్ని తీసుకొచ్చారు. నటుడిగా, రచయితగా ఈ నగరానికి ఏం జరిగింది. సీతారామం కీడా కోలా వంటి సినిమాలలో తన బహుముఖీన ప్రతిభను ప్రదర్శించారు.

**హైదరాబాద్ బ్రదర్స్ రాఘవాచారి :** కర్ణాటక శాస్త్రీయ సంగీతపు మాధుర్యాన్ని జాతీయ, అంతర్జాతీయ వేదికల మీద ప్రదర్శించిన హైదరాబాద్ బ్రదర్స్ లో ఒకరు రాఘవాచారి గారు! ఇటీవలే వారి సోదరుడు శేషాచారి స్వర్గస్తులైనప్పటికీ శాస్త్రీయ గాత్ర సంగీత పరంపరని ముందుకు తీసుకెళ్ళే దిశగా కృషి చేస్తున్న సంగీత స్వర నిధి రాఘవాచారీ.

**డా.చింతపల్లి వసుంధరా రెడ్డి :** అధ్యాపకురాలిగా, పరిశోధకురాలుగా, జానపద కళల పరిరక్షకురాలిగా ప్రత్యేక సేవలందించిన శిరోమణి! తెలుగు రాష్ట్రాలలోను, తెలంగాణ ప్రాంతపు జానపద కళల పరిశోధన విస్తరణ వంటి అంశాలపై విస్తృతమైన సేవలను విద్యాపరమైన అంశాల లోంచి రచించి గ్రంథస్థం చేసిన రచయిత్రి!

**సివి అంబాజీ:** సిద్దిపేట ప్రాంతానికి చెందిన అంబాజీ వివిధ జాతీయ, అంతర్జాతీయ చిత్రకళా ప్రదర్శనలలో పాల్గొని తెలంగాణకు ఖ్యాతి తీసుకొచ్చిన సీనియర్ చిత్రకారుడు! పోర్ట్రైట్ పెయింటింగ్ లో ప్రత్యేకతను సాధించిన అంబాజీ వేసిన చిత్రాలలోదాశరథి, కాళోజీ, పీవీ నరసింహారావు లాంటి ప్రముఖ చిత్రాలు ఎన్నో ప్రశంసలు సాధించాయి.

**డాక్టర్ మామిడి హరికృష్ణ :** రచయితగా, కవిగా, చరిత్ర పరిశోధకుడిగా, డాక్యుమెంటరీ ఫిల్మ్ మేకర్ గా, బహుముఖ ప్రతిభాశాలిగా పేరు గడించిన హరికృష్ణ హనుమకొండ జిల్లా శాయంపేట లో జన్మించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడుగా తెలంగాణ జానపద గిరిజన, శాస్త్రీయ, హైదరాబాదీ దక్కని కళారూపాలకు విశిష్టతని తీసుకురావడంలో గొప్ప సేవలు చేశారు. సాహిత్యం, కవిత్వం, మైమ్, మిమిక్రీ, మ్యాజిక్, పెయింటింగ్, ఫొటోగ్రఫీ లాంటి ఎన్నెన్నో కళారూపాలకు ఉత్సాహాన్ని, కళాకారులకు ఉత్తేజాన్ని అందించి జాతీయ అంతర్జాతీయ వేదికల మీద తెలంగాణ ముద్రను సాంస్కృతిక కోణంలోంచి రూపొందించడంలో అహర్నిశలు కృషి చేశారు.

## జై తెలంగాణ నినాదం
# ఓ పార్టీది కాదు




తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: జై తెలంగాణ రాష్ట్ర ప్రజల నినాదమని మంత్రి శ్రీధర్బాబు అన్నారు. జై తెలంగాణ నినాదంపై ఒకరు పేటెంట్ ఏమీ తీసుకోలేదన్నారు. ఇది ఓ పార్టీకి సంబంధించిన నినాదం కాదని స్పష్టం చేశారు.

కేసీఆర్కు నోటీసులు ఇచ్చింది కాళేశ్వరంపై వేసిన ఓ దర్యాప్తు కమిషన్. స్వతంత్ర దర్యాప్తు కమిషన్ను రాజకీయంగా విమర్శించడం ఏంటి? బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు కలిసి నడుస్తున్నాయని కవిత చెప్పారు. అదే మాట గతంలో మేం చెప్తే.. బీఆర్ఎస్, బీజేపీ నేతలు హడావుడి చేశారు. ఆ రెండు పార్టీల మధ్య బంధాన్ని కేసీఆర్ కుమార్తె స్వయంగా చెప్పారు. కవిత వ్యాఖ్యలపై బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలి. అని శ్రీధర్బాబు డిమాండ్ చేశారు.

# కవిత లేడీ మాఫియా డాన్

**మధుయాష్కీ గౌడ్**



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో హాట్టాపిక్గా మారాయి. బీఆర్ఎస్ బీజేపీ పొత్తు పెట్టుకుంటుందని కవిత అన్నారు. అయితే ఈ వ్యాఖ్యలను బీఆర్ఎస్, బీజేపీ నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ క్రమంలో కవిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. కవిత బీజేపీ వదిలిన బాణమని హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం మీడియాతో మధుయాష్కీ గౌడ్ మాట్లాడారు. తెలంగాణకి కవిత కాంట్రిబ్యూషన్ ఏంటని నిలదీశారు మధుయాష్కీ గౌడ్.అవినీతి సొమ్మును జాగ్రత్తగా కాపాడుకోవటానికే కవిత తన తెలంగాణ జాగృతి సంస్థని బలోపేతం చేస్తోందని మధుయాష్కీ గౌడ్ విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల ఆదేశాల మేరకే కవిత పనిచేస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ వీక్ అయితే బీజేపీ లబ్ధి పొందుతుందని అన్నారు. తెలంగాణ రాక ముందు వసూళ్ల కోసం వాడుకున్న సంస్థ జాగృతి అని ఆరోపించారు. తెలంగాణ వచ్చాక రైతులకు సహాయం చేస్తామని చెప్పినా కవిత.. ఇప్పటిదాకా బీసీ, ఎస్సీలకు నయాపైసా సహాయం ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. బీసీల కోసం మాట్లాడుతున్న కవిత జాగృతిని బీసీల చేతిలో పెట్టాలని డిమాండ్ చేశారు.

## బీసీ కులాలను జాగృతం చేస్తున్న
# మన ఆలోచన సమితి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ కులాలను జాగ్రత్తలు చేసేందుకు మన ఆలోచన సాధన సమితి (మాస్) ప్రయత్నిస్తుంది ఇందులో భాగంగా మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో గ్రామ పట్టణ పర్యటనలు చేస్తూ బీసీ కులాల ప్రతినిధులను కలిసి బీసీ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇందులో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని చింతలకుంటలో చేనేత కార్మికులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం నాయకులు చెరుకు స్వామి, ఆవుల వెంకటేష్ యాదవ్, భోగరం శంకరయ్య, చంద్రమౌళి, వడ్డేపల్లి లక్ష్మణ్, ఏ. నర్సింహా, రాపోలు సుధీర్, గంటి కృష్ణ, చిట్టిప్రోలు కృష్ణ, దోర్నాల స్వామి, కొంగరి వెంకటేశ్వర్లు, దుస్సా కుమార్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపకులు కటకం నర్సిగ్ రావు ఆధ్వర్యంలో బీసీ కులాలలో చైతన్యం తీసుకొని రావడానికి గ్రామ బాట కార్యక్రమం, ఈ కార్రమంలో భాగంగా కర్వాన్, సబ్జి మందిలో, బీసీ నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు రజక, దేవేందర్ జి, ఆవుల వెంకటేష్ యాదవ్, గోద మల్లికార్జున్ గౌడ్, శ్రీనివాస్, శ్రీనివాస్ గంగపుత్ర, బంగ్లా నర్సింగ్ రావు, ఏ.ఎన్. శ్యామ్ సుందర్ సాగర్, కొండూరు మహేష్ సాగర్, ప్రవీణ్ సాగర్, బి. లక్ష్మయ్య పాల్గొన్నారు.

# రెవెన్యూ వ్యవస్థలో మరో ముందడుగు

- ప్రజల వద్దకే రెవెన్యూ అధికారులు
- రేపటి నుంచి (3వ తేదీ) 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు
- మానవీయ కోణంలో భూసమస్యలను పరిష్కరించాలి
- రెవెన్యూ అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హితవు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం తమ స్వార్థం కోసం రెవెన్యూ వ్యవస్థను దుర్వినియోగపరచిన విధానాన్ని జరిగిన తప్పులను సరిచేసి మొత్తం వ్యవస్థను ప్రక్షాళన చేసి భూ పరిపాలనను ప్రజల వద్దకే తీసుకువెళ్తున్నామని రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రెవెన్యూ సదస్సులపై సోమవారం నాడు మంత్రి గారు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ప్రజలు కోరిన విధంగా రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ఏప్రిల్ 14వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకురావడం జరిగింది. మొదటి దశలో 17వ తేదీ నుంచి నాలుగు జిల్లాల్లోని నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేసి రెవెన్యూ సదస్సులను నిర్వహించాం. ఆ తర్వాత మే 5వ తేదీ నుంచి 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాం. తాజాగా జూన్ 3వ తేదీ నుంచి 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా భూ భారతి చట్టంలో భాగంగా మిగిలిన అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్నీ రెవెన్యూ గ్రామాలకు తహశీల్దార్ తో కూడిన బృందం వెళ్తుంది. ప్రజల వద్దకే రెవెన్యూ అనే నినాదంతో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తుందన్నారు. ఆనాటి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల రైతులు వారి ప్రమేయం లేకుండానే భూ సమస్యల్లో చిక్కుకున్నారని, సమస్యల గురించి ఎవరిని సంప్రదించాలో తెలియని పరిస్థితి ఉండేదని, ఏ సమస్యకైనా కోర్టు మెట్లు ఎక్కవలసిందేనని, కానీ ఈనాడు ఈ ఇందిరమ్మ ప్రభుత్వం వారి వద్దకే వెళ్లి ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగానే వారి సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. ఇప్పటికే ఈ దిశగా ప్రభుత్వం చేపట్టిన చర్యలు విజయవంతమయ్యాయని అన్నారు. మొదటగా నాలుగు పైలట్ మండలాల్లో 72 రెవెన్యూ గ్రామాలలో నిర్వహించిన సదస్సుల్లో 13 వేలకు పైగా దరఖాస్తులు రెండో విడతలో 28 మండలలో 421 రెవెన్యూ గ్రామాలల్లో నిర్వహించిన సదస్సుల్లో 42 వేల దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేసి ఇప్పటి వరకు 60 శాతం వరకు భూ సమస్యలు పరిష్కరించడం జరిగింది. భూభారతి చట్టంలో భాగంగా గ్రామ పరిపాలన అధికారులను (జి.పి.ఓ.) అతి త్వరలో నియామక పత్రాలను అందజేసి మండలాల్లో నియమించబోతున్నామని ప్రకటించారు, గ్రామ పాలన అధికారుల 10,954 పోస్టుల భర్తీకి జి.ఓ. విడుదల చేయగా 5వేలకు పైగా దరఖాస్తులు అందాయని, ఇందులో మే 25 తేదీన నిర్వహించిన పరీక్షకు 4,588 మంది అభ్యర్థులు హాజరు కాగా తుది మెరిట్ జాబితాలో 3,550 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారని తెలిపారు. అలాగే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో భూముల రిజిస్ట్రేషన్ సమయంలో డాక్యుమెంట్లతో పాటు సర్వే మ్యాపు జతపరచాలని భూభారతి చట్టంలో పేర్కొనడం జరిగింది. ఇందుకు అనుగుణంగా సర్వే సెటిల్ మెంట్ విభాగాన్ని



బలోపేతం చేస్తున్నాం. మొదటి దశలో ఆరు వేల మంది సర్వేయర్లను రెండు నెలల్లో నియమించబోతున్నాం. తరతరాలుగా నక్షా లేని 413 గ్రామాలలో పునఃసర్వే నిర్వహించబోతున్నాం. ఇప్పటికే 5 మండలాల్లో ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా టిజిఆర్ఏసి ( తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్స్ సెంటర్) ద్వారా సర్వే రికార్డులను (మ్యాపులు) డిజిటలైజేషన్ కు శ్రీకారం చుట్టడం జరిగిందని, ఇందుకు సంబంధించి 3 మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామన్నారు.

## ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించిన
# సెక్రటేరియట్ ఉద్యోగులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ సచివాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ తల్లి చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించిన ఉద్యోగులు మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటాలకు పూలతో నివాళులు అర్పించారు.. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ.. తెలంగాణ పోరాట యోధులను, అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, ఆనాటి ఉద్యమంలో సచివాలయ ఉద్యోగులు పోషించిన ప్రధాన భూమికను ..తెలంగాణ ఉద్యమానితో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకొన్నారు. అనంతరం సెక్రటేరియట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, ప్రేమ్ గారు మాట్లాడుతూ.. ఆనాడు విద్యార్థి దశలో ఉన్నప్పుడు లాఠీలకు తూటాలకు ఎదురొడ్డి పోరాడి జైలుకు కూడా వెళ్లిన విషయాలను గుర్తు చేసుకుంటూ ఉద్యోగులకు రావాల్సిన ప్రయోజనాల విషయంలో కూడా పోరాటాలు చేయడానికి వెనకాడేది లేదని తెలిపారు. సెక్రటేరియట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గిరి శ్రీనివాస్ రెడ్డి కేక్ కట్ చేసిన అనంతరం మాట్లాడుతూ ఇందిరా పార్క్ దగ్గర ఏ విధంగా అయితే ధర్నా చౌక్ ఉండేదో సచివాలయంలో కూడా తెలంగాణ ఉద్యమ ధర్నా చౌక్ ఉండేదాని, సచివాలయ ఉద్యోగులు అందరం తెగించి కొట్లాడామని అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అందరూ ఉద్యోగులు, ఆఫీసర్లు ఎన్జీవోలు, క్లాస్ ఫోర్ ఉద్యోగులు, తెలంగాణ ఉద్యమ జేఏసీగా ఏర్పడి పోరాటం చేసిన తీరును వివరించి తెలంగాణ ఉద్యోగులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వంతో చర్చించి సామరస్యంతో సాధించుకుంటమని తెలియజేశారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చేది బీజేపీయే

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు దోపిడీ, అవినీతి పార్టీలు
- తెలంగాణ రూ.10 లక్షల కోట్ల అప్పులపాలు.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలన వైఫల్యమే
- ఒట్టేసి చెబుతున్నా.. తెలంగాణను అభివృద్ధి చేసే బాధ్యత బీజేపీది
- మోదీ నేతృత్వంలో నీతి, నిజాయితీతో పాలన అందిస్తాం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఉదయం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర బొగ్గు, గనుల శాఖా మంత్రి జి. కిషన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కిషన్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని బీజేపీ అన్ని జిల్లాల్లో ఉత్సాహంగా, ఘనంగా జరుపుకుంటోందన్నారు. తెలంగాణ ప్రజలందరికీ బీజేపీ తరఫున శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాధన కోసం జరిగిన ఉద్యమం ప్రపంచ చరిత్రలో అహింసాయుతంగా సాగిన ప్రబలమైన పోరాటంగా గుర్తించదగ్గదని చెప్పారు. తెలంగాణ కోసం 1200 మందికిపైగా యువతులు, విద్యార్థులు ప్రాణత్యాగాలు చేశారని, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఢిల్లీ పార్లమెంట్ వరకు ఆందోళనలు కొనసాగినట్లు గుర్తు చేశారు. అన్ని పార్టీలకన్నా ముందుగా బీజేపీ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నదని, జేఏసీలో చేరిన ఏకైక జాతీయ పార్టీ బీజేపీనేనని పేర్కొన్నారు.గల్లీ నుంచి ఢిల్లీ దాకా బీజేపీ పోరాడిందని, నీళ్లు, నిధులు, నియామకాల కోసం దేశ పార్లమెంట్లో గళమెత్తిందని తెలిపారు. కానీ రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్ కుటుంబం మాత్రమే లాభపడిందని, ప్రజలకు మాత్రం ఆశించిన ఫలితాలు లభించలేదన్నారు. వేల కోట్ల రూపాయలు నీటి ప్రాజెక్టుల పేరిట దుర్వినియోగమయ్యాయని మండిపడ్డారు. ఉద్యమ కాలంలో ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులపై పోలీసులు రబ్బరు బుల్లెట్లు, లాఠీలతో విరుచుకు పడినప్పుడు... దేశ వ్యాప్తంగా బీజేపీ ఎంపీలు తెలంగాణ యువతకు అండగా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 11 ఏళ్ల తర్వాత ప్రజలు, మేధావులు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పున:నిర్మించాలంటే బీజేపీనే ప్రత్యామ్నాయమని, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నీతి, నిజాయితీతో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా, అభివృద్ధి చేస్తాం ఒట్టేసి చెబుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని నీతి, నిజాయితీతో, అంకిత భావంతో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఇది బిజెపి మాట.. మోదీ గారి మాట అంటూ తెలిపారు. కేసీఆర్ కుటుంబ పాలన, బీఆర్ఎస్, కాంగ్రెస్ల దోపిడీ పాలనకు తెరదించాలి.

# ప్రపంచ హంగులతో తెలంగాణ

తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతూ దేశవ్యాప్తంగా మరియు అంతర్జాతీయంగా తన ప్రత్యేకతను చాటుకుంటోంది. ఈ అభివృద్ధికి ఊతమిచ్చే ఒక ప్రధాన సంఘటనగా 2024-25లో తెలంగాణలో నిర్వహించిన మిస్ వరల్డ్ పోటీ నిలిచింది. ఇదంతా కేవలం ఒక అందాల పోటీ మాత్రమే కాదు, ఇది ఒక అంతర్జాతీయ వేదిక. ఇది తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసింది. హైదరాబాదులో నిర్వహించిన ఈ పోటీ ప్రపంచ మీడియా దృష్టిని ఆకర్షించి, రాష్ట్రాన్ని ఓ గ్లోబల్ డెస్టినేషన్గా నిలిపింది. ఈవెంట్ సందర్భంగా విదేశాల నుంచి వేలాది మంది అతిథులు, బ్యూటీ క్వీన్లు, సినీ ప్రముఖులు, ఫ్యాషన్ డిజైనర్లు, పెట్టుబడిదారులు దీనిలో భాగమయ్యారు.

ఈ పోటీ కారణంగా పర్యాటక రంగంలో విపరీతమైన ఉత్సాహం కనిపించింది. హైదరాబాదు నగరంలోని హోటళ్లన్నీ హౌస్ఫుల్ అయ్యాయి. స్థానిక రిసార్టులు, రాంప్ వేదికలు, టూరిజం ప్రదేశాలు అంతర్జాతీయ స్థాయి-ంలో ప్రచారం పొందాయి. చార్మినార్, గోల్కొండ కోట, హుస్సేన్ సాగర్, రామోజీ ఫిల్మ్ సిటీ వంటి ప్రదేశాలకు విదేశీ సందర్శకుల సంఖ్య పెరిగింది. పర్యాటకుల రాకతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు భారీ ఆదాయం లభించింది. రవాణా, హోటల్, క్యాబ్ సర్వీసులు, ఫుడ్, హస్తకళల విక్రయాలు మొదలైన రంగాలలో అనేక స్థానికులకు ఉపాధి కలిగింది. అంతేకాకుండా, ఈవెంట్ సమయంలో హైదరాబాదు నగర శుభ్రత, రహదారి సౌకర్యాలు, విమానాశ్రయం పరిసరాల అభివృద్ధి, సెక్యూరిటీ ఏర్పాట్లు వంటి అంశాలలో రాష్ట్ర ప్రభుత్వం చూపిన నైపుణ్యం ప్రపంచస్థాయిలో ప్రశంసలు అందుకుంది. ఈ పోటీ ద్వారా పెట్టుబడిదారుల దృష్టి తెలంగాణ వైపు మరలింది. ఫ్యాషన్ రంగం, టూరిజం రంగం, ఈవెంట్ మేనేజ్మెంట్ రంగాలలో నూతన వ్యాపార అవకాశాలు కలిగాయి. బహుళజాతి కంపెనీలు తమ కార్యాలయాలను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపుతున్నాయి. ముఖ్యంగా గగన్ వేదికలు, లగ్జరీ హోటళ్ల నిర్మాణం, రిసార్టుల అభివృద్ధికి పెట్టుబడులు సమకూరాయి. విదేశీ సంస్థలు తమ గ్లోబల్ షోలు, ప్రోడక్ట్ లాంచ్లు, ఫెస్టివల్స్ను హైదరాబాద్లో నిర్వహించాలని ఆలోచించాయి. ఈ మొత్తం అభివృద్ధి గమ్యం స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలుగా మారింది. మీడియా, ఫోటోగ్రఫీ, డిజైనింగ్, మేనేజ్మెంట్ వంటి రంగాల్లో ఉపాధి పెరిగింది.

ఈ ఈవెంట్ ద్వారా తెలంగాణ రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. ప్రపంచ దేశాల మీడియా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చీరలు, గోల్డెన్ జెవెలరీ, పంచభూతాల కళలపై ప్రత్యేక కథనాలు ప్రచురించాయి. రాష్ట్రం సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రపంచానికి చూపించగలిగింది. యువతకు ఇది ఒక మోటివేషన్గా మారింది. ప్రపంచ మోడల్స్ మధ్య మన తెలంగాణ తేజం తళుక్కుమంది. తెలంగాణలో కూడా అంతర్జాతీయ స్థాయిలో టాలెంట్ ఉందని నిరూపితమైంది. ఈ గర్వకారణం రాష్ట్రం ఆత్మవిశ్వాసాన్ని బలోపేతం చేసింది.

పర్యాటక రంగంలో వచ్చిన లాభాలు తాత్కాలికంగా కాకుండా, దీర్ఘకాలిక ప్రయోజనాల రూపంలో అభివృద్ధి చెందుతున్నాయి. మిస్ వరల్డ్ పోటీ అనంతరం ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యాటక సంస్థలు తెలంగాణను తమ ప్యాకేజీలలో చేర్చడం ప్రారంభించాయి. అంతేకాక, ప్రముఖ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, యూట్యూబ్ బ్లాగర్లు తెలంగాణలో జరిగిన ఈవెంట్కు సంబంధించి ఎంతో ఆసక్తికరమైన కంటెంట్ను సృష్టించి, ఆ ప్రాంతాల వైశిష్ట్యాన్ని ప్రపంచానికి తెలియజేశారు. ఈ విధంగా, ఒక అందాల పోటీ రాష్ట్ర పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో కీలకంగా నిలిచింది.

మరో ముఖ్యమైన అంశం, ఈవెంట్ వల్ల వచ్చిన పెట్టుబడుల వృద్ధి. ఈ పోటీ సందర్భంగా హైదరాబాదులో నిర్మించిన తాత్కాలిక వేదికలు, మౌలిక వసతులు, హోటలింగ్, వాణిజ్య కేంద్రాలన్నీ భవిష్యత్తులో జరిగే ఇతర కార్యక్రమాలకు ఉపయుక్తంగా మారాయి. దీని వల్ల ఉన్నత స్థాయి కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన మౌలిక వనరులు సిద్ధంగా ఉన్నాయి. దీనికి తోడు, వివిధ రంగాల కార్పొరేట్ సంస్థలు హైదరాబాద్ను తమ కార్యాలయాల కేంద్రంగా ఎంచుకోవడానికి ప్రోత్సాహితంగా భావిస్తున్నాయి. ఈవెంట్ నేపథ్యంలో జరిగిన వివిధ ప్రైవేట్ సమ్మేళనాలు, బిజినెస్ నెట్వర్కింగ్ సమావేశాలు ఈ పెట్టుబడుల అవకాశాలను మరింతగా పెంచాయి.

ఈ విజయం ఒక స్ఫూర్తిగా మిగిలి ఉండకూడదు. దీన్ని విస్తరించాల్సిన అవసరం ఉంది. మిస్ వరల్డ్ పోటీ ద్వారా ఏర్పడిన పునాదిని మరిన్ని అంతర్జాతీయ కార్యక్రమాలకు వేదికగా మార్చాలి. రేసింగ్ ఛాంపియన్షిప్స్, అంతర్జాతీయ బుక్ ఫెయిర్స్, స్పోర్ట్స్ లీగ్స్, కళా ప్రదర్శనలు, అంతర్జాతీయ గాస్ట్రోనమీ ఫెస్టివల్స్ వంటి వాటిని తెలంగాణలో నిర్వహించేందుకు ప్రభుత్వ ప్రోత్సాహం అవసరం. ఇందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, ప్రైవేట్ భాగస్వామ్యాల ప్రోత్సాహం, మీడియా ప్రచారం వంటి అంశాలను పటిష్టంగా అమలు చేయాలి.

ఇలా తెలంగాణను గ్లోబల్ కల్చరల్ అండ్ టూరిజం హబ్గా మార్చే దిశగా ప్రతి అడుగు వేయాలి. ఒక మిస్ వరల్డ్ పోటీ ఎలా రాష్ట్ర రూపాన్ని మార్చగలదో ఈ సంఘటన స్పష్టంగా చూపించింది. ఈ జాడలో మరిన్ని అంతర్జాతీయ ప్రమాణాల ఈవెంట్లు నిర్వహించడం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి, తెలంగాణను ప్రపంచ పటముపై నిలిపే అవకాశాలు మరింత మెరుగవుతాయి.

ఇలాంటి విశిష్ట కార్యక్రమాలు మరో రెండు మూడు ప్రతి సంవత్సరం నిర్వహిస్తే, తెలంగాణ పూర్తిగా ఓ గ్లోబల్ టూరిజం మరియు ఈవెంట్ హబ్గా మారవచ్చు. ఫార్ములా వన్ కార్ రేసులు, అంతర్జాతీయ సంగీతోత్సవాలు, ఫిల్మ్ ఫెస్టివల్స్, స్పోర్ట్స్ ఛాంపియన్షిప్స్, బిజినెస్ సమ్మిట్స్ వంటి కార్యక్రమాలు ఇక్కడ నిర్వహించేందుకు అవసరమైన వేదికలు, సదుపాయాలు రూపొందించాలి. ఇప్పటికే హైదరాబాద్ మెట్రో, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటీ పార్కులు, స్టార్ హోటల్స్ వంటి మౌలిక సదుపాయాలున్న నేపథ్యంలో, మరింత ప్రణాళికాబద్ధంగా వెళ్లితే రాష్ట్ర అభివృద్ధికి ఇది మరో అద్భుతమైన అడుగు అవుతుంది.

తెలంగాణ ప్రభుత్వం ఈవెంట్ నిర్వహణలో చూపిన విజయవంతమైన ప్రణాళిక, అమలు సామర్థ్యం, భద్రతా ఏర్పాట్లు తదితరాలు భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ సంస్థల విశ్వాసాన్ని గెలుచుకునేలా చేశాయి. మిస్ వరల్డ్ పోటీ తెలంగాణను ఒక కొత్త శిఖరానికి చేర్చింది. ఈ విజయాన్ని భవిష్యత్తులో మరింత విస్తరించేందుకు మరిన్ని అంతర్జాతీయ కార్యక్రమాలను ప్రోత్సహించి, తెలంగాణను ప్రపంచ పటముపై ఒక ముఖ్య గమ్యంగా నిలిపే దిశగా ముందుకెళ్లాలి.



# పాక్ కాదు, చైనానే భారత్ గురి

■ "ఆపరేషన్ సింధూర్" ప్రణాళికబద్ధ వ్యూహాత్మక చర్య ■ దేశ భద్రతను కాపాడటంలో ఇది ఒక కీలక ఘట్టం ■ భారత్ ఇప్పుడు ఒక ప్రపంచ శక్తిగా ఎదుగుతున్న దేశం ■ పక్కా వ్యూహంతో, సమర్థవంత సమన్వయంతో ఆపరేషన్ను అమలు ■ రాజకీయ ప్రయోజనాల కోసం అనుమానాస్పదంగా పాకిస్తాన్ చర్యలు

**తేజస్వి**
**హైదరాబాద్**

భారతదేశం ఇటీవల చేపట్టిన "ఆపరేషన్ సింధూర్" అనేది ఒక ప్రణాళికబద్ధమైన, వ్యూహాత్మక చర్యగా అంతర్జాతీయంగా విశేష చర్చనీయాంశమైంది. ఈ ఆపరేషన్ ద్వారా భారత్ ఉగ్రవాదానికి తగిన ప్రతిస్పందన ఇచ్చింది. దేశ భద్రతను కాపాడటంలో ఇది ఒక కీలక ఘట్టంగా నిలిచింది. కానీ విజయవంతంగా ముగిసినప్పటికీ, కొంతమంది విమర్శకులు పాకిస్తాన్తో పోలికలు చేస్తూ దీన్ని విమర్శించారు. ఇది సరైన దిశ కాదని స్పష్టంగా చెప్పాల్సిన సమయం ఇది. ఎందుకంటే భారత్ ఇప్పుడు ఒక ప్రపంచ శక్తిగా ఎదుగుతున్న దేశం. పాకిస్తాన్తో పోలిక అవసరం లేదు. భారత్ దృష్టి పెట్టాల్సింది చైనా వంటి గొప్ప దేశాలపై మాత్రమే.

భారత రక్షణ శాఖ పక్కా వ్యూహంతో, సమర్థవంతమైన సమన్వయంతో ఈ ఆపరేషన్ను అమలు చేసింది. ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకొని నిర్వహించిన ఈ చర్యలో భారత సైన్యం తన సామర్థ్యాన్ని పూర్తిగా చూపించింది. డ్రోన్లు, ఉపగ్రహ సమాచారాన్ని ఉపయోగించి శత్రు స్థావరాలను అణిచివేయడంలో భారత సైన్యం చూపిన నైపుణ్యం ప్రశంసనీయమైనది. అంతేకాక, ప్రపంచ దేశాల నుంచి కూడా భారత్కు మద్దతు లభించింది. ఇది అంతర్జాతీయ స్థాయిలో భారత్ ప్రతిష్ఠను పెంచింది.

ఆపరేషన్ సిందూర్ తర్వాత కొన్ని వర్గాలు భారత్ చర్యలను పాకిస్తాన్ చర్యలతో పోల్చే ప్రయత్నం చేశాయి. కానీ ఇది పూర్తిగా అనవసరం. పాకిస్తాన్ చర్యలు అనుమానాస్పదంగా, రాజకీయ ప్రయోజనాల కోసం నిర్వహించబడతాయి. కానీ భారత్ చర్యలు పారదర్శకతతో కూడినవై, అంతర్జాతీయ నైతిక విలువలకు అనుగుణంగా ఉంటాయి. భారత్ ఎప్పుడూ రక్షణాత్మక దృష్టితో మాత్రమే చర్యలు తీసుకుంటుంది.

2024లో ఐ ఎం ఎఫ్ గణాంకాల ప్రకారం భారత్ జిడిపి దాదాపు 3.9 ట్రిలియన్ డాలర్లు కాగా, పాకిస్తాన్ జిడిపి 0.34 ట్రిలియన్ డాలర్లు మాత్రమే. ఈ గణాంకం ఆధారంగా చూస్తే, భారత్ ఆర్థికంగా దాదాపు 11 రెట్లు ముందంజలో ఉంది. ఇంకా, భారత్లోని నిర్మాణ రంగం, సేవల రంగం, స్టార్టప్ వ్యవస్థ, ఎం ఎస్ ఎం ఈ లు గణనీయంగా అభివృద్ధి చెందుతున్నాయి. పాకిస్తాన్ మాత్రం అంతర్జాతీయ ద్రవ్య నిధి, ప్రపంచ బ్యాంకు వంటివారి నుండి అప్పులు తీసుకుంటూ, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించలేక పోతూ కష్టాల్లో ఉంది. అంతేకాదు, పాకిస్తాన్ కరెన్సీ విలువను కూడా పూర్తిగా కోల్పోయింది. భారత సైన్యం ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద శక్తిగా గుర్తించబడింది. అణ్వాయుధాలు, ఆర్మీ, నేవీ, ఎయిర్ఫోర్స్తోపాటు, శాటిలైట్ ఆధారిత రక్షణ వ్యవస్థలు భారత్కు ఉన్నవే. స్వదేశీ రక్షణ తయారీ (మేడ్ ఇన్ ఇండియా ) ద్వారా భారత్ మరింత పటిష్టంగా మారుతోంది. ఇతరదేశాలపై ఆధారపడే పాకిస్తాన్ సైన్యం, సాంకేతికంగా బలహీనంగా ఉంది. ఎక్కువగా చైనా నుండి ఆయుధాలు దిగుమతి చేసుకుంటోంది. అంతేకాదు, అంతర్గత ఉగ్రవాదం, ఆర్మీ-పౌర ప్రభుత్వ మధ్య అంతరాలు పాకిస్తాన్ రక్షణ శక్తిని దెబ్బతీశాయి.

అనేక విద్యా సంస్థలు మూతబడుతున్న పాకిస్తాన్లో విద్యకు అంత ప్రాధాన్యం లేదు. అధ్యయనాల్లో, పరిశోధనల్లో ప్రపంచ స్థాయి ర్యాంకుల్లో కూడా ప్రాతినిధ్యం లేదు. విద్యార్థుల భవిష్యత్తుకు సరైన దిశ లేకుండా పోతోంది. పాకిస్తాన్ ప్రపంచ దేశాల నుండి ఒంటరితనంలో పడింది. ఉగ్రవాద మద్దతుదారుగా గుర్తింపుతో ప్రపంచ వ్యతిరేకతను మూటగట్టుకుంది. భారత్లో 100కి పైగా యూనికార్న్ స్టార్టప్లు ఉండగా, టెక్ కంపెనీలు ప్రపంచ మార్కెట్లలో తిరుగులేని స్థానం సంపాదించాయి. భారత్ లోని ఇంజనీర్లు, డెవలపర్లు ప్రపంచ ఐటీ కంపెనీలకు మద్దతు ఇస్తున్నారు.

పాకిస్తాన్లో ఐటి రంగం చాలా పరిమితంగా ఉంది. ఆర్ అండ్ డి కు బడ్జెట్ చాలా తక్కువ. ఉద్యోగావకాశాలు కొరతలో ఉన్నాయి. స్టార్టప్ ఎకోసిస్టమ్ సరిగా నిలబడలేకపోతుంది.

భారత్ వంటి ప్రజాస్వామ్యంలో ప్రజలు మత, భాష, వర్గ భేదాలకు మించి ఒకే జాతీయతతో ముందుకెళ్తున్నారు. దేశభక్తి, ఐక్యత బలంగా ఉంటుంది. కానీ పాకిస్తాన్లో సింధీలు, బలోచీలు, పఠాన్లు వంటివారి మధ్య విభేదాలు తీవ్రంగా ఉన్నాయి. బలోచిస్తాన్ స్వతంత్రత కోసం పోరాడుతుండగా, ఆర్మీ ప్రభుత్వంపై ఆధిపత్యం చూపుతోంది. ప్రజాస్వామ్యం అస్థిరంగా ఉంది. ఈ సందర్భంలో పాక్ తో భారత్ కి పోలిక అనవసరం.

భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. ఇది ఆత్మవిశ్వాసానికి సంకేతం. భారత్ ఇప్పుడు చైనా స్థాయికి చేరుకోవాలన్న లక్ష్యాన్ని ఆశించిన స్థాయిలో ముందుకు తీసుకెళ్లాలి. దీనికోసం పలు రంగాలలో అభివృద్ధి దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉంది.

చైనా ప్రస్తుతానికి ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా నిలవగా, భారత్ నాల్గవ స్థానంలో ఉంది. కానీ గడచిన దశాబ్ద కాలంగా భారత్లో అభివృద్ధి వేగంగా జరుగుతోంది. చైనా యొక్క వృద్ధి చాలా కాలంగా ఎక్కువగా ఉన్నా, అక్కడ ఉన్న నియంత్రిత రాజకీయ వ్యవస్థ, మార్కెట్ స్వేచ్ఛల లోపం వంటి అంశాలు భవిష్యత్తులో అవరోధకరంగా మారే అవకాశముంది. భారత్కు ఉన్న ప్రజాస్వామ్య వ్యవస్థ, యువ జనాభా, ఆవిష్కరణలకు అనువైన వాతావరణం భారత ఆర్థికాభివృద్ధికి బలంగా నిలుస్తాయి.

చైనా ఇప్పటికే ఏ ఐ , 5జి , హైపర్సోనిక్ టెక్నాలజీలు వంటి రంగాల్లో ఆధిపత్యాన్ని సంపాదించిందని చెప్పాలి. కానీ భారత్ కూడా సరికొత్త టెక్నాలజీలను స్వీకరిస్తూ వేగంగా ఎదుగుతోంది. ఇస్రో, డి ఆర్ డి ఓ వంటి సంస్థలు ప్రపంచ స్థాయిలో విజయాలను నమోదు చేస్తున్నాయి. భారత యువతకు టెక్ రంగంలో ఉన్న ఆసక్తి మరియు అంతర్జాతీయ కంపెనీల విస్తరణ భారత్కు మరిన్ని అవకాశాలను తెరుస్తోంది.

చైనా రక్షణ ఖర్చుల్లో ప్రపంచంలో రెండవ స్థానంలో ఉన్నా, భారత రక్షణ వ్యూహం మరింత సమతుల్యమైనదిగా పరిగణించబడుతోంది. భారత్ ఇప్పుడు 'మేడ్ ఇన్ ఇండియా' ఆధారిత రక్షణ సామాగ్రుల తయారీపై దృష్టి పెడుతోంది. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ తన ఇంటెలిజెన్స్ మరియు ఆర్మీ సంశ్లేషణ ఎంత సమర్థవంతంగా ఉంది అన్న విషయాన్ని నిరూపించింది.

చైనా అనేక దేశాలకు అప్పులు ఇవ్వడం ద్వారా తన ప్రభావాన్ని పెంచుకుంటున్నప్పుడు, భారత్ చక్కటి మైత్రీ సంబంధాలు, సహకార ఒప్పందాలు మరియు మానవతా దృక్పథంతో అంతర్జాతీయంగా గౌరవం పొందుతోంది. క్వాడ్ , జి 20, ఎస్ సి ఓ వంటి ఫోరమ్లలో భారత్ కీలక పాత్ర పోషిస్తోంది.

భారత్కు ప్రపంచంలోనే అత్యధిక యువజన శక్తి ఉంది. ఇది దేశ ఆవిష్కరణలు, వ్యాపారాలు మరియు స్టార్టప్ల అభివృద్ధికి మార్గం చూపుతుంది. చైనాలో జనాభా వృద్ధి మందగించడంతో జాతీయ ఆదాయానికి తీవ్ర ప్రభావం పడే ప్రమాదం.

భారత్ కృత్రిమ మేధ, మిషన్ లెర్నింగ్, క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్ రంగాల్లో పెట్టుబడులు పెంచాలి. మేడ్ ఇన్ ఇండియా అభియాన్ను వేగంగా అమలు చేసి, విదేశీ దిగుమతులపై ఆధారాన్ని తగ్గించాలి. చైనాను ఎదుర్కొనేందుకు కేవలం పాకిస్తాన్తో పోలిక కాదు, ప్రపంచ నేతల మద్దతు కూడగట్టాలి. డ్రోన్లు, హైబ్రిడ్ వార్ ఫేర్, ఎలక్ట్రానిక్ నిఘా వంటి రంగాల్లో మరింత అభివృద్ధి అవసరం. రాజకీయ, మత, సామాజిక సమరసతను పాటించడం ద్వారా దేశీయంగా శాంతి వాతావరణం ఏర్పడుతుంది. భారత విద్యను పరిశోధన ఆధారిత విద్యగా మలచాలి. విద్యార్థులలో ఆవిష్కరణకు ప్రాధాన్యతనివ్వాలి. భారత్లోనే అభివృద్ధి చేస్తున్న సాంకేతికత, ఆవిష్కరణలకు గ్లోబల్ ఐపి రక్షణ కల్పించాలి. కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య సమన్వయం ద్వారా అభివృద్ధిని వేగవంతం చేయాలి.

ఆర్థిక, సాంకేతిక, రక్షణ, విదేశాంగం వంటి ప్రతి రంగంలో భారతదేశం నిరంతరం ఎదుగుతూ, ప్రపంచ వేదికపై తన ప్రత్యేక స్థానాన్ని స్థాపించుకుంది. పాకిస్తాన్తో పోల్చుకుంటే అది అనేక పటిష్టమైన అంశాలలో మిన్న చూపిస్తోంది. పాకిస్తాన్ అతి తక్కువ వనరులతో, అంతర్గత సంక్షోభాలతో ఇబ్బందుల్లో పడిపోతున్నప్పుడు, భారత్ బలంగా నిలబడి, ప్రపంచ దేశాలతో సైతం సమానంగా పోటీపడుతోంది.

భారత్ యొక్క లక్ష్యం అంతర్జాతీయ అగ్రశ్రేణి దేశాలతో పోల్చుకునే స్థాయికి చేరుకోవడం, చైనా వంటి మహాశక్తులతో సైతం సమానంగా పోటీ చేయడం. ఆ దిశగా దేశంలోని అన్ని వర్గాలు సమన్వయంగా పనిచేయాలి. టెక్నాలజీ, ఆర్థిక, సామాజిక, రాజకీయ, రక్షణ రంగాల్లో భారతదేశం మరింత పటిష్టం కావాల్సి ఉంటుంది.

ఈ ప్రయాణంలో దేశభక్తి , ఐక్యత, స్వావలంబన, విజ్ఞానం, పర్యావరణ పరిరక్షణ, సమగ్రాభివృద్ధి అనేవి కీలక పాఠాలు. భారతీయులు తమ వలసలను, సాంప్రదాయాలను గౌరవిస్తూ, ఆధునికతను అవలంబించి ప్రపంచాన్ని ఆశ్చర్యపరచగల దేశంగా భారతదేశాన్ని తీర్చిదిద్దాలి.

భారతదేశం ఎదుగుదలకే పరిమితం కాకుండా, ప్రపంచ శాంతి, అభివృద్ధికి కూడా దోహదపడే మహా శక్తిగా మారాలి. ఇప్పటికే నాలుగవ బలమైన ఆర్థిక వ్యవస్థగా అవతరించిన భారత్, చైనాకు ధీటైన దేశంగా ఎదగడానికి కూడా ఎక్కువ కాలం పట్టదు!

# మన సామాజిక ప్రగతికి అద్దం పట్టే ఓ చీకటి చిత్రం

■ అందరి ఆకలి తీర్చే మార్గాలు కనిపించవెందుకు? ■ ఎన్నో గుండెలపై బండ వేసి, ఎన్నో కడుపులను మాడ్చేస్తున్న పదమిది ■ కన్నీటి కట్టలు తెంచుతున్న దృశ్యాలు ప్రపంచాన ఎన్నెన్నో ■ ప్రపంచవ్యాప్తంగా 78.3 కోట్ల మందికి పైగా క్షుబాధలు ■ మన దేశంలో సుమారు 16% మంది పోషకాహార లోపం

**డి జె మోహన రావు**
**8247045230**

ఆకలి అనే మూడు అక్షరాల పదం ఎన్నో గుండెలపై బండ వేసి, ఎన్నో కడుపులను మాడ్చేస్తుంది. నాగరికత ఎంత పరుగులు పెట్టినా, టెక్నాలజీ ఆకాశహర్మ్యాలను సృష్టిస్తున్నా, ఆకలితో అలమటించేవారి సంఖ్య మాత్రం నానాటికీ పెరిగిపోతోంది. ఇది మనల్ని కంటికి రెప్పలా వెంటాడే చేదు నిజం. ఆకలి అనేది కేవలం కడుపులో మండే మంట కాదుబీ అది మనిషి శారీరక, మానసిక, సామాజిక జీవనాన్ని తలకిందులు చేసే భయంకరమైన అగ్నిజ్వాల. మన సామాజిక ప్రగతికి అద్దం పట్టే ఓ చీకటి చిత్రం ఇది.

మన భూమి ఆకలిని తీర్చడానికి పుష్కలంగా పండిస్తోంది. ఆహారం ఉన్నా సరే, అది అందరికీ అందడం లేదు. ఎందుకు? అని ప్రశ్నించుకుంటే, యుద్ధాల కరాళ నృత్యం, వాతావరణ విపత్తుల దండు, ఆర్థిక మాంద్యాల పడగ నీడ, ఇంకా లోతుగా వేళ్లూనుకున్న అసమానతలు - ఇవన్నీ ఆకలి అనే రాక్షసుడికి ఆజ్యం పోస్తున్నాయి. ఆకలి సమస్య ఎంత తీవ్రంగా ఉందో గణాంకాలు కళ్ళ ముందు స్పష్టం చేస్తున్నాయి. 2024 గ్లోబల్ రిపోర్ట్ ఆన్ ఫుడ్ క్రైసిస్ చెప్పిన లెక్కలు గుండెలను బరువెక్కిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఏకంగా 78.3 కోట్ల మందికి పైగా ఆకలి అనే మంటతో నిత్యం పోరాడుతున్నారు. 2023లో సంక్షోభ ప్రాంతాల్లో 28.2 కోట్ల మందికి పైగా తీవ్రమైన ఆహార కొరతను ఎదుర్కొన్నారు. ఇది కేవలం సంఖ్య కాదు, ప్రతి సంఖ్య వెనుక ఒక జీవితం, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు ఉంది. ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ (%ఖీూా%) అంచనా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 42% మంది ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని కొనుగోలు చేయలేకపోతున్నారు. అంటే, సగం మందికి పైగా ప్రజలు కనీసం పోషక విలువలున్న ఆహారం కూడా తినలేకపోతున్నారు. ఇది నిజంగా మానవాళి సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయం.

**భారతావనిలో ఆకలి - కనబడుతున్న వాస్తవం:**

మన భారతదేశం అపారమైన వ్యవసాయ సంపద ఉన్న దేశం. అయినా కూడా, ఆకలి, పోషకాహార లోపం అనేవి ఇక్కడ తీరని గాయాలు. గ్లోబల్ హంగర్ ఇండెక్స్, నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే -5 గణాంకాలు మన కళ్ళ ముందు నిజాన్ని నిలుపుతున్నాయి. మన దేశంలో సుమారు 16% మంది పోషకాహార లోపంతో అలమటిస్తున్నారు. ఐదేళ్లలోపు పిల్లలలో 35.5% మంది వయస్సుకి తగ్గ ఎత్తు లేరు, 19.3% మంది ఎత్తుకి తగ్గ బరువు లేరు. ఏకంగా 32.1% మంది పిల్లలు తక్కువ బరువుతోనే ఉన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార ఉత్పత్తిదారులలో ఒకటిగా ఉన్న మన దేశంలో ఈ పరిస్థితి మనల్ని తీవ్రంగా కలవరపెడుతుంది. మహిళల విషయానికొస్తే, ప్రపంచవ్యాప్తంగా కోటి మందికి పైగా మహిళలు, కౌమార బాలికలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. ఈ సంఖ్యలో మనదేశం నుండి గణనీయమైన వాటా ఉంది. తల్లి కడుపు నిండకపోతే, పుట్టబోయే బిడ్డకు ఆరోగ్యం ఎలా? ఈ పోషకాహార లోప చక్రం తరతరాలుగా కొనసాగుతోంది. ఐదేళ్ల లోపు పిల్లలలో సంభవించే మరణాలలో దాదాపు 45% పోషకాహార లోపం వల్లనే సంభవిస్తున్నాయని అంచనా. ఇది ఒక అదృశ్య విషాదం,



ప్రతిరోజూ మన కళ్ళ ముందే జరుగుతున్న ఘోరం.

**ఆకలికి మూలాలు - కారణాల అన్వేషణ:**

ఆకలి సమస్యకు మూలాలు బహుముఖంగా ఉన్నాయి. వాతావరణ మార్పులు అస్తవ్యస్తమైన వర్షపాతం, కరువులు, వరదలు, వడగాల్పులు వంటి రూపాల్లో ఆహార ఉత్పత్తిని నిరంతరం బెదిరిస్తూనే ఉన్నాయి. అతివృష్టి, అనావృష్టి ఈ రెండింటి కారణంగా రైతుల పంటలు పాడైపోతున్నాయి. అప్పుడు వారు తినడానికి తిండి లేక, అప్పుల పాలై ఆకలితో అల్లాడుతారు. దీనికి తోడు, ఆర్థిక అసమానతలు, ద్రవ్యోల్బణం వలన అందరికీ అందుబాటులో ఆహారం ఉండడం లేదు. పండ్లు, కూరగాయలు, పాల ఉత్పత్తులు, ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాలు చాలా ఖరీదుగా ఉండటంతో, చాలా మంది పేదలకి అవి అందుబాటులో ఉండవు. ఈ ఆహార భద్రత లేమి పేదరికాన్ని మరింత పెంచుతుంది, పిల్లలను బడికి దూరం చేస్తుంది, పెద్దల పని సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. సామాజికంగా, పోషకాహార లోపంతో బాధపడే పిల్లలు చదువులో వెనుకబడి, జీవితాంతం తక్కువ సంపాదనతో జీవిస్తారు. పెద్దలు అలసటతో, ఏకాగ్రత లోపంతో బాధపడతారు. ఆకలి సమాజాలను రాజకీయ అస్థిరతకు, ఘర్షణలకు మరింత గురి చేస్తుంది.

**ఆకలి లేని సమాజం - దిశానిర్దేశం:**

కడుపు నిండా తినే హక్కు ప్రతి మనిషికి ఉంది. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన, ఆహార హక్కును ప్రాథమిక మానవ హక్కుగా గుర్తిస్తుంది. ఒక విత్తనం నాటితే అది పెద్ద చెట్టై పండ్లు ఇచ్చినట్లుగా, మనం ఇప్పుడు వేసే చిన్న చిన్న అడుగులు, దీర్ఘకాలంలో పెద్ద మార్పును తీసుకువస్తాయి. కేవలం కడుపు నింపడం కాదు, ఆ కడుపుని నింపే వ్యవస్థలకు ప్రాణం పోయాల్సిన సమయమిది. వ్యవస్థాగత మార్పులు ఆకలి సమస్యలను తట్టుకుని, మళ్ళీ నిలబడే శక్తిని, బలాన్ని కలిగించే వ్యవస్థలను తయారు చేయాలి. స్థితిస్థాపక ఆహార సరఫరా గొలుసులను నిర్మించడం, స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, వ్యవస్థాగత అసమానతలను పరిష్కరించడం ఇవన్నీ ఇందులో భాగం. వాతావరణ మార్పుల సుడిగుండంలో చిక్కుకుపోయి, ప్రతి రోజూ బతుకు కోసం పోరాడుతున్న చిన్న రైతులకు, ముఖ్యంగా మహిళలకు అండగా నిలబడాలి. స్థానిక ఆహార వ్యవస్థలకు వారే వెన్నెముక. వారికి వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయ పద్ధతులు, అప్పులు, సాంకేతికత, మార్కెట్ అనుసంధానం మరింత సురక్షితమైన, సమానమైన ఆహార పంపిణీకి బాటలు వేస్తుంది. మహిళా రైతులకు వనరులకు సమాన ప్రాప్యత ఉన్నప్పుడు, వ్యవసాయ ఉత్పత్తి 30% వరకు పెరుగుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ప్రభుత్వ పథకాలు, సమర్థవంతమైన అమలు కీలక పాత్ర పోషిస్తాయి. మన భారతదేశం ఈ సమస్యకు స్పందించే తీరులో స్వల్పకాలిక ఉపశమనం, దీర్ఘకాలిక వ్యవస్థాగత మార్పు రెండూ ఉండాలి. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్, మధ్యాహ్న భోజన పథకం, ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీసెస్ వంటి పథకాలు కొంత వరకు ఫలితాలనిచ్చినా, వాటి అమలులో లోపాలు, లీకేజీలు, ఇంకా అందరికీ అందకపోవడం వంటి సమస్యలు ఉన్నాయి. పోషకాహార-సున్నితమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, ఆహార వైవిధ్యాన్ని పెంచడం తక్షణ అవసరం. మారుమూల, గిరిజన ప్రాంతాలలో ఇనుము, ప్రోటీన్, సూక్ష్మపోషకాలు అధికంగా ఉండే ఆహారాలు లభించేలా చూసుకోవడం చాలా కీలకం. కేవలం ప్రభుత్వ విధానాలు మాత్రమే కాకుండా, ప్రైవేట్ రంగం కూడా ఆహార నష్టాన్ని, వ్యర్థాలను తగ్గించడంలో, స్థానిక రైతులకు మద్దతు ఇవ్వడంలో, పౌష్టికాహారాన్ని అందించే ఉత్పత్తులలో పెట్టుబడి పెట్టడంలో భాగస్వామ్యం వహించాలి. కరువును తట్టుకునే, తక్కువ నీటితో పండే పంటల విత్తనాలను రైతులకు అందివ్వాలి. తక్కువ నీటిని వాడే డ్రిప్ ఇరిగేషన్ వంటి నూతన వ్యవసాయ పద్ధతులను ప్రవేశపెట్టాలి. పంటలు నష్టపోయినా వారికి కొంత డబ్బు వచ్చేలా ఇప్పటి కంటే ఇంకా ఎక్కువ భీమా పథకాలు ఏర్పాటు చేయాలి. పండిన పంటను సరైన ధరకి అమ్ముకోవడానికి మార్కెట్లకు అనుసంధానం కల్పించాలి. చివరిగా, మన దేశంలో చాలా ఆహారం పండుతున్నా, అది పేదలందరికీ సరిగా చేరడం లేదు. మధ్యలో వృధా అవుతోంది లేదా దళారుల చేతుల్లోకి వెళ్తోంది. ఆహారం అందరికీ చేరేలా ఒక బలమైన వ్యవస్థను నిర్మించాలి.

**ఆకలి లేని రేపటి కోసం - మన కర్తవ్య దీక్ష:**

పేదరికం ఆకలికి దారితీసి, అది తిరిగి పేదరికాన్ని పెంచే ఈ ఆకలి చక్రాన్ని బద్దలు కొట్టాలి. ఆకలిని కేవలం ఆహార సమస్యగా కాకుండా, సామాజిక, ఆర్థిక, పర్యావరణ న్యాయ సమస్యగా గుర్తించాల్సిన సమయం ఇది. మనం ప్రజలలో, ముఖ్యంగా అట్టడుగు వర్గాల వారిలో పెట్టుబడి పెట్టాలి, ఇంకా ఉత్పాదకమైనవి మాత్రమే కాకుండా, అందరినీ కలుపుకుపోయే, సమానమైన, స్థిరమైన ఆహార వ్యవస్థలను నిర్మించాలి. ఆకలి లేని రేపటి కోసం, ఏ బిడ్డ కూడా ఆకలితో నిద్రపోకుండా, ఏ తల్లి బలహీనతతో బిడ్డను కనకుండా, ఏ రైతు ఒంటరిగా పోరాడకుండా చూసేందుకు మనం కట్టుబడి ఉందాం. ఎక్కడ ఆకలి ఉన్నా, అది మానవాళికి ముప్పు అని గుర్తుంచుకుందాం. మన చుట్టూ ఉన్న ఆకలి కేకలను విందాం, మన వంతు సాయం చేద్దాం. రేపటి తరం ఆకలి లేని సమాజంలో జీవించేలా మనవంతు కృషి చేద్దాం! ఈ మహత్తర కార్యంలో మనమంతా భాగమవుదాం.

## మోడీ జీ రేల్వే దోపిడీని అరికట్టండి

తిరపతి రైల్వే స్టేషను లో ఈరోజు ప్లాట్ఫారమ్ మీద ఒకరైలు ఉంటె దానికి ఒంగోలు టికెట్ ఇవ్వమని బుకింగ్ లో అడిగాను. దానికి స్టేషను లో టికెట్ ఇవ్వరు అన్నాడు బుకింగు క్లర్క్ . ఏమిఅన్నాను. దానికి ముందుగా ఇంటి దగ్గరే రిజర్వేషన్ చేసుకోవాలట ! అదేమిటి ! ప్లాట్ఫారం మీద ఉన్నరైలుకి బుకింగు లో టికెట్ ఇవ్వరా ! ఆరైలుపేరు వందే భారత్ అట ! ఎరైలు అయినా బుకింగు లో టికెట్ ఇవ్వకుండా ! ఇంక బుకింగు స్టాఫ్ ఎందుకు ? తరువాత వేరేరైలు ఏముంది అనిఅడిగితే ...తిరపతి హౌరా ఉంది ...అదికూడా పూర్తిగా ఎసి రైలట !! దానికికూడా అంతే ! ఇంట్లో బుక్ చేసుకోవాలట ! అసలుమనం ఎక్కడున్నాము ? రిజర్వేషన్ బోగీలో టాయిలెట్ కి వెళ్తే నీళ్ళుకొట్టని ప్రయాణీకీలున్నారు ! ఎసిలో ప్రయాణికులుకూడా అంతే ! టాయిలెట్లో నీళ్లుకొట్టని ప్రయాణికులకు ఎసి రైళ్లా ?? రైల్వే వారికి బుద్ధి ఉందా !! విజయవాడ తిరపతి నిత్యం వేలాదిమంది యాత్రికులు , ఇతర ప్రయాణికులు ప్రయానంచేస్తుంటారు. అన్నీ జెనరల్ బోగీలతో ఇంటర్ సిటీ రైల్ వెయ్యాలని ఆలోచనా ...జ్ఞానమూ ఈరైల్వేవారికి రాదా ! ప్రతి ఎక్స్ప్రెస్ రైలుకు కనీసం సగము జెనరల్ బోగీలు వెయ్యాలి. అపుడె కొంచం సులభంగా ప్రయాణం చేయగలుగుతారు.

**నార్నెవెంకటసుబ్బయ్య-9290617819**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.




# స్వల్పనష్టాలతో ముగిసిన సూచీలు

**ముంబయి:**
దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు అస్థిరతల మధ్య కదలాడి స్వల్ప నష్టాలతో ముగిశాయి. ఉదయం భారీ నష్టాలతో సూచీలు మొదలవ్వగా.. ఆ తర్వాత కోలుకొన్నాయి. చివరకు సెన్సెక్స్ 77.26 పాయింట్లు క్షీణించి 81,373 వద్ద స్థిరపడింది. అలాగే, నిఫ్టీ సైతం 34.10 పాయింట్లు పతనమై 24,716.60 వద్ద ముగిసింది.
నిఫ్టీలో అదానీ పోర్ట్స్, ఎం అండ్ ఎం, ఎటర్నల్, టాటా కన్స్యూమర్, పవర్ గ్రిడ్ కార్ప్ ప్రధానంగా లాభాలను ఆర్జించగా.. హీరో మోటోకార్ప్, టెక్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యు స్టీల్, హెచ్‌డీఎఫ్సీ లైఫ్, టాటా స్టీల్ షేర్లు నష్టాలను చవిచూశాయి. పీఎస్యూ బ్యాంక్, రియాల్టీ రంగాల సూచీలు లాభపడగా.. కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటీ, మెటల్ సూచీలు మాత్రం 0.5శాతం మేర తగ్గాయి. ఇకపోతే, డాలరుతో రూపాయి మారకం విలువ 85.38గా కొనసాగుతోంది.
ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించడంతో మార్కెట్ దిశా నిర్దిష్టత లేకుండా కొనసాగింది. విదేశీ మార్కెట్ల నుంచి స్పష్టత లేకపోవడం కూడా దేశీయ సూచీలపై ప్రభావం చూపించింది. వాలటిలిటీ సూచీ కొంత మేర తగ్గినా, ట్రేడింగ్‌లో జాగ్రత్త అవసరం అనిపించింది. సెంటిమెంట్ పాక్షికంగా మద్దతివ్వడంతో సూచీలు భారీ నష్టాలను తిప్పికొట్టాయి. మధ్యాహ్నం తర్వాత కొనుగోళ్లతో మార్కెట్ కొంత మేర నిలకడగా మారింది. అంతర్జాతీయ ముడి చమురు ధరలు, అమెరికా ఫెడ్ నిర్ణయాలపై మదుపరుల దృష్టి ఉంది.

## ప్లాటినం లవ్ బ్యాండ్‌లతో 'ది వెడ్డింగ్ ఎడిషన్'



2025 వేసవి వివాహ సీజన్ కోసం ఈ కమిట్‌మెంట్–బ్యాండ్‌ల క్యూరేషన్‌లో అరుదైన మెటల్ అరుదైన ప్రేమను కలుస్తుంది.
వేసవి వివాహ సీజన్ దాని ఉత్సాహభరితమైన శిఖరానికి చేరుకుంటున్నందున, ప్లాటినం లవ్ బ్యాండ్‌లు జీవితంలో ఒకసారి మాత్రమే వచ్చే ప్రేమకథను గుర్తించడానికి రూపొందించిన జంట బ్యాండ్‌ల ఆలోచనాత్మకంగా క్యూరేటెడ్ సేకరణ 'ది వెడ్డింగ్ ఎడిషన్'ను ఆవిష్కరించాయి. నిజమైన నిబద్ధత భావోద్వేగ స్పష్టత నుండి వస్తుందనే అంతర్దృష్టిలో పాతుకుపోయిన ఈ ప్లాటినం బ్యాండ్‌లు చిహ్నాల కంటే ఎక్కువ – అవి వాగ్దానాలు.
95% స్వచ్ఛమైన ప్లాటినంలో రూపొందించబడిన – ప్లాటినం లవ్ బ్యాండ్‌లు అరుదైన మరియు శాశ్వతమైన 'మిలియన్‌లో ఒకటి' ప్రేమ యొక్క సెంటిమెంట్‌ను ప్రతిధ్వనిస్తాయి. నక్షత్రాల ఆకాశం కింద మార్పిడి చేయబడినా లేదా వివాహ గందరగోళం మధ్య నిశ్శబ్ద సమయంలో మార్పిడి చేయబడినా, ఈ బ్యాండ్‌లు లోతైన అర్థాన్ని కోరుకునే జంటల కోసం తయారు చేయబడ్డాయి – పరస్పర గౌరవం, వ్యక్తిత్వం మరియు నిజంగా అరుదైన ప్రేమపై నిర్మించిన భాగస్వామ్య చిహ్నాలు. మీరు ఒక గొప్ప వేడుకను ప్లాన్ చేస్తున్నా లేదా తక్కువ అంచనా వేసిన వివాహ వేడుకను ప్లాన్ చేస్తున్నా, ప్లాటినం లవ్ బ్యాండ్స్ 'ది వెడ్డింగ్ ఎడిషన్' అనేది నిజంగా ఒక రకమైన అరుదైన విలువైన లోహంతో మీ ప్రయాణాన్ని ముగించడానికి మిమ్మల్ని ఆహ్వానిస్తుంది.
ఈ జతలో మీరు చేయి చేయి కలిపి జీవిత మార్గంలో నడవడానికి చేసే నిబద్ధతను సూచించే అతివ్యాప్తి చెందుతున్న నమూనాలు ఉన్నాయి. అసమానమైన బలం మరియు అరుదైన లోహం అయిన ప్లాటినంతో తయారు చేయబడిన ఈ లోహం, అంతే శాశ్వతమైన ప్రేమకు ప్రతిబింబంగా నిలుస్తుంది.

## మే '25లో టాటా మోటార్స్ 70,187 యూనిట్లు అమ్మకం

**ముంబై:**




టాటా మోటార్స్ ఆదివారం దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో మే 2025కి వాహన అమ్మకాలలో 8.6 శాతం వార్షిక తగ్గుదలని నివేదించింది, దాని ప్రధాన దేశీయ వ్యాపారంలో బలహీనమైన పనితీరు కొనసాగుతోంది.
టాటా మోటార్స్ ప్రకటన ప్రకారం, కంపెనీ మే 2025లో మొత్తం 70,187 యూనిట్లను విక్రయించింది, గత సంవత్సరం ఇదే నెలలో (మే 2024) 76,766 యూనిట్లు విక్రయించింది. దేశీయ మార్కెట్లో, మొత్తం అమ్మకాలు 10 శాతం తగ్గాయి, మే 2025లో 67,429 యూనిట్లు అమ్ముడయ్యాయి, మే 2024లో 75,173 యూనిట్లు అమ్ముడయ్యాయి.
వాణిజ్య వాహన అమ్మకాలు కూడా క్షీణతను నమోదు చేశాయి, గత నెలలో 28,147 యూనిట్లు అమ్ముడయ్యాయి, ఇది గత సంవత్సరం 29,691 యూనిట్ల నుండి 5 శాతం తగ్గింది.
వాణిజ్య వాహన విభాగంలో, ట్రక్కులు మరియు బస్సులు సహా మధ్యస్థ మరియు భారీ వాణిజ్య వాహనాల (MH&ICV) దేశీయ అమ్మకాలు మే 2025లో 12,406 యూనిట్లుగా ఉన్నాయి మే 2024లో నమోదైన 12,987 యూనిట్ల కంటే కొంచెం తక్కువ. .
ఈ గణాంకాలలో టాటా మోటార్స్ లిమిటెడ్ అనుబంధ సంస్థలు అయిన టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ లిమిటెడ్ మరియు టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ పనితీరు కూడా ఉంది.
సానుకూల వైపు, ఉత్తర అమెరికా మరియు యూరప్లో యొక్క బలమైన డిమాండ్ కంపెనీ మొత్తం పనితీరుకు కొంత పరిపుష్టిని అందించింది, అమ్మకాల పరిమాణంలో 1.1 శాతం పెరుగుదల మరియు ఆదాయంలో 2.4 శాతం పెరుగుదలతో.

## షాప్సీ ఎండ్ ఆఫ్ సీజన్ సేల్ 'న్యూ ట్రెండ్స్, ఎక్స్ట్రీ డే'

**బెంగళూరు :**




ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం మరియు వేసవి వార్డ్రోబ్లు కాలానుగుణంగా రిఫ్రెష్ అవుతుండడంతో, భారతదేశం అంతటా విలువకు ప్రాధాన్యమిచ్చే వినియోగదారులు కొత్త దుస్తులు, ఫ్యాషన్ ఉపకరణాలు, వర్తకాలపు నిత్యావసరాలను కొనుగోలు చేయాలని చూస్తున్నారు. భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైపర్-వాల్యూ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ అయిన షాప్సీ బై ఫ్లిప్‌కార్ట్, తాజా రోజు వారీ ఫ్యాషన్ ట్రెండ్స్, విలువ-ఆధారిత ఆఫర్ల ద్వారా వినియోగదారుల వారు ప్రత్యేకంగా నిలబడటానికి సాధికారత కల్పించే లక్ష్యంతో తన ఎండ్ ఆఫ్ సీజన్ సేల్ (ఈఓఎస్ఎస్)ను ప్రారంభించనుంది. మే 30 నుండి జూన్ 8 వరకు జరిగే ఈ అమ్మకం, విక్రేతలు కస్టమర్లకు గొప్ప విలువను అందించేదిగా, భారతదేశం అత్యంతగా ఎదురుచూస్తున్న ఎండ్-ఆఫ్-సీజన్ షాపింగ్ ఈవెంట్లలో ఒకటిగా ఉంటుంది.
షాప్సీ ఎండ్ ఆఫ్ సీజన్ సేల్ 'న్యూ ట్రెండ్స్, ఎవ్రీ డే'ని తీసుకువస్తుంది. ప్రతిరోజూ కొత్త ట్రెండ్లు వస్తాయి, కేవలం ₹99/- నుండి ప్రారంభమవుతాయిభారతీయ కొనుగోలుదారులు తమ బడ్జెట్లపై ఒత్తిడి తేకుండానే వార్డ్ రోబ్లు, ఇళ్లను రిఫ్రెష్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. ₹299/- విలువైన ఫ్యాషన్ సెట్స్, నాణ్యమైన పాదరక్షల కోసం సూపర్ సేవర్స్, ₹499/- ప్రీమియం పిక్స్ సహా ₹199/- లోపు బజార్ రోజువారీ నిత్యావసరాలను తిరుగులేని ధరలకు అందిస్తుంది. రోజువారీ క్లియరెన్స్ సేల్ ఆఫ్ ది డేలో కొనసాగుతున్న డీల్స్‌తో పాటు, ఎంపిక చేసిన ఉత్పత్తులపై 50% వరకు తగ్గింపు లభిస్తుంది.
అద్భుతమైన ట్రెండ్-కేంద్రీకృత డీల్స్‌తో అమ్మకాలను షాప్సీ డైనమిక్గా ఉంచుతుంది. రోజువారీ క్లియరెన్స్ అమ్మకాలతో పాటు, 'ట్రెండింగ్ నౌ' పేజీ ₹199/- నుండి ప్రారంభమయ్యే అధిక డిమాండ్ ఉన్న స్టైల్స్ ను ప్రముఖంగా చాటిచెబుతుంది. వర్షాకాలం సమీపిస్తున్న సమయంలో, 'మాన్సూన్ కూల్ స్టైల్స్' ₹99/- ధరకు లభిస్తాయి. ఈ కాలానికి అనువైన దుస్తులు, రెయిన్‌కోట్లు, వేసవి దుస్తులు, షార్ట్స్, చెప్పులు, ఫ్లిప్-ఫ్లాప్లను అందిస్తుంది, ఇది వినియోగదారులు తమ వార్డ్రోబ్లను తాజా లుక్‌తో రిఫ్రెష్ చేయడానికి సహాయపడుతుంది. అదే సమయంలో, ఇంటి నుండి పని చేసేవారు లేదా చదువుకునేవారు లాంజ్వేర్, రిలాక్స్-ఫిట్ టీలు మరియు ₹149/- నుండి ప్రారంభమయ్యే సౌకర్యవంతమైన బాటమ్స్‌తో 'వర్క్ ఫ్రమ్ హోమ్ కంఫర్ట్ స్టైల్'ని ఉపయోగించుకోవచ్చు.

# యూనివర్సిటీలకు చేయూతనిస్తున్న ఎన్ ఐఏటి

**హైదరాబాద్ :**



నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 మార్గదర్శకత్వంలో భారతదేశ విద్యా వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఆకయున్ని వేగంగా ముందుకు తీసుకు వెళ్లడానికి నెక్స్ట్‌వేవ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్డ్ టెక్నాలజీస్ప్రా రంభించిన యూనివర్సిటీ భాగస్వామ్య మోడల్ ని భారతదేశంలోని పలు యూజీసీ అప్రూవ్డ్ యూనివర్సిటీలు అమలు పరుస్తున్నాయి. నైపుణ్య ఆధారిత విద్యకు దేశవ్యాప్తంగా అనుకరించదగినదిగా ఈ మోడల్ స్ఫూర్తిదాయకంగా నిలిచింది.
"విద్యార్థులకు చక్కటి కెరియర్ ఫలితాలు తీసుకువచ్చేలా యూనివర్సిటీలను బలపరచడమే ఈ భాగస్వామ్యం యొక్క లక్ష్యం" అని నెక్స్ట్‌వేవ్ ఎన్ఐఏటి, కో ఫౌండర్ మరియు సీఈవో రాహుల్ అత్తులూరి అన్నారు. "ఒకవైపు యూనివర్సిటీ అకడమిక్ ప్రోగ్రామ్ తమదైన విధంగా కొనసాగిస్తుంది. మరోవైపు విద్యార్థులు ఇండస్ట్రీకి సిద్ధమవ్వడానికి అవసరమైన ప్రతిదీ హ్యాండ్స్-ఆన్ స్కిల్ ట్రైనింగ్, ఇండస్ట్రీ ప్రాక్టీషనర్స్ నుండి సెషన్స్, ఫ్యాకల్టీ ట్రైనింగ్, ఇంటర్న్‌షిప్స్, ప్లేస్మెంట్స్ ఇలా కావలసిన అన్నింటిలో ఎన్ఐఏటి తోడ్పాటునందిస్తుంది." అని తెలిపారు.
ఈ భాగస్వామ్యంలో యూనివర్సిటీల కరికులంని మెరుగుపరచడానికి ఎన్ఐఏటి, ఇన్‌సైట్స్ ఇవ్వడం ఒక కీలకమైన అంశం. ఈ ఇన్‌సైట్స్ ని 3,000కి పైగా కార్పొరేట్ కంపెనీలు, 10,000కి పైగా టెక్ ప్రొఫెషనల్స్ కమ్యూనిటీ, తమ అంతర్గత, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ టీమ్ అనేక మూలాల నుంచి ఎన్ఐఏటి, సేకరిస్తుంది.
అధునాతన టెక్నాలజీలలో ప్రాక్టికల్ స్కిల్స్ పెంపొందేలా ఫ్యాకల్టీకి శిక్షణ ఇవ్వడం కూడా ఎన్ఐఏటి, మోడల్ లో మరో ముఖ్యమైన అంశం. వారికి కూడా ఇండస్ట్రీలో ప్రస్తుతం ఉన్న టెక్నాలజీలపై పట్టు సాధించే విధంగా ప్రాక్టికల్ ట్రైనింగ్, ల్యాబ్స్, హ్యాండ్స్-ఆన్ కోడింగ్ సెషన్స్ తో ఈ శిక్షణ ఉంటుంది.
అలానే ఎన్ఐఏటి, 10,000 టెక్ ప్రొఫెషనల్స్ నెట్వర్క్ ని ఉపయోగించుకుంటూ అందులోని ఎక్స్పర్ట్స్ ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్ లాగా నియమించుకోవచ్చు. ఇలాంటి వారు మెంటర్ చేయడం వలన విద్యార్థులు ఇండస్ట్రీలో వాడే లేటెస్ట్ టూల్స్ అండ్ టెక్నాలజీస్ పై పట్టు సాధిస్తారు..
"ప్రపంచ స్థాయి నిపుణుల్ని తయారవ్వాలంటే డిగ్రీతో పాటు స్కిల్స్, యాప్టిట్యూడ్ అవసరం. ఎన్ఐఏటి, సహకారంతో మా విద్యార్థులు గ్లోబల్ స్టాండర్డ్స్‌కు అనుగుణంగా శిక్షణ పొందుతున్నారు," అని డాక్టర్ రాకేష్ కుమార్ జైన్, వైస్ ఛాన్సలర్, అజీంక్య డి.వై. పాటిల్ యూనివర్సిటీ అన్నారు.
శ్రీ ఫర్హాద్ యనపోయా, ప్రో-ఛాన్సలర్, యనపోయా డీమ్డ్ యూనివర్సిటీ మాట్లాడుతూ "ఇండస్ట్రీకి సంబంధించిన టెక్నికల్ స్కిల్స్ నేర్చుకోవడం ప్రతి విద్యార్థికి అవసరం. ఎన్ఐఏటి సహకారంతో మా డిగ్రీ ప్రోగ్రాం మరింత శక్తివంతంగా మారింది. విద్యార్థులను టెక్నాలజీ రంగంలో చక్కటి ఉద్యోగాలకు సిద్ధం చేస్తుంది." అని అన్నారు.
డాక్టర్ సిహెచ్.వి. పురుషోత్తం రెడ్డి, చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ ఫౌండర్ ఛాన్సలర్ మాట్లాడుతూ "ప్రస్తుత ప్రపంచంలో చక్కటి కెరియర్ కోసం డిగ్రీతోపాటు స్కిల్స్ కూడా అవసరం. మా యూనివర్సిటీ నుంచి డిగ్రీ, నుంచి ఇండస్ట్రీ-రెడీ సర్టిఫికేట్ పొందుతారు. ఈ విధంగా విద్యార్థులలో నైపుణ్యాలు పెంపొందించడానికి ఎంతో కీలకం," అని అన్నారు.

# టాటా ట్రస్ట్స్ బోల్డ్ న్యూ మెన్ స్ట్రువేషన్ క్యాంపెయిన్

**ముంబై, మహారాష్ట్ర:**




చాలా కాలంగా ఉన్న సామాజిక కథనాల నుండి ధైర్యంగా బయటపడేలా, భారతదేశం ఋతుస్రావాన్ని ఎలా అర్థం చేసుకుంటుందో తిరిగి రూపొందించడానికి టాటా ట్రస్ట్స్ ఒక ప్రత్యేకమైన ప్రచారాన్ని ఆవిష్కరించింది. ప్రతి నెలా, భారతదేశంలో దాదాపు 355 మిలియన్ల మంది ఋతుస్రావం అవుతారు. అయినప్పటికీ, ఈ విషయం నిశ్శబ్దం మరియు సిగ్గుతో కప్పబడి ఉంది మరియు అశుద్ధతతో ముడిపడి ఉంది, సామాజిక కళంకాన్ని కలిగిస్తుంది మరియు పీరియడ్లను సంతానోత్పత్తి మరియు వివాహానికి అనుసంధానించే యుగాల నాటి నమ్మకాలతో భారం పడుతుంది. వాస్తవానికి, 71% మంది భారతీయ బాలికలు తమ మొదటి పీరియడ్ను అనుభవించే వరకు ఋతుస్రావం గురించి తెలియదు. తిప్పికొడుతుంది, కుటుంబాలను ఋతుస్రావం నిజంగా ఏమిటో గుర్తించమని ఆహ్వానిస్తుంది: ఆరోగ్యానికి సూచిక.
జార్ఖండ్, ఉత్తరప్రదేశ్ మరియు గుజరాత్లోని గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించిన లోతైన జాతి శాస్త్ర పరిశోధనలో పాతుకుపోయిన ఈ ప్రచారం, ఏడు రాష్ట్రాలలో సామాజిక మరియు ప్రవర్తన మార్పు కమ్యూనికేషన్ కలయికలో ఉంది, సమాజాలు ఋతుస్రావం గురించి అర్థం చేసుకున్న, అనుభూతి చెందే మరియు మాట్లాడే విధానాలను మార్చే కారణాలతో నడిచే ప్రచార చిత్రాలు మరియు అభివృద్ధి జోక్యాల శ్రేణితో. అంతర్దృష్టి యొక్క సార్వత్రికతను దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రచారం బలమైన డిజిటల్ ఉనికిని కూడా కలిగి ఉంది.
వ్యక్తిగత పరిశుభ్రత మరియు ఆరోగ్యకరమైన ఋతు పద్ధతుల విషయాలలో పరిమితులు యొక్క మహిళల జీవిత వాస్తవాలను పరిశోధన అన్వేషించింది. ఇది ఋతుస్రావం చుట్టూ ఉన్న సామాజిక నిబంధనలను కూడా వెల్లడించింది, తల్లుల సంభాషణకు దూరంగా ఉండటం, తమ కుమార్తెలు 'వివాహానికి సిద్ధంగా' ఉన్నట్లు కనిపిస్తారనే భయంతో – అంగన్వాడీ వర్కర్లు కూడా ఈ ఆందోళనను ప్రతిధ్వనించారు. పురుషులు పరిమిత ఋతు అవగాహనను పంచుకున్నారు,
టాటా ట్రస్ట్స్, నీరు, పారిశుధ్యం మరియు పరిశుభ్రత (వాష్) అధిపతి దివ్యాంగ్ వాఘేలా ఇలా వ్యాఖ్యానించారు, "నీరు మరియు ప్రైవేట్ స్థలాలకు నమ్మకమైన ప్రాప్యత లేకపోవడం – స్నానం చేయడం, మార్చడం లేదా ప్యాడ్లను పారవేయడం వంటివి – బాలికలు తమ పీరియడ్లను సురక్షితంగా మరియు గౌరవంగా నిర్వహించడం కష్టతరం చేస్తుంది. మౌలిక సదుపాయాలు మరియు విజ్ఞాన లేకపోవడం ఈ సమస్యను మరింత పెంచుతుంది. ఋతు ఆరోగ్యం మరియు పరిశుభ్రతలో ట్రస్ట్ గొప్ప కృషిపై ఆధారపడి, మరియు కళంకాలు ఎంత లోతుగా పాతుకుపోయాయో పరిగణనలోకి తీసుకుని, మౌలిక సదుపాయాలు, నమ్మక వ్యవస్థలు మరియు వాటిని శాశ్వతం చేసే వాతావరణాల చుట్టూ ఉన్న అడ్డంకులను పరిష్కరించడానికి మేము ప్రయత్నిస్తాము. దీని ద్వారా, బాలికలు పీరియడ్లను ఆరోగ్యంలో సాధారణ భాగంగా చూడవచ్చు, దాచవలసినది కాదు." అన్నారు.

# స్వల్పంగా పెరిగిన టయోటా కిర్లోస్కర్

**బెంగళూరు :**




టయోటా కిర్లోస్కర్ మోటార్ తన అమ్మకాల ఊపును కొనసాగిస్తూ, గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 22% వృద్ధిని నమోదు చేసింది. ఈ నెలలో కంపెనీ 30,864 యూనిట్లను విక్రయించింది, వీటిలో దేశీయ అమ్మకాలు 29,280 యూనిట్లు మరియు ఎగుమతి చేయబడిన 1,584 యూనిట్లు ఉన్నాయి. మే 2024 లో, టయోటా కిర్లోస్కర్ మోటార్ 25,273 యూనిట్లను విక్రయించింది.
2025-%26 ఆర్థిక సంవత్సరంలో మొదటి రెండు నెలల్లో కంపెనీ 27% వృద్ధిని నమోదు చేసింది, 2024-%25 ఆర్థిక సంవత్సరంలో 45,767 యూనిట్లతో పోలిస్తే 58,188 యూనిట్లను విక్రయించింది.
అ సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ వరీందర్ వాధ్వా మాట్లాడుతూ, "మే నెలలో, మేము 22% వృద్ధిని సాధించాము, ఇది మా విలువైన కస్టమర్ల శాశ్వత విశ్వాసం మరియు మద్దతుకు నిదర్శనం, దీనికి మేము చాలా కృతజ్ఞులం. రుతుపవనాల ప్రారంభం మరియు సాధారణం నుండి సాధారణం కంటే ఎక్కువ సీజన్ను సూచిస్తున్న అంచనాలతో, రాబోయే నెలల్లో, ముఖ్యంగా గ్రామీణ మరియు సెమీ-అర్బన్ ప్రాంతాలలో మెరుగైన మార్కెట్ సెంటిమెంట్ గురించి మేము ఆశావాదంగా ఉన్నాము. మా విస్తారమైన ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో మరియు వినూత్న ప్రచారాల మద్దతుతో, ఈ వృద్ధి పథాన్ని కొనసాగించడానికి మేము బాగానే ఉన్నాము. అన్నారు.
మొత్తం మార్కెట్ ట్రెండ్లకు అనుగుణంగా, మా ఎంపివి మరియు ఎస్యువి విభాగాలు ప్రాథమిక వృద్ధి చోదకాలుగా కొనసాగుతున్నాయి – ఇది నమ్మదగిన మరియు బహుముఖ మొబిలిటీ ఎంపికల వైపు కస్టమర్ ప్రాధాన్యతలో స్పష్టమైన మార్పును ప్రతిబింబిస్తుంది. ఏప్రిల్-మే ఆర్థిక సంవత్సరం 2025%-%26లో, ఎంపివి లు మరియు ఎస్యువిల విభాగం ఒక సంయుక్త అమ్మకాలు గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 34% పెరుగుదలను నమోదు చేశాయి, ఈ విభాగాలు అందిస్తున్న బలమైన బ్రాండ్ల నొక్కి చెబుతున్నాయి. ఈ ఊపును బలోపేతం చేస్తూ, ఈ నెలలో టయోటా ఫార్చ్యూనర్ మరియు లెజెండర్ సంచిత స్థాయిని దాటడంతో మేము ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించాము. భారతదేశంలో 3 లక్షల యూనిట్లు అమ్ముడయ్యాయి అన్నారు.

# ప్రతి ఒక్కరూ కొలెస్ట్రాల్ పరీక్షలు చేయించుకోవాల్సిందే



ఐసీఎంఆర్ గణాంకాల ప్రకారం, భారతదేశంలో సుమారు 31 శాతం మంది అధిక కొలెస్ట్రాల్ స్థాయిలతో బాధపడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా2 గుండె సంబంధిత వ్యాధులకు, మరియు మరణాలకు ప్రధాన కారణాల్లో ఒకటిగా అధిక కొలెస్ట్రాల్ నిలుస్తోంది. కొలెస్ట్రాల్ అంటే తప్పనిసరిగా చెడు అనుకోవాల్సిన అవసరం లేదు. ఇది శరీరంలో హార్మోన్ల ఉత్పత్తి, విటమిన్ నిర్మాణం, మరియు జీర్ణక్రియలో కీలకమైన పిత్త ఆమ్లాల తయారీలో సహాయపడుతుంది. ఇది జీవనానికి అవసరమైన ఒక ముఖ్యమైన పదార్థం. అయితే సమస్య ఏమిటంటే "చెడు కొలెస్ట్రాల్"గా పరిగణించే తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపు తప్పినప్పుడు, రక్తనాళాల్లో పేరుకుపోయి, హృదయ సంబంధిత సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది. ఎల్డిఎల్ కొలెస్ట్రాల్ అనేది చాలా సందర్భాల్లో 'సైలెంట్ కిల్లర్' గా పరిగణించబడుతుంది. ఎందుకంటే ఇది శరీరంలో ఎలాంటి ముందస్తు హెచ్చరికలూ ఇవ్వకుండా నెమ్మదిగా ప్రమాదకరంగా మారుతుంది. ఇది కేవలం హృదయానికి మాత్రమే కాకుండా, శరీరంలోని ఇతర అవయవాలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుంది. ఈ సైలెంట్ లక్షణాల కారణంగా, తరచూ చెకప్, స్క్రీనింగ్ చేయించుకోవడం ఎంతో అవసరం. డాక్టర్ పిసిఎస్ కవర్త్, కొత్ ల్యాబ్ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్, కార్డియాలజిస్ట్, కేర్ హాస్పిటల్ బంజారా హిల్స్, హైదరాబాద్, మాట్లాడుతూ, ధమనులు ఇరుకుగా మారడం వల్ల రక్తపోటు పెరుగుతుంది, అవయవాలపై ఒత్తిడి పడుతుంది, హార్మోన్లలో సమతుల్యత తప్పుతుం ఇవన్నీ చాలాసార్లు సంవత్సరాలుగా ఎలాంటి లక్షణాలు లేకుండా దాగివుంటాయి. ఇప్పటికీ చాలామంది 'అధిక కొలెస్ట్రాల్ అనేది వయసైనవారికే వస్తుంది' అనే అపోహలో ఉన్నారు. కాని ఇది సరికాదు. నేటి జీవనశైలి కారణంగా, 18 ఏళ్ల వయస్సు నుంచే లిపిడ్ ప్రొఫైల్ స్క్రీనింగ్ చేయించుకోవాలని నిపుణులు సిఫారసు చేస్తున్నారు. మీరు లక్ష్య స్థాయిలను తెలుసుకున్న తర్వాత, నిపుణుల సలహాల మేరకు మందులకు అనుగుణంగా నియంత్రణ తప్పకుండా పాటించడం మరియు మందులను చికిత్స పొందడం సూచించిన మందులకు కట్టుబడి ఉండటం చాలా ముఖ్యం. తీవ్రమైన సందర్భాల్లో, సాధారణ మందులతో కంట్రోల్ కాకపోతే ఇన్క్లిసిరాన్ వంటి ఆధునిక చికిత్సా పద్ధతులను వైద్యులు సూచించవచ్చు," అని ఆయన తెలిపారు.

## గోద్రేజ్ జెర్సీ 'బాటమ్స్ అప్... ఇండియా సేస్ చీర్స్ టు మిల్క్!'

**హైదరాబాద్ :**




ప్రపంచ పాల దినోత్సవం సందర్భంగా, గోద్రేజ్ జెర్సీ భారతీయ వినియోగదారుల ప్రాధాన్యతలను "బాటమ్స్ అప్ ఇండియా సేస్ చీర్స్ టు మిల్క్" అనే నివేదిక విడుదల చేసింది. ప్రతి ముగ్గురు భారతీయులలో ఒకరు పాలను పానీయంగా వినియోగిస్తుండగా, హైదరాబాద్కు చెందిన వినియోగదారుల్లో 28 శాతం మంది పాలను పానీయంగా ఇష్టపడుతున్నారని అధ్యయనం వెల్లడిస్తుంది.
దీనితో పాటుగా, 53% మంది వినియోగదారులు ఇంట్లో ఫ్లేవర్డ్ పాలు తాగడానికి లేదా తాము తాగే పాలకు అదనపు రుచిని జోడించడానికి ఇష్టపడుతున్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు పోషకమైన రిఫ్రెష్మెంట్ డ్రింక్ ఇవ్వడానికి అనుకూలమైన మరియు ఆనందించే మార్గంగా ఫ్లేవర్డ్ పాలను ఎక్కువగా ఎంచుకుంటున్నారు, 47% మంది పగటిపూట దీనిని అందిస్తుంటే, 40% మంది ఆటలు ఆడే సమయంలో రిఫ్రెష్ ఎంపికగా దీనిని ఉపయోగిస్తున్నారు.
ఈ అధ్యయనం పై గోద్రేజ్ జెర్సీ సీఈఓ భూపేంద్ర సూరి మాట్లాడుతూ, "గోద్రేజ్ జెర్సీ వద్ద , వినియోగదారుల ప్రాధాన్యత లకు తగినట్లుగా ఉత్పత్తులను అందజేయడానికి మేము కట్టుబడి ఉన్నాము. రుచి, తాజదనం మరియు పోషకాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, కొత్త తరానికి పాలు అంటే ఏమిటో బ్రాండ్ పునర్నిర్వచిస్తోంది. గోద్రేజ్ జెర్సీ బాదం మిల్క్ కేవలం రుచి పరంగా మాత్రమే కాదు, ఇది ఆరోగ్యకరమైన, పోషకాహార ఎంపిక, ఇది ప్రపంచ పాల దినోత్సవం నాడు మాత్రమే కాకుండా ప్రతిరోజూ పాలను ఇష్టపడే పానీయంగా చేస్తుంది" అని అన్నారు.
"భారతదేశం మరింత బుద్ధిపూర్వక వినియోగాన్ని స్వీకరించడంతో, పాలు చుట్టూ ఉన్న కథనం అభివృద్ధి చెందుతోంది. ఇది ఇకపై కేవలం సంప్రదాయం మాత్రమే కాదు , ఇది ఆధునిక జీవనశైలికి అనుగుణంగా ఉండే అవిష్కరణ ! . ఈ మార్పుకు గోద్రేజ్ జెర్సీ నాయకత్వం వహిస్తోంది, వారసత్వాన్ని తాజా ఆలోచనతో మిళితం చేసి పాలను రోజువారీ పోషకాహారంలో ఒక విలువైన భాగంగా చేస్తుంది " అని ఆయన అన్నారు.
'బాటమ్స్ అప్ ఇండియా సేస్ చీర్స్ టు మిల్క్!' అనే శీర్షికతో జరిగిన ఈ సర్వే ఢిల్లీ, ముంబై, హైదరాబాద్ మరియు చెన్నై వంటి ప్రధాన నగరాల నుండి పాల ఉత్పత్తుల ప్రాధాన్యతలు, నాణ్యత అంచనాల పై దృష్టి సారించి పరిజ్ఞానం సేకరించింది.
భవిష్యత్ వృద్ధికి ఇంధనంగా నిలిచేందుకు డెయిరీ రంగం అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల డిమాండ్లకు అనుగుణంగా మారాల్సిన అవసరాన్ని, ఆవిష్కరణలను నాణ్యతతో మిళితం చేయాల్సిన అవసరాన్ని ఈ పరిశోధనలు నొక్కి చెబుతున్నాయి.
ఈ సర్వేను యు గోవ్ రూపొందించింది మరియు నిర్వహించింది. గోద్రేజ్ గ్రూప్ యొక్క వైవిధ్యభరితమైన ఆహార మరియు వ్యవసాయ-వ్యాపార సమ్మేళనం అయిన గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ అనుబంధ సంస్థ అయిన క్రీమ్‌లైన్ డైరీ ప్రొడక్ట్స్ లిమిటెడ్, గోద్రేజ్ జెర్సీ బ్రాండ్ పేరుతో ఉత్పత్తులను విక్రయిస్తుంది

# అక్రమ జూదం ప్లాట్‌ఫారమ్ ల ప్రభావం

**న్యూఢిల్లీ :**



భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న అక్రమ బెట్టింగ్ మరియు జూదం ప్లాట్‌ఫామ్ మార్కెట్ మైనర్లు మరియు యువకుల వంటి దుర్బల సమూహాలకు గణనీయమైన ముప్పును కలిగిస్తుందని వినియోగదారుల సార్వభౌమాధికారంపై దృష్టి సారించిన పబ్లిక్ పాలసీ థింక్ ట్యాంక్ కట్స్ ఇంటర్నేషనల్ నివేదిక తెలిపింది. ఈ అక్రమ ప్లాట్‌ఫారమ్లలో వార్షిక డిపాజిట్లు యుఎస్‌డి 100 బిలియన్లకు దగ్గరగా ఉన్నాయని నివేదిక అంచనా వేసింది. అక్రమ ఆన్లైన్ జూదం వినియోగదారుల రక్షణ, ఆర్థిక సమగ్రత మరియు జాతీయ భద్రతకు తీవ్రమైన ఆందోళనలను కలిగిస్తోందని చూపించడానికి సమస్య యొక్క వివిధ కోణాలను నివేదిక విశ్లేషిస్తుంది.
ఈ సమస్య ఎంతవరకు ఉందో నివేదిక విశ్లేషణ ద్వారా తెలుసుకోవచ్చు – వారి 40 మిర్రర్ సైట్లలో టాప్ 15 అక్రమ జూదం ప్లాట్‌ఫామ్లకు ఏప్రిల్ 2024 మరియు మార్చి 2025 మధ్య 5.4 బిలియన్లకు పైగా సందర్శనలు జరిగాయి.
కట్స్ వ్యవస్థాపకుడు మరియు సెక్రటరీ జనరల్ ప్రదీప్ మెహతా నివేదిక విడుదల సందర్భంగా మాట్లాడుతూ, "చట్టవిరుద్ధమైన జూదం ఆపరేటర్లు భారతదేశ ప్రకటనలు మరియు చెల్లింపు మౌలిక సదుపాయాలను క్రమపద్ధతిలో దోపిడీ చేస్తున్నారు, దేశం వెలుపల నుండి కోట్లాది రూపాయలను దోచుకుంటున్నారు. ఇది ఒక పెద్ద జాతీయ భద్రతా ముప్పును కలిగిస్తుంది మరియు భారతీయ వినియోగదారులను కూడా తీవ్రమైన నష్టానికి గురి చేస్తుంది."
"ప్రపంచవ్యాప్తంగా అనేక అధికార పరిధులు అక్రమ జూదంపై కఠినమైన జరిమానాలను ప్రవేశపెడుతున్నప్పటికీ మరియు ప్రధాన టెక్ ప్లాట్‌ఫామ్లతో అమలు భాగస్వామ్యాలను నిర్మిస్తున్నప్పటికీ, భారతదేశంలో ప్రాథమిక రక్షణలు లేకపోవడం ఆందోళనకరమైన వాస్తవం" అని ఈ నివేదిక యొక్క విధాన అంతర అంచనా వెల్లడిస్తుంది. అత్యవసర నియంత్రణ చర్యలు లేకుండా, ఈ ప్లాట్‌ఫామ్లు అనుమానించని మరియు దుర్బలమైన వినియోగదారులను లక్ష్యంగా చేసుకుంటూనే ఉంటాయి. భారతీయ వినియోగదారులను రక్షించడానికి మరియు మన డిజిటల్ పర్యావరణ వ్యవస్థ సమగ్రతను పునరుద్ధరించడానికి మనం వేగంగా చర్య తీసుకోవాలి" అని మెహతా జోడించారు.

## కమ్మిన్స్ ఇండియా లిమిటెడ్ ఆర్థిక ఫలితాలు

**పూణే :**




కమ్మిన్స్ ఇండియా లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డు, సమావేశంలో, మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలను సమీక్షించి ఆమోదించింది.
కమ్మిన్స్ ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్వేతా ఆర్య మాట్లాడుతూ కమ్మిన్స్ ఇండియా లిమిటెడ్ తన లాభాల మార్జిన్లను కొనసాగిస్తూనే ₹ 10,000 కోట్ల వార్షిక ఆదాయం మైలురాయిని దాటిందని ప్రకటించడానికి నేను సంతోషంగా ఉన్నాను. కీలక మార్కెట్లలో వృద్ధిని ప్రేరేపించడానికి వాణిజ్య భాగస్వాములతో సహకరించడంలో మా నిరంతర ప్రయత్నాల ద్వారా ఎగుమతి డిమాండ్లో పాక్షిక పునరుద్ధరణ కూడా కనిపించింది. ఈ సానుకూల ధోరణి కొనసాగుతుందని మేము ఆశిస్తున్నాము. అన్నారు.

## స్టోన్‌క్రాఫ్ట్ గ్రూప్ - వుడ్స్ షంషాబాద్ ఫేజ్ ప్రారంభం



**హైదరాబాద్ :** సమగ్ర బయోఫిలిక్ రియల్ ఎస్టేట్ రంగంలో అగ్రగామిగా నిలిచిన స్టోన్‌క్రాఫ్ట్ గ్రూప్, స్థిరమైన నగర జీవనశైలికి రూపకల్పన చేసే అంశాల పరిధిలో ముందంజలో ఉంది. ఈ రోజు వుడ్స్ షంషాబాద్ ఫేజ్- ప్రారంభించిందని గర్వంతో ప్రకటిస్తుంది. స్టోన్‌క్రాఫ్ట్ గ్రూప్ వ్యవస్థాపకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ కీర్తి చిలుకూరి మాట్లాడుతూ,
"వుడ్స్ షంషాబాద్ ఫేజ్- మన సమిష్టి లక్ష్యాలకు కొనసాగింపుగా, ప్రొఫెషనల్, స్థిరమైన, సముదాయ జీవన మార్గాన్ని కొనసాగిస్తున్న ఒక మైలురాయి. లక్షకు పైగా చెట్లు నాటిన ఈ అభివృద్ధి మన పర్యావరణ స్థిరత్వ వాగ్దానానికి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తుంది. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఈ విశేషమైన ప్రారంభం ప్రతి నివాసితుడికి ఆరోగ్యకరమైన, కాలుష్య రహిత జీవనశైలిని అందిస్తుంది. ప్రకృతి భాగమై ప్రతి ప్రాజెక్ట్ ఉండాలన్న మా నమ్మకానికి ఇది చిహ్నం. అని అన్నారు.



# అగ్రరాజ్యంపై భారత్ ప్రతిసుంకాలు

● నోటీసులకు స్పందించని అమెరికా ● రాయితీలకు కోత విధించే యోచనలో భారత్

న్యూఢిల్లీ : అమెరికా కు చెందిన కొన్ని రకాల వస్తువులపై ప్రతీకార సుంకాలు విధించనున్నామన్న విషయాన్ని భారత్ ఇటీవల ప్రపంచ వ్యాణిజ్యసంస్థ కు వెల్లడించింది. ముఖ్యంగా భారత స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా ఈ నిర్ణయం తీసుకొన్నట్లు ప్రపంచ వాణిజ్యసంస్థ ద్వారా అమెరికాకు నోటీసులు ఇప్పించింది. కాగా ఆ నోటీసులను అగ్రరాజ్యం తిరస్కరించింది. బహుపాక్షిక వాణిజ్య నియమాలకు అనుగుణంగా లేదని నిర్వహించబోమని ట్రంప్ యంత్రాంగంలోని అధికారులు వెల్లడించారు. దీంతో దామాషా ప్రకారం అమెరికా దిగుమతులకు ఇస్తున్న రాయితీలను తొలగించాలని భారత్ భావిస్తోంది. అమెరికా నుంచి వచ్చే లోహాలపై అధిక సుంకాలు విధించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలపై భారీఎత్తున టారిఫ్లు విధించారు. భారత్ నుంచి దిగుమతి చేసుకుంటున్న ఉక్కు, పేర్కొంది. ఉక్కు, అల్యూమినియంపై తమ సుంకాలు భారత్ పేర్కొన్నట్లుగా 'భద్రతా చర్యలు' కాదని, జాతీయ భద్రతా పరిగణనలపై ఆధారపడి ఉన్నాయని తెలిపింది. ఈ విషయంపై న్యూఢిల్లీతో ఎటువంటి చర్చలు అల్యూమినియంలపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు తొలుత ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ఈ సుంకాలను జూన్ 4 నుంచి 50 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు. దీనివల్ల 7.6 బిలియన్ డాలర్ల విలువైన భారత్ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడనుంది. దీంతో అగ్రరాజ్యం రక్షణాత్మక వైఖరిని అవలంభిస్తోందని తప్పుబడుతూ భారత్ ప్రపంచ వ్యాణిజ్యసంస్థను ఆశ్రయించింది. సరికొత్త వాణిజ్య ఒప్పందానికి న్యూఢిల్లీ – వాషింగ్టన్ అత్యంత సమీపంలోకి వచ్చినట్లు వార్తలొస్తున్న వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. అమెరికాకు వాణిజ్యలోటును తగ్గించేందుకు భారత్ చాలా రాయితీలను ఈ డీల్ ద్వారా ఆఫర్ చేసినట్లు ప్రచారం జరిగింది. కాగా ప్రస్తుతం అగ్రరాజ్యం అనుసరిస్తున్న చర్యలతో ఆ రాయితీలకు కోతలు విధించే అవకాశం ఉంది.



## ఆశలు, ఆకాంక్షలే కాదు
# సవాళ్లు కూడా ఒకటే

● ప్రజల అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాం ● భౌగోళికంగా వేరైనా ఒకేతరహా ప్రజాస్వామ్యం
● ఖనిజాలు, ఇంధనం, వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, రక్షణ, రైల్వేలతో పరస్పర సహకారం ● అంతరిక్షంతో పాటు సమగ్ర ఆర్థిక భాగస్వామ్యం తో కొత్త కొత్త అవకాశాలు ● లాటిన్ అమెరికా దేశాలతో మనం కలసి పనిచేయవచ్చు
● భారత ప్రధాని నరేంద్రమోడీతో పరాగ్వే అధ్యక్షుడు భేటీ ● సీనియర్ మంత్రులు ప్రతినిధి వర్గంతో ప్రత్యేక సమావేశం

న్యూఢిల్లీః మీతో పాటు మీ ప్రతినిధి వర్గానికి మేం చాలా స్నేహపూర్వకమైన స్వాగతాన్ని పలుకుతున్నా అన్నారు భారత ప్రధాని నరేంద్రమోడీ. పరాగ్వే అధ్యక్షుడు భారత్ను సందర్శించిన సందర్భంగా ప్రధాని ఆయనతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. దిక్షిణ అమెరికాలో పరాగ్వే ఒక ముఖ్య భాగస్వామ్య దేశంగా ఉంది. భౌగోళికంగా చూస్తే మన దేశాలు వేరు కావచ్చు, కానీ మనం ఒకే తరహా ప్రజాస్వామిక విలువలను పంచుకొంటున్నాం. అంతేకాక మన దేశాల ప్రజల అభ్యున్నతి పట్ల కూడా మనం శ్రద్ధ తీసుకొంటున్నామన్నారు ప్రధాని.

మీ పర్యటన నిజంగానే చరిత్రాత్మకం ఇది రెండో సారి. కాటం విశేషం. సీనియర్ మంత్రులతో పాటు ఒక బలమైన ప్రతినిధి వర్గంతో కలసి మీరు ఇక్కడకు వచ్చినందుకు నేను సంతోషిస్తున్నా. మీరు ఒక్క ఢిల్లీలోనే కాకుండా ముంబయిలోనూ పర్యటిస్తున్నారు. ఇది రెండు దేశాల మధ్య పటిష్ఠ సంబంధాలను నిర్మించుకోవాలనే మీ నిబద్ధతను చాటి చెబుతోంది. కలసి పనిచేయడం ద్వారా, మనం ఉమ్మడి వృద్ధితో పాటు సమృద్ధిని సాధించుకోవడం కోసం బాట వేయగలమని నేను నమ్ముతున్నాఅని అన్నారు.

డిజిటల్ సాంకేతికత, కీలక ఖనిజాలు, ఇంధనం, వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, రక్షణ, రైల్వేలు, అంతరిక్షంతో పాటు సమగ్ర ఆర్థిక భాగస్వామ్యం.. ఈ తరహా రంగాల్లో సహకారానికి కొత్త కొత్త అవకాశాలు ఉన్నాయని మనం భావిస్తున్నాం. ఎంఈఆర్ సీఓఎస్ యూఆర్ తో మనం ఒక ప్రాధాన్యపూర్వక వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నాం. దానిని మరింత విస్తరించడానికి మనం కలసి పనిచేసే వీలు ఉంది. అని వివరించారు ప్రధాని మోడీ. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడడంలో భారత్, పరాగ్వేలు ఏకతాటి మీద నిలిచాయి. సైబర్ నేరాలు, వ్యవస్థీకృత నేరాలతో పాటు మత్తుమందులను అక్రమంగా తరలించడం వంటి ఉమ్మడి సవాళ్లకు ఎదురొడ్డి పోరాడడంలో సహకరించుకోవడానికి ఎన్నో సంభావ్యతలు ఉన్నాయి.

గ్లోబల్ సౌత్ (అభివృద్ధి చెందుతున్న దేశాల్లో) విడదీయలేని అంతర్భాగాలుగా భారత్, పరాగ్వేలు ఉన్నాయి. మన ఆశలు, ఆకాంక్షలే కాకుండా సవాళ్లు కూడా ఒకటే. మరి ఈ కారణంగానే మనం ఈ సవాళ్లతో దీటుగా వ్యవహరించడానికి పరస్పర అనుభవాల నుంచి పాఠాలను నేర్చుకోగలుగుతాం. కోవిడ్ మహమ్మారి కాలంలో ఇండియా తన టీకా మందులను పంచుకోవడం ద్వారా పరాగ్వేకు మద్దతును అందించగలిగినందుకు మేం సంతోషిస్తున్నాం. మాకున్న మరిన్ని సామర్థ్యాలను పంచుకొంటూ ఇదే సహకార స్ఫూర్తిని ఇక ముందూ కొనసాగించాలని మేం భావిస్తున్నాం. అన్నారు.

మీ పర్యటన మన సంబంధాల్లో సన్నిహిత సంబంధాలతో పాటుగా నమ్మకం, వాణిజ్యం అనే స్తంభాలకు కొత్త బలాన్ని జోడించగలదని నేను విశ్వసిస్తున్నా. ఇది భారత్ లాటిన్ అమెరికా సంబంధాలకు కూడా సరికొత్త పార్శ్వాలను జత చేయగలుగుతుందన్నారు ప్రధాని.

కిందటి ఏడాదిలో గయానాలో క్యారికామ్ శిఖరాగ్ర సదస్సుకు నేను హాజరయ్యా. మనం అనేక విషయాల్లో సహకారాన్ని పెంచుకోవడం గురించి చర్చించాం. ఈ రంగాలన్నింటిలో పరాగ్వేతో పాటు లాటిన్ అమెరికా దేశాలతో మనం కలసి పనిచేయవచ్చని నేను అనుకుంటున్నాఅని అన్నారు ప్రధాని.

## 100 శాతం 2 వేల నోట్లు
# వెనక్కి రాలేదు

● ఇంకా ప్రజల వద్ద ఉన్న నోట్లు రూ.6,181 కోట్ల పైమాటే
● ఎంపిక చేసిన పోస్టాఫీసుల్లో తక్షణం మార్చుకోవచ్చు
● ప్రకటన విడుదల చేసిన ఆర్బీఐ



న్యూఢిల్లీ : దేశంలో గడచిన కొన్ని సంవత్సరాలుగా చలామణిలో ఉన్న రూ.2 వేల నోట్లు దశలవారీగా మార్కెట్ నుంచి తొలగించబడుతున్నాయి. ఇప్పటికే ఎక్కువ శాతం నోట్లను ప్రజలు బ్యాంకుల ద్వారా తిరిగి ఇచ్చారు. అయితే తాజాగా ఈ ప్రక్రియకు సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) కీలక ప్రకటన చేసింది. ఆర్బీఐ తెలిపిన వివరాల ప్రకారం, ఇప్పటి వరకు తిరిగి వచ్చిన రూ.2 వేల నోట్ల పరిమాణం 98.26 శాతానికి చేరింది. ఇది మొత్తం విడుదల చేసిన నోట్లలో మెజారిటీ భాగం కావడం గమనార్హం. అయితే ఇంకా దేశవ్యాప్తంగా ప్రజల వద్ద సుమారు రూ.6,181 కోట్ల విలువైన రూ.2 వేల నోట్లు మిగిలినట్టు ఆర్బీఐ గుర్తించింది. ఈ నోట్లను మార్చుకోవడానికి ప్రజలు ఎంపిక చేసిన పోస్టాఫీసులు లేదా ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాలను సంప్రదించవచ్చని ఆర్బీఐ వెల్లడించింది. ఇంకా తమ వద్ద ఈ నోట్లు ఉన్నవారు వీలైనంత త్వరగా వాటిని సరైన మార్గంలో మార్చుకోవాలని సూచించింది. నగదు పరిమితిని నియంత్రించేందుకు, నల్లధనం నిలుపుదల, క్లీన్స్ నోట్ల పాలసీ అమలు వంటి కారణాలతో 2023లో రూ.2 వేల నోట్లు మార్కెట్ నుంచి ఉపసంహరించుకునేందుకు నిర్ణయం తీసుకుంది. అప్పటి నుంచి ఇవి చెలామణిలో ఉండకుండానే క్రమంగా బ్యాంకులు తిరిగి స్వీకరిస్తున్నాయి. ఆర్బీఐ ఈ ప్రక్రియపై స్పష్టతనిచ్చిన సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంకా తమ వద్ద ఉన్న రూ.2 వేల నోట్లను ఆలస్యం చేయకుండా మార్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.



ఇటలీలోని సిసిలీ తూర్పు తీరంలో ఉన్న ప్రసిద్ధ మౌంట్ ఎట్నా అగ్నిపర్వతం మళ్లీ భారీగా పేలింది. అగ్నిపర్వతం ఒక్కసారిగా బద్దలవడంతో, పెద్ద మొత్తంలో బూడిద

# పేలిన మౌంట్ ఎట్నా అగ్నిపర్వతం

● ఇటలీలోని సిసిలీ తూర్పు తీరంలో భీభత్సం ● భయంతో పరుగు తీసిన పర్యాటకులు ● సోషల్ మీడియాలో వైరల్ గా మారినవీడియోలు ●సమీప పట్టణాలపై బూడిద ప్రభావం

మేఘాలు ఆకాశంలో ఏర్పడ్డాయి. పేలిన అగ్ని పర్వతం అగ్నిని, బూడిదను పొగలను వెదజల్లుతూ సమీప ప్రాంతాలను కమ్మేసింది. ఈ ఘటన జరిగిన సమయంలో పర్వతం వద్ద ఉన్న పర్యాటకులు భయంతో పరుగులు పెట్టారు. పక్కనుంచి బూడిద మేఘం విరుచుకుపడుతుండగా తమ ప్రాణాల కోసం పరుగులు తీస్తున్న వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కొందరు భయంతో పారిపోతుండగా, మరికొందరు శాస్త్రజ్ఞులు మాత్రం ఆకాశాన్ని చీల్చే బూడిద మేఘాలను ఫోటోలు, వీడియోలు తీసేందుకు ప్రయత్నించారు.

అగ్నిపర్వతం బద్దలివ్వడంతో ఏర్పడిన బూడిద మేఘం సమీప పట్టణాలు, గ్రామాలపై విస్తరించింది. రోడ్లు, ఇళ్ళ పైకప్పులు బూడిదతో కమ్ముకుపోయాయి. ప్రజలకు మాస్కులు ధరించమని అధికారులు సూచించగా.. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. వోల్కానిక్ యాష్ అడ్వైజరీ సెంటర్ టూలూస్ మొదట్లో రెడ్ అలర్ట్ జారీ చేసినా, ప్రస్తుతం దాన్ని ఆరెంజ్ హెచ్చరికగా తగ్గించింది. మౌంట్ ఎట్నా 3,300 మీటర్ల ఎత్తులో ఉండే యూరోప్ లో అత్యంత చురుకైన అగ్నిపర్వతాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ఇటలీ జియోఫిజిక్స్ అండ్ వోల్కనాలజీ సంస్థ వెల్లడించిన సమాచారం ప్రకారం గత కొన్ని గంటలుగా మౌంట్ ఎట్నా వరుసగా బూడిద వెదజల్లుతున్నట్లు తెలిపింది.

ఇదే తరహాలో బూడిద, వాయువులు ఇంకా ఎగసిపడతాయనే భయం ఉంది. మౌంట్ ఎట్నా గత ఐదేళ్లుగా చురుకుగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. బూడిద దట్టంగా ఉండటంతో ప్రజలకు ఆరోగ్య ప్రమాదం ఏర్పడే అవకాశముండటంతో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు.

# 8న మహా అనంత కుంభాభిషేకం

● 270 ఏళ్ల తర్వాత పద్మనాభస్వామి ఆలయంలో అతి పెద్ద కార్యక్రమం
● ఆలయం పునర్నిర్మాణ పనులు పూర్తయిన నేపథ్యం



తిరువనంతపురం : ఘన చరిత్ర కలిగిన కేరళలోని పద్మనాభస్వామి ఆలయంలో 270 ఏళ్ల తర్వాత కీలక ఘట్టం జరగబోతోంది. జూన్ 8న ఆలయంలో మహా కుంభాభిషేకం నిర్వహించనున్నారు. ఆలయం పునర్నిర్మాణ పనులు పూర్తయిన నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆలయ నిర్వాహకులు నిర్ణయించారు. ఆలయంలోని ఆధ్యాత్మిక శక్తిని బలోపేతం చేయడంతో పాటు మందిరం పవిత్రతను పరిరక్షించాలనే లక్ష్యంతో మహా కుంభాభిషేకాన్ని తలపెట్టామని ఆలయం అధికార వర్గాలు వెల్లడించాయి.

నాలుగు కలశాలకు ప్రతిష్ఠాపన పూజలు రాష్ట్ర రాజధాని తిరువనంతపురంలో ఉన్న పద్మనాభస్వామి ఆలయం గర్భగుడిపై మూడు కలశాలు, ఒట్టక్కల్ మండపంపై ఒక కలశాన్ని ఏర్పాటు చేశారు. వీటికి జూన్ 8న ప్రతిష్ఠాపన పూజలు నిర్వహించనున్నారు. ఆ రోజునే ఆలయంలో సరికొత్త విశ్వక్ సేన విగ్రహాన్ని ఏర్పాటుచేస్తారు. ఈ ఆలయం ప్రధాన ప్రాంగణంలోనే ఉన్న తిరువంబాడి శ్రీ కృష్ణ మందిరంలో అష్టబంధన కలశాన్ని ప్రతిష్ఠించనున్నారు. ఈ వివరాలను పద్మనాభస్వామి ఆలయ మేనేజర్ బి.శ్రీకుమార్ వెల్లడించారు. జూన్ 8న ఆలయం కాంప్లెక్స్లోనే మహా కుంభాభిషేక పూజలు జరుగుతాయని, రాబోయే కొన్ని దశాబ్దాల్లోనూ ఆలయంలో ఈ తరహా ప్రత్యేక పూజలు జరిగే అవకాశం లేదన్నారు. ఆలయం పునర్నిర్మాణ పనుల్లో సుప్రీంకోర్టు 2017లో నియమించిన నిపుణుల కమిటీ మార్గదర్శకాలకు అనుగుణంగానే పద్మనాభస్వామి ఆలయం పునర్నిర్మాణ పనులు జరిగాయని బి.శ్రీకుమార్ తెలిపారు. 2017లో కమిటీ సిఫార్సులు చేసిన వెంటనే ఈ పనులు మొదలైనప్పటికీ, కరోనా కాలంలో అవి ఆగిపోయాయని చెప్పారు. తదుపరిగా 2021 నుంచి పలు విడతల్లో ఆలయం పునర్నిర్మాణ పనులను పూర్తి చేశారని ఆయన వెల్లడించారు. "పద్మనాభస్వామి ఆలయంలో ఇంత పెద్దఎత్తున పునర్నిర్మాణ పనులు జరగడం, వాటికి సంబంధించిన పూజలు ఏకకాలంలో జరగనుండటం చాలా శతాబ్దాల తర్వాత ఇదే తొలిసారి. ఈ విశేష పూజల్లో పాల్గొనడానికి పద్మనాభస్వామి భక్తులకు గొప్ప అవకాశం" అని ఆలయ మేనేజర్ బి.శ్రీకుమార్ పేర్కొన్నారు. అనంత పద్మనాభ స్వామి ఆలయ విశిష్టత శ్రీ మహా విష్ణువు 108 దివ్య దేశాల్లో అత్యంత ముఖ్యమైన క్షేత్రం తిరువనంతపురంలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయం. పాలకడలిలో శేషపాన్పుపై పవళించిన ఆ మూర్తి స్వరూపాన్ని ఇక్కడ దర్శించవచ్చు.

# రైతులకు డిజిటల్ ఐడీలు

**61 మిలియన్ మందికి ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయం**



న్యూఢిల్లీ : భారతీయ రైతులు వ్యవసాయానికి పెద్ద పీట వేస్తుంటారు. ఇక రైతుల ఉత్సాహానికి ప్రభుత్వాలు కూడా సహాయ సహకారాలు అందిస్తుంటాయి. కేంద్రం పెట్టుబడి సాయం అందిస్తుంటే.. కొన్ని రాష్ట్రాలు ఉచిత విద్యుత్తో పాటు పెట్టుబడి సాయాలు అందిస్తుంటాయి.

అయితే కేంద్ర ప్రభుత్వం సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. దేశంలో కర్షకులకు ఆధార్ కార్డు తరహాలో డిజిటల్ ఐడీ కార్డులను జారీ చేసింది. దాదాపు దేశంలో 14 రాష్ట్రాల్లో ఇప్పటి వరకు 6.1 కోట్లకు పైగా రైతులకు ఈ డిజిటల్ ఐడీలను జారీ చేసింది. ఇందులో రైతుల భూ రికార్డులకు అనుసంధానించబడి ఉంటాయి. డిజిటల్ అగ్రికల్చర్ మిషన్లో భాగంగా అగ్రి స్టాక్ కింద ఈ డిజిటల్ ఐడీలు ఇస్తున్నారు. భూమి రికార్డులు, పశువుల యాజమాన్యం, నాటిన పంటలు, పొందిన ప్రయోజనాలతో సహా వివిధ రైతు సంబంధిత డేటాకు ఇవి అనుసంధానించబడి ఉంటాయి. ఈ కార్డు క్రెడిట్, పంట బీమా, పీఎం కిసాన్ చెల్లింపులను వేగవంతం చేయడానికి సహాయపడనుంది.

ప్రస్తుతం 14 రాష్ట్రాల్లో 6.1 కోట్ల మందికి డిజిటల్ ఐడీలను భూమి రికార్డులతో అనుసంధించినట్లు ఓ సీనియర్ అధికారి తెలిపారు. 2027 నాటికి 110 మిలియన్ల రైతులను లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. భూమి రికార్డులు, పంటల వివరాలతో ఇది అనుసంధానించబడుతుందని చెప్పారు. ఈ కార్డుతో క్రెడిట్, పంట బీమా, పీఎం కిసాన్ చెల్లింపులను వేగవంతం చేయడానికి సహాయపడనుందని పేర్కొన్నారు. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ కార్యక్రమం జరుగుతోందని వెల్లడించారు.

ఉత్తరప్రదేశ్ (13 మిలియన్లు), మహారాష్ట్ర (9.9 మిలియన్లు), మధ్యప్రదేశ్ (8.3 మిలియన్లు), ఆంధ్రప్రదేశ్ (4.5 మిలియన్లు), గుజరాత్ (4.4 మిలియన్లు), రాజస్థాన్ (7.5 మిలియన్లు), తమిళనాడు (3 మిలియన్లు) రాష్ట్రాల్లో డిజిటల్ కార్డులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇక అస్సాం, బీహార్, ఛత్తీస్గఢ్, ఒడిశా, కేరళ, తెలంగాణ, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఐడీలను అందించడంలో పురోగతి సాధించాయని తెలిపారు.

# ఉక్రెయిన్ ఆపరేషన్ స్పైడర్స్ వెబ్

● రష్యా ఇంటెలిజెన్స్ కార్యాలయం పక్కనే గూఢచారుల మకాం ● రష్యా వ్యూహాత్మక బాంబర్ల దళంపై అనూహ్యదాడి



మాస్కోః రష్యా నట్టింట ఉక్రెయిన్ గూఢచారులు కమాండ్ సెంటర్ ఏర్పాటు చేసుకొని.. 41 బాంబర్ విమానాలను పేల్చేశారు. కీవ్ నిర్వహించిన ఈ షాకింగ్ ఆపరేషన్ వివరాలు మెల్లగా బయటకు వస్తున్నాయి. దీనిని సమన్వయం చేసుకోవడానికి ఏకంగా రష్యా ఇంటెలిజెన్స్ సంస్థ ఎఫ్ఎస్బీ కార్యాలయం పక్కనే కోఆర్డినేషన్ సెంటర్ను నిర్వహించింది. ఈ విషయాన్ని స్వయంగా ఉక్రెయిన్ అధ్యక్షుడే వెల్లడించారు.

సోవియట్ నుంచి విడిపోయాక ది బుడాపెస్ట్ మెమొరాండం కింద తన వద్ద ఉన్న ఉక్రెయిన్ తన వద్ద ఉన్న 2,000 అణు వార్ హెడ్లు, 176 ఖండాంతర క్షిపణులు, డజన్ల కొద్దీ స్ట్రాటజిక్ బాంబర్లను 1996 జూన్ 1 నాటికి రష్యాకు బదిలీ చేసింది. దీనికి ప్రతిగా మాస్కో ఎప్పుడూ కీవ్పై దాడి చేయకూడదన్నది ఒప్పందం. కానీ, దీనికి భిన్నంగా ఇప్పుడు రష్యా దాడి చేసింది. ఈ అగ్రిమెంట్కు 29 ఏళ్లు నిండిన రోజే రష్యా భూభాగం ఉక్రెయిన్ దాడి చేసింది. ఈ దాడిలో మొత్తం రష్యాకు చెందిన వ్యూహాత్మక బాంబర్లలో 34శాతం ధ్వంసమైనట్లు కీవ్ చేబుతోంది. ఈ దాడిని రష్యా 'పెరల్ హార్బర్ ' ఘటనగా పశ్చిమ దేశాల పత్రికలు అభివర్ణిస్తున్నాయి.

ఆపరేషన్ స్పైడర్ వెబ్కోసం ఉక్రెయిన్ 117 ఫస్టపర్సన్ వ్యూ ఆత్మాహుతి డ్రోన్లను తొలుత రష్యాలోకి స్మగ్లింగ్ చేసింది. వీటి కొద్ది దూరం నుంచి పైలట్లు ఆపరేట్ చేయవచ్చు. చెక్కతో చేసిన క్యాబిన్లలో పెట్టి ట్రక్కులపై ఉంచి స్థానిక డ్రైవర్లను నియమించుకొని వైమానిక స్థావరాల వద్దకు చేర్చింది. ఆదివారం మధ్యాహ్నం నాటికి ఈ లారీలలోని చెక్క క్యాబిన్ల డోర్లను రిమోట్ సాయంతో తెరిచింది. ఆ తర్వాత ఆత్మాహుతి డ్రోన్లు ఒక్కోటీ గాల్లోకి ఎగిరి రష్యా వ్యూహాత్మక న్యూక్లియర్ బాంబర్లపై విరుచుకుపడ్డాయి. ఇందుకోసం రష్యా భూభాగంలోని మూడు టైమ్ జోన్లలో ఉక్రెయిన్ గూఢచారులు పనిచేశారు. ఈ ఆపరేషన్కు సహకరించిన వారిని ముందే ఆ భూభాగం నుంచి సురక్షితంగా బయటకు తెచ్చేసినట్లు జెలెన్స్కీ వెల్లడించారు. ఈ ఆపరేషన్లో టీయూ–95, టీయూ–22ఎం3 బాంబర్లు, కీలకమైన ఏ–50 ఎయిర్ క్రాఫ్ట్ ధ్వంసమయ్యాయి. వీటి ఉత్పత్తిని చాలా కాలం క్రితమే రష్యా ఆపేసింది. దీంతో ధ్వంసమైన విమానాలను భర్తీ చేసుకోవడం ఆ దేశానికి దాదాపు అసాధ్యం. పశ్చిమ దేశాల అంచనాల ప్రకారం మాస్కో వద్ద మొత్తం 120 వరకు టీయూ95లు, టీయూ22ఎంలు ఉన్నాయి. ఉక్రెయిన్ పై బాంబింగ్లో ఇవే కీలక పాత్ర పోషిస్తున్నాయి.

అమెరికా నుంచి కొన్ని ఆయుధాలు ఉక్రెయిన్లో ఉన్నాయి. 185 మైళ్ల రేంజిలో దాడి చేసే ఏటీఏసీఎంఎస్, స్ట్రామ్ షాడో క్షిపణుల నుంచి ఈ బాంబర్లను కాపాడుకొనేందుకు.. ఉక్రెయిన్ సరిహద్దునుంచి వేల మైళ్ల దూరంలో రష్యా భద్రపర్చింది. కానీ, ఉక్రెయిన్ స్పెషల్ సర్వీసు దళాలు ఆ దేశంలోకి చొచ్చుకొచ్చి.. ఎఫ్పీవీ డ్రోన్లతో 41 విమానాలను ధ్వంసం చేశాయి. ఈ దాడిలో మాస్కోకు కనీసం 1.5 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లి ఉంటుందని డెయిలీ మెయిల్ పత్రిక పేర్కొంది.

# రేపు మంత్రులతో ప్రధాని మోడీ భేటీ

● ఆపరేషన్ సిందూర్ తర్వాత ఇదే మొదటి సమావేశం
● పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల కోసం ప్రతిపక్షాల డిమాండ్
● ఈ నేపథ్యంలో భేటీకి ప్రాధాన్యత..



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జూన్ 04న సాయంత్రం 4.30 గంటలకు మంత్రి మండలి సమావేశమవుతోంది. ఏప్రిల్ 22 పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత, భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించింది. పాకిస్తాన్పై దాడి తర్వాత తొలిసారిగా ప్రధాని మంత్రులతో సమావేశం కానున్నారు. ప్రతిపక్షాలు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్న సమయంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఇటీవల, సింగపూర్ పర్యటనలో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్(సీడీఎస్) అనిల్ చౌహాన్ మాట్లాడుతూ.. భారత్ కూడా కొన్ని ఫైటర్ జెట్స్ను కోల్పోయిందని చెప్పారు. భారత్ ప్రారంభంలో తప్పులు చేసిందని, వాటిని సరిదిద్దుకుని పాకిస్తాన్ లోపలికి వెళ్లి దాడులు చేసిందని చెప్పారు. ఈ వ్యాఖ్యల తర్వాత మంత్రులతో సమావేశానికి పిలుపునివ్వడం గమనార్హం.

సీడీఎస్ వ్యా?్యలపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే కేంద్రాన్ని టార్గెట్ చేశారు. ఆపరేషన్ సిందూర్పై ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. దేశాన్ని కేంద్రంలోన బీజేపీ సర్కార్ తప్పుదోవ పట్టిస్తోందని ఖర్గే ఆరోపించారు. ప్రధాని మోడీ ఎన్నికల కోసం భారత సైన్యం పరాక్రమాన్ని తన వ్యక్తిగత క్రెడిట్ కోసం వాడుకుంటున్నారని ఖర్గే ఆరోపించారు. మరోవైపు, భారత్ – పాకిస్తాన్ మధ్య డొనాల్డ్ ట్రంప్ ఎందుకు మధ్యవర్తిత్వం చేశారని కాంగ్రెస్ ప్రశ్నిస్తోంది. అయితే, పాకిస్తాన్ డీజీఎంఓ మేరకే భారత్ కాల్పుల విమరణకు అంగీకరించిందని, దీంట్లో ఎవరి మధ్యవర్తిత్వం లేదని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది.



# 'ఉగ్రవాదానికి తావు లేదు'

న్యూఢిల్లీ: పాకిస్తాన్ కేంద్రంగా విస్తరిస్తున్న ఉగ్రవాదంపై పలు దేశాలకు తెలియజేస్తూ, అఖిలపక్ష ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ , కొలరాడోలో జరిగిన దాడిపై ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశం, యునైటెడ్ స్టేట్స్ ఉగ్రవాదానికి తావులేదన్నారు. కొలరాడోలోని బౌల్డర్లో జరిగిన ఉగ్ర దాడిపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ స్పందించారు.

'బౌల్డర్లో ఈరోజు జరిగిన ఉగ్రదాడి గురించి భారత ఎంపీల ప్రతినిధి బృందం సభ్యులు తెలుసుకున్నారని, ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని తెలియగానే ఉపశమనం పొందామని, ఉగ్రవాదానికి మన దేశాలలో స్థానం లేదు' అని శశిథరూర్ తన 'ఎక్స్' పోస్టులో పేర్కొన్నారు. థరూర్ ప్రతినిధి బృందం ప్రస్తుతం బ్రెజిల్ లో ఉంది. మంగళవారం అమెరికాకు చేరుకోనుంది. కొలరాడోలోని బౌల్డర్ డౌన్ టౌన్లోని కోర్టు భవనం సమీపంలో మొహమ్మద్ సబ్రీ సోలిమాన్ అనే వ్యక్తి దాడికి పాల్పడ్డాడని, ఈ దాడిలో అనుమానితుడు కాక్టెయిల్స్, తాత్కాలిక ఫ్లేమ్త్రోవర్ను ఉపయోగించాడని అసోసియేటెడ్ ప్రెస్ తెలిపింది. ఈ దాడిలో ఆరుగురు గాయపడ్డారు. ప్రత్యక్ష సాక్షుల కథనాల ప్రకారం దాడికి పాల్పడిన వ్యక్తి 'ఫ్రీ పాలస్తీనా' అంటూ కేకలు వేశాడు. హమాస్ నిర్బంధంలో ఉన్న ఇజ్రాయెల్ బందీలను విడుదల చేయాలని కోరుతూ 'రన్ ఫర్ దేర్ లైవ్స్'పేరుతో కార్యక్రమం నిర్వహిస్తుండగా, అక్కడికి సమీపంలోనే ఈ దాడి జరిగిందని యాంటీ–డిఫమేషన్ లీగ్ తెలిపింది.

# 16 మంది నక్సలైట్లు లొంగుబాటు



సుక్మా: వచ్చే ఏడాది మార్చికల్లా దేశంలో నక్సల్స్ను నిర్మూలించేందుకు కేంద్రం లక్ష్యంగా పెట్టుకోవడంతో నక్సల్స్ లొంగుబాట్లు కొనసాగుతున్నాయి. ఛత్తీస్గఢ్ లోని సుక్మా జిల్లా పోలీసుస్టేషన్లో 16 మంది నక్సలైట్లు సోమవారంనాడు లొంగిపోయారు. లొంగిపోయిన నక్సలైట్లపై రూ.25 లక్షల రివార్డు ఉన్నట్టు ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు. వీరిలో తొమ్మిది మంది చింతలనగర్ పోలీసు స్టేషన్ పరిధిలోకి వచ్చే కెర్లపెండ విలేజ్ పంచాయతీకి చెందిన వారు ఉన్నారు. మావోయిస్టు సిద్ధాంతాలు, స్థానిక గిరిజనులపై అకృత్యాలకు విసిగిపోయి, ప్రభుత్వ పునరావాస విధానంతో జనజీవన స్రవంతిలో కలవాలని లొంగిపోయిన నక్సలైట్లు కోరుకున్నట్టు ఎస్పీ తెలిపారు. నక్సల్స్ రహిత గ్రామంగా కెర్లపెండ పదహారు మంది నక్సలైట్లలో 9 మంది కెర్లపెండ గ్రామానికి చెందినవారే కావడంతో ఆగ్రామం నక్సల్స్ రహిత గ్రామంగా మారినట్టు అధికారులు తెలిపారు. ప్రభుత్వ స్కీమ్ ప్రకారం కోటి రూపాయలతో ఈ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని చెప్పారు. ఛత్తీస్గఢ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'నియద్ నల్లనార్' (యువర్ గుడ్ విలేజ్) పథకం పట్ల వీరంతా ఆకర్షితులయినట్టు చెబుతున్నారు. లొంగిపోయిన వారిలో రీటా అలియాస్ దోడి సుక్కి (36) అనే మహిళ మావోయిస్ట్ సెంట్రల్ రీజనల్ కమిటీ (సీఆర్ఎస్)లో చురుకుగా వ్యవహరిస్తోంది. రాహుల్ పునెం (18) పీఎల్జీఏ సభ్యుడిగా ఉన్నారు.



## ఎస్సీల సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా పని చేస్తా : కే.ఎస్. జవహర్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ కోసం తన శాయశక్తులా కృషి చేస్తానని ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ అన్నారు. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ 4వ ఫ్లోర్ గల ఎస్సీ కమిషన్ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా కుటుంబ సభ్యుల మధ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నాకు చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నానన్నారు.. రాష్ట్రంలోని ఎస్సీల సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా పని పనిచేస్తానన్నారు.. గతంలో ఎన్నడూ లేనివిధగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.. రాష్ట్రం లోని దళితులందరూ కూటమి పాలనలో ఏంతో సంతోషంగా ఉన్నారని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సంక్షేమ, అభివృద్ది కార్యక్రమాలేనన్నారు.. గతంలో రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెరిగాయన్నారు.. రాజకీయాలకు, కుల, మతాలకు అతీతంగా కమిషన్ పనిచేస్తుందన్నారు.. సమసమాజ నిర్మాణానికి ముఖ్యమంత్రి నాయకత్వంలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందని చైర్మన్ కేఎస్ జవహర్ తెలిపారు. ముందుగా ఆర్టీసీ మాజీ చైర్మన్ వర్ల రామయ్య మాట్లాడుతూ ఎస్సీ కమిషన్ చైర్మన్ గా కేఎస్ జవహర్ ను నియమించటం దళితులందరికీ సంతోషదాయకమన్నారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు, ఎమ్మెస్ రాజు, బూర్ల రామాంజనేయులు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజాలు పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ కు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ బత్తుల జీవపుత్ర కుమార్, చైర్మన్ పీ.ఎస్ ఎల్.ఎమ్ కిషోర్, తదితరలు పాల్గొన్నారు. అనంతరం తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ఏర్పాటు చేసిన అభినంధన కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, శాసనసభ్యులు బండారు సత్యానందరావు, తంగిరాల సౌమ్య, వేగుళ్ల జోగేశ్వరావు, పితాని సత్యారాయణ, ఎస్సీ మాల సంక్షేమ సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ పెదవూడి విజయకుమార్, శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని చైర్మన్ ను బొకేలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

# కొల్లేరు ప్రజల సమస్యకు
# మానవీయ పరిష్కారం




● పర్యావరణాన్ని కాపాడుకుంటూనే స్థానికులకు న్యాయం ● జిరాయితీ, డి-పట్టా భూములపై హక్కులు కాపాడే ప్రయత్నం ● ఉప్పుటేరు డ్రయిన్‌కు అడ్డంకుల తొలగింపునకు తక్షణ చర్యలు ● రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 5న కోటి మొక్కల ప్లాంటేషన్ ● మంత్రులు, కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలన్న సీఎం ● కొల్లేరులో సమస్యలపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పర్యావరణపరంగా కీలకమైన కొల్లేరు సరస్సును పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇదే సమయంలో ఆ ప్రాంతంలో ఉన్న ప్రజల సమస్యలను మానవీయ కోణంలో చూసి పరిష్కరించాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. కొల్లేరుపై కోర్టు తీర్పులు, నిబంధనలు, కేంద్ర సంస్థల ఆదేశాలు, స్థానిక పరిస్థితులు, పర్యావరణ, కాంటూరు అంశాలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో సోమవారం సమీక్షించారు. కొల్లేరు పరిధిలో మూడు లక్షల మంది ప్రజలు ఉన్నారు... కొల్లేరు కాంటూరు పరిధి అంశంలో చాలా కాలంగా వీరు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీరి సమస్య పరిష్కారం కోసం 2014 నుంచి 2019 మధ్య నాటి తెలుగుదేశం ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా 2018లో నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు 20 వేల ఎకరాల జరాయితీ, డీ పట్టా భూములను కొల్లేరు పరిధి నుంచి మినహాయించి కొత్త సరిహద్దులను నిర్ధారించాలని చెప్పింది. ఈ మేరకు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి సిఫారసు కూడా చేసింది. అయితే దీనిపై కొందరు అభ్యంతరాలు చెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదు. కొల్లేరు సమస్య పరిష్కారంపై పట్టుదలగా ఉన్న కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఆ ప్రాంతం ఎమ్మెల్యేలతో సమీక్ష చేశారు.

**కాలుష్య ప్రక్రియకు అడ్డుకట్ట పడాలి**

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...కొల్లేరు కాలుష్య కాసారం కాకుండా చూడాలి. కొల్లేరులోకి వెళ్తున్న డ్రైన్ వాటర్‌కు ట్రీట్మెంట్ జరగాలి. విచ్చల విడిగా డ్రైన్లు వదిలేసి కొల్లేరును కాలుష్యమయం చేసే ప్రక్రియకు బ్రేక్ పడాలి. డ్రైన్‌లో పూడికలు తొలగించాలి....నీరు సులువుగా వెళ్లే అవకాశం కల్పించాలి. కొల్లేరు నుంచి నీటిని సముద్రంలోకి తీసుకువెళ్లే ఉప్పుటేరు అక్రమణలను తొలగించాలి. ఉప్పుటేరు పూడిక తీసి, ఆక్రమణలు తొలగించి నీరు సముద్రంలోకి వెళ్లేలా చేయాలి. అవుట్ లెట్లు పూర్తిగా క్లియర్ చేయాలి. ఈ పనులకు అవసరమైన అంచనాలు రూపొందించి పనులు ప్రారంభించాలి అని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కొల్లేరు రైతుల సమస్యలపై మాట్లాడుతూ.... కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య నేపథ్యంలో ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సీఈసీని, సుప్రీంకోర్టు ముందు ఉంచి వారిని ఒప్పించాలి. పక్షులు, పర్యావరణంతో పాటు ప్రజలకు కూడా న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలి అని సీఎం చంద్రబాబు అన్నారు. సమీక్షకు చీఫ్ సెక్రటరీ విజయానంద్‌తో పాటు అధికారులు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, ధర్మరాజు, చింతమనేని ప్రభాకర్ హాజరయ్యారు.

**జూన్ 5న కోటి మొక్కల ప్లాంటేషన్**

రాష్ట్రంలో పచ్చదనాన్ని మరింత పెంచేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. ఈ మేరకు సచివాలయంలో సీఎం చంద్రబాబు ఈ అంశంపై సమీక్షించారు. ఈ నెల 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇందులో కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులందరూ భాగస్వాములవ్వాలని కావాలని, విద్యాసంస్థలు, వైద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్ స్టేషన్లు, రహదారులకు ఇరువైపులా ట్రీ గార్డులతో ప్లాంటేషన్ చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఇది గతేడాది 29 శాతం వరకు గ్రీన్ కవర్ ఉందని, ఈ ఏడాదికి 30.5 శాతానికి పెరిగిందని సీఎం అన్నారు. ఉద్యానవనాల సాగు, అటవీ ప్రాంతంతో సహా రాష్ట్రంలో పచ్చదనం 2033 నాటికి 37 శాతానికి, 2047కి 50 శాతానికి చేరుకునేలా కార్యాచరణ ఉండాలన్నారు. ప్రతి ఏడాది కనీసం 1.5 శాతం మేర గ్రీన్ కవర్ పెరగాలన్నారు. సీఆర్డీఏ పరిధిలో ఫారెస్ట్‌తో కలిపి ఎంత గ్రీన్ కవర్ ఉందో స్పష్టమైన సమాచారం శాటిలైట్ల సాయంతో సేకరించాలని, అలాగే ప్రతీ ప్లాంట్‌ను ట్యాగ్ చేయాలన్నారు. రాష్ట్రం ఆహ్లాదకరంగా పచ్చదనంతో ఉండాలని, మొక్కలు నాటి వదిలేయడం కాకుండా వాటిని పరిరక్షించే చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని అన్ని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో పచ్చదనం పెంచేందుకు అవసరమైతే సామాజిక బాధ్యత కింద కార్పొరేట్ సంస్థలు ముందుకువస్తే వారికి అవకాశం కల్పించే విధానం తీసుకురావాలని సూచించారు. అమరావతి పరిధిలోని అన్ని రిజర్వ్ అటవీ ప్రాంతాలను మియావకీ తరహాలో పచ్చదనం పెంచి, 3 ఏళ్లలో ఫలితాలు కనబడాలన్నారు.

## రౌడీ షీటర్లను పోలీసులు కొడితే తప్పేంటి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రౌడీ షీటర్లను కొడితే తప్పేంటి అని హోమ్ మంత్రి అనిత అన్నారు. గంజాయి అమ్మకాలను చేపడుతున్న నిందితుల అరికాళ్లపై తెనాలి పోలీసులు కొట్టడాన్ని మొదటి గుంటూరు జిల్లా పోలీస్ యంత్రాంగం సమర్థించుకున్నది. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. అది రాష్ట్రమంతా చర్చనీయాంశం అయింది. పోలీసులపై గంజాయి బ్యాచ్ దాడి చేయడం వల్లే తాము వాళ్లను పట్టుకుని శిక్షించినట్లు పోలీసులు చెప్పుకొస్తున్నారు. దీనిపై విమర్శలు వస్తున్న తరుణంలో సోమవారం హోంమంత్రి స్పందించారు. పోలీసులు యాక్షన్ తీసుకోలేదంటారని, ఒక స్టెప్ ఫార్వాడ్ వేస్తే ఈ రకంగా విమర్శిస్తారని చెప్పుకొచ్చారు. పోలీసుల్ని కొంత పని చేసుకోనివ్వాలన్నారు.తెనాలిలో పోలీసులపై రౌడీ షీటర్స్ దాడికి ప్రయత్నించారని, పోలీసుల్ని కొట్టినందుకే వాళ్లు అలా చేసారని హోంమంత్రి తెలిపారు. వాళ్లందరూ రౌడీ షీటర్స్, గంజాయి బ్యాచ్ అని అన్నారు. పోలీసుల్ని కొట్టిన వాళ్లను చట్టప్రకారం శిక్షించే అవకాశం ఉన్నా ఇలా రోడ్డుపై లాఠీలతో అందరూ చూస్తుండగా కొట్టడం, దాన్ని హోంమంత్రి సమర్థించుకోవడం చర్చనీయాంశమవుతోంది.

## కొవిడ్ పరీక్షల సంసిద్ధతపై సమీక్ష



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కొన్ని రాష్ట్రాల్లో కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో కొవిడ్ పరీక్షల సామర్థ్యాన్ని పెంచాలని వైద్యారోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు సంబంధిత అధికారుల్ని నేడు ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో తక్కువ స్థాయిలో కొవిడ్ కేసులు నమోదవుతున్నాయని, జ్వరం వంటి రోగ లక్షణాలతో ప్రభుత్వ సర్వజనాసుపత్రులకు వస్తున్న వారికి నియమాల మేరకు కొవిడ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. కొవిడ్ పరీక్షలు చేయడానికి అవసరమయ్యే విటిఎం(వైరల్ ట్రాన్స్మిషన్ మీడియా) కిట్లు, ఆర్ఎన్ఎ ఎక్స్ట్రాక్షన్ కిట్లు మరియు ఆర్టిపిసిఆర్ కిట్ల లభ్యతపై కృష్ణబాబు వాకబు చేశారు. రాష్ట్రంలో కొవిడ్ వ్యాప్తిపై వెలగపూడిలోని ఏపి సచివాలయంలో ఆయన సోమవారం నాడు సమీక్షించారు. పరిస్థితిని బట్టి కొవిడ్ పరీక్షలు పెంచే దిశగా రోజుకు వెయ్యి మందికి పరీక్షలు చేసేందుకు తగు చర్యల్ని చేపట్టాలని కృష్ణబాబు ఆదేశిం చారు. పాత జీజీహెచ్ లలో రోజుకు 100 చొప్పున, కొత్త జీజీహెచ్ లలో రోజుకు 50 చొప్పున పరీక్షలు చేసేందుకు అవసరమైన కిట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ మేరకు నెల రోజులకు అవసరమయ్యే కిట్లను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. వివిధ జీజీహెచ్ లలో ఉన్న విఆర్డియల్ పరీక్షా శాలలు, ఆక్సిజన్ ప్లాంట్లను అవసరాల మేరకు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యల్ని తీసుకోవాలని కృష్ణబాబు సూచించారు. ఈ సమావేశంలో వివిధ రకాల పరీక్షా కిట్లు, పిపిఇ (పర్సనల్ ప్రొటక్షన్ ఎక్విప్మెంట్), మందులు, వెంటిలేటర్లు మరియు ఎన్95 మాస్కుల లభ్యతను సమీక్షించారు.

# సన్న బియ్యంతో మధ్యాహ్నం భోజనం పథకం

● జూన్ 12 నుంచి 41 వేల పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టల్స్‌లో అమలు ● అన్నదాత గౌరవం పెంచేలా ఆయన చేతుల మీదుగానే బియ్యం పంపిణీ ● రాష్ట్రాన్ని వైసీపీ అప్పుల్లో ముంచింది ● ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారు ● పారదర్శకత కోసమే ప్రజా పంపిణీ వ్యవస్థ ● కొడాలి మార్కెట్ యార్డ్ పాలన మండలి ప్రమాణ స్వీకారోత్సవంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పాఠశాల విద్యార్థులకు రుచికరమైన, పౌష్టికాహార భోజనం అందించేందుకు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. జూన్ 12వ తేదీ నుంచి రాష్ట్రంలోని 41వేల ప్రభుత్వ పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టల్స్ కు మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తామని చెప్పారు. ఏ రైతు అయితే ఈ బియ్యం పండించారో... ఆయన చేతుల మీదుగానే పాఠశాల, సంక్షేమ హాస్టల్స్ కు బియ్యం పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తద్వారా రైతులకి గౌరవం కల్పిస్తామన్నారు. దేశానికి వెన్నెముక రైతు అని, రైతు లేనిదే రాష్ట్రం లేదని, అటువంటి రైతాంగానికి అండగా నిలబడటం ప్రభుత్వంగా తమ బాధ్యతని తెలిపారు. మూడు పార్టీల కలయికతో బలంగా ఉన్న మార్కెట్ యార్డ్ కమిటీని ఏర్పాటుచేయడం జరిగిందని, భవిష్యత్తులో వీరంతా కలసి, యార్డును మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. అవనిగడ్డ నియోజకవర్గం ఘంటసాల మండలం కొడాలి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా తోట కనకదుర్గ రాజశేఖర్, వైస్ చైర్మన్ గా అత్తలూరి గోపిచంద్, డైరెక్టర్ల ప్రమాణస్వీకార కార్యక్రమం సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఘనంగా జరిగింది. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ అకాల వర్షాలు, వరస ప్రకృతి విపత్తులతో ఈ ప్రాంత రైతాంగం ఎంతలా నష్టపోయిందో కళ్లారా చూశాం. రోడ్లపై ధాన్యాన్ని రాశులుగా పోసి కన్నీరు కార్చిన సందర్భాలు కోకొల్లలు. అన్నదాతల్లో ధైర్యం నింపడానికి ఆ రోజు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఈ ప్రాంతాల్లో పర్యటించారు. తక్షణ నష్టపరిహారం రైతులకు చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరినా వైసీపీ నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు. వైసీపీ ప్రభుత్వం రైతులను ఎంతలా వేధించింది అంటే... వారికి అనుకూలమైన మిల్లులకే ధాన్యం అమ్మాలని రైతులపై ఒత్తిడి తీసుకొచ్చారు. వందల కిలో మీటర్లు దూరంలో ఉన్నా అక్కడికే వెళ్లి ఇవ్వాలని ఇబ్బందిపెట్టేవారు. రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసి నెలలు, సంవత్సరాల తరబడి డబ్బులు చెల్లించేవారు కాదు.

రూ.10 లక్షల కోట్ల అప్పులు రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేసి, కేవలం సంక్షేమం పేరిట గత ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేసింది. దాదావు రూ.10 లక్షల కోట్లు అప్పులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టింది.

**సుపరిపాలన మొదలై ఏడాది పోస్టర్ విడుదల**

కూటమి విజయానికి ఏడాది పూర్తవుతున్న తరుణంలో ఈ నెల 4వ తేదీన జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు నిర్వహిస్తున్నాం. సుపరిపాలనకు ఏడాది పేరుతో ఉదయం మహిళలు రంగవల్లులు వేసి కూటమి విజయాన్ని పండగలా చేసుకుంటారు. పీడ విరగడై ఏడాది పేరుతో యువత సాయంత్రం దీపాలు వెలిగించి టపాకాయలు కాల్చి పండగ చేసుకుంటారు అన్నారు. ,, ఇందుకు సంబంధించిన సంబంధించిన పోస్టర్ ను నాదెండ్ల మనోహర్ గారు విడుదల చేశారు.

## నీటి పారుదల అభివృద్ధి సంస్థ
## చైర్మన్‌గా వేగుళ్ళ లీలాకృష్ణ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల అభివృద్ధి సంస్థ 38 వ చైర్మన్ గా కోనసీమ జిల్లా మండపేటకు చెందిన వేగుళ్ళ లీలాక్రిష్ణ సోమవారం సంస్థ ప్రధాన కార్యాలయం నందు, పదవి భాద్యతలు చేపట్టారు. అనంతరం చైర్మన్, శ్రీ.వేగుళ్ల లీలా కృష్ణ మాట్లాడుతూ తనపై విశ్వాసంతో నీటి పారుదల అభివృద్ధి సంస్థను ముందుకు నడిపించే భాద్యతను అప్పగించినందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నానన్నారు. తనపై నమ్మకంతో తనకు ఇచ్చిన ఈ బాద్యతను సక్రమంగా నిర్వహిస్తానని, కూటమి ప్రభుత్వం తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలువుకుంటానన్నారు. గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ. పవన్ కళ్యాణ్ మరియు రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు నిమ్మల రామనాయుడు గార్ల సహకారంతో సంస్థను విజయపదంలో నడిపించడానికి తన వంతు కృషి చేస్తానని తద్వారా రైతులకు కూడా నిస్వార్థంగా సేవ చేసి, రైతుల అభివృద్ధికి దోహదపడతానని తెలిపారు.

# జల రవాణా-టూరిజం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది



● టూరిజం, ఇన్ లాండ్ వాటర్ వేస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో పలు అభివద్ధి పనులు ● రోడ్డు, రైల్ రవాణా ఛార్జీలతో పోల్చితే జల రవాణాకు ఖర్చు తక్కువ ● రాష్ట్రంలో కృష్ణా, గోదావరి నదులు జల రవాణాలో ప్రముఖ పాత్ర వహిస్తాయి ● ఏపీఐడబ్ల్యూఏ 2వ వార్షికోత్సవం సందర్భంగా బోట్ మారథాన్ ● జల రవాణా రంగంలో పెట్టుబడులను ఆకర్షించి యువతకు ఉపాధి కల్పిస్తాము ● బి.సి. జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖామాత్యులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : రాష్ట్రంలో జలరవాణా ద్వారా అధిక పెట్టుబడులే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, జల రవాణా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖామాత్యులు బి.సి. జనార్ధన్ రెడ్డి అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ఇన్‌లాండ్ వాటర్‌వేస్ అథారిటీ () ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పున్నమి ఘాట్ నుండిబోట్ మారథాన్ కార్యక్రమంను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇన్ లాండ్ వాటర్ వేస్, టూరిజం శాఖల సంయుక్త ఆధ్వర్యంలో అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టను న్నారని తెలిపారు. దీంతో అటు ప్రభుత్వానికి ఆదాయం కలగడంతో పాటు ఇటు యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వివరించారు. సాంప్ర దాయ రవాణా మార్గాలైన రోడ్ మరియు రైల్ సరుకు రవాణా విధానాలతో పోల్చితే ఇన్ లాండ్ వాటర్ ట్రాన్స్ పోర్ట్ తక్కువ ఖర్చుతో కూడిన విధానమన్నారు. రోడ్డు రవాణాతో పోల్చితే జల రవాణా ద్వారా దాదావు 50 శాతం తక్కువ ఖర్చుతో సరుకును గమ్యస్థానానికి చేర్చవచ్చన్నారు. అదీ కాకుండ రహదారి మరియు రైల్ మార్గాలపై వాహనాల ట్రాఫిక్ ను కూడా తగ్గించవచ్చు అని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. దేశంలోనే రెండో అతి పెద్ద తీర ప్రాంతం కలిగిన మన రాష్ట్రంలో మొత్తం 1,555 కిలోమీటర్ల పరిధిలో నావిగేషన్ కు అనుకూలమైన జల మార్గాలు ఉన్నాయని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. వీటిలో 900 కిలోమీటర్ల వరకు జాతీయ జల మార్గాలు ఉండటం విశేషమన్నారు. ఈ జల మార్గాల ద్వారా పోర్ట్ కనెక్టివిటీ పెరుగుతుం దన్నారు. అంతేకాకుండ పర్యాటకానికి ఊతమిస్తుందన్నారు. పీపీపీ మోడల్ లో ఆయా ప్రాజెక్ట్ లను అభివృద్ధి చేయనున్నామన్నారు. ఇన్ లాండ్ క్యాయిజ్ టూరి జంను ప్రోత్సహించడం మా వ్యూహమన్నారు. ఇందులో భాగంగా రీజనల్ ఎక్సలెన్స్ కేంద్రం ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఈ నిధు లతో ఆర్ఓ-ఆర్ఓ టెర్మినల్స్, వాహనాల కు రూ. 153 కోట్లు, క్రూయిజ్ నౌకలు, డ్రెడ్జర్లు, డాక్ ఫెసిలిటీలకు, జల ఆధారిత టూరిజం మౌలిక వసతుల కల్పన చేపట్టనున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న జల రవాణా మార్గాలను మూడింతలు పెంచేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఈ చర్యలు రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి ఊతమిస్తాయని అన్నారు. రాష్ట్రంలోని జల రవాణా మార్గా లు.. జల రవాణాకు ఉన్న అపారమైన అవకాశాలపై ముఖ్యమంత్రికి ఒక నివే దిక సమర్పించి అనంతరం అవసరమైన చర్యలు చేపడతామని వివరించారు. కృష్ణా , గోదావరి సహ నదులు, కాలువల్లో జలరవాణా చేపడతామని, జల రవాణా ద్వారా ప్రయా ణికులను తక్కువ చార్జీతో సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చుతామని, జల రవాణా ద్వారా పలు మార్గాల్లో బొగ్గు, సిమెంట్ , రవాణా ను చేపట్టనున్నామని తెలిపారు. మరీ ముఖ్యంగా జల రవాణా మార్గాలు పర్యావరణానికి అత్యంత అనుకూలంగా ఉంటాయని పేర్కొన్నారు.

## వైసీపీ VS జనసేన




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ నెల 4న వైసీపీ, జనసేన పార్టీలు చేపట్టనున్నఆందోళన కార్యక్రమాలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి. కూటమి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో సంబరాలకు సిద్ధమవుతుంటే, విపక్ష వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఈ నెల 4న వెన్నుపోటు దినంగా నిర్వహించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కూటమి పార్టీలు ఇచ్చిన ఎన్నికల హామీలు ఇప్పటిదాకా నెరవేర్చలేదని ఆరోపిస్తూ దీనికి నిరసనగా 4న ఆందోళనలకు పిలువు ఇచ్చారు. ఈ మేరకు అన్ని జిల్లాల్లో కార్య క్రమ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై సమావేశాలు జరుగుతున్నాయి. నిన్నమొన్నటి వరకు రెడ్ బుక్ కు భయపడిన అనేక మంది నాయకులు, కార్యకర్తలు వైసీపీ కార్యక్రమాలకు అంటీముట్టనట్టుగానే ఉంటున్నారు. అయితే పార్టీ యంత్రా ంగం కార్యకర్తలకు నచ్చచెబుతూ వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేయాలని కోరుతోంది. ఈ నేపథ్యంలో జనసేనాని పవన్ కళ్యాన్ అదే రోజున పీడవిరగడైన దినాన్ని పాటించాలని పిలువునిచ్చారు. దీనికి ఒక షెడ్యూల్ కూడా ప్రకటించారు. ఉదయం వేళ రంగువల్లుల పోటీలు నిర్వహించి సంక్రాంతి పండుగ కళ వచ్చేలా కార్యక్రమాలు చేయాలన్నారు. సాయంత్రం దీపాలు వెలిగించి, బాణసంచా కాల్చి దీపావళి పండుగ వేడుకలను చేయాలన్నారు. ఆ చిత్రాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని పార్టీ శ్రేణుల్ని కోరారు. రెండు పార్టీలకు కేడర్ బలం అధికంగా ఉండటంతో అ రోజున ఎక్కడైన ఘర్షణలు చోటుచేసుకునే ప్రమాదం లేకపోలేదు.

# బందరు బీచ్‌లో జాతీయస్థాయి పండుగ

● ప్రత్యేక ఆకర్షణగా మసులా బీచ్ ఫెస్టివల్ నిర్వహణ ● 5 నుంచి 8 వరకు నాలుగు రోజులు పాటు వినూత్న కార్యక్రమాలు ● దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో తరలి రానున్న క్రీడాకారులు ● పది లక్షల మంది తిలకించేందుకు పగడ్బందీ ఏర్పాట్లు ● అతిథులుగా సీఎం, డిప్యూటీ సీఎంతో పాటు పలువురు కేంద్ర మంత్రులు రాక ● వివరాలు వెల్లడించిన మంత్రి కొల్లు రవీంద్ర




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నం సమీపంలోని మంగినపూడి బీచ్ లో జాతీయస్థాయి పండుగనిర్వహించనున్నారుఈ మసులా ఫెస్టివల్ ను అత్యంత వైభవోపేతంగా నిర్వహించడానికి ఏర్పాట్లు దాదావుగాపూర్తయ్యాయి .ఈనెల 5 నుంచి 8 వరకు నాలుగు రోజులపాటు ఈ కార్యక్రమాలుజరగనున్నాయి .ఈ సందర్భంగా జరిగే ఆటల పోటీలకు జాతీయస్థాయిలో వేల సంఖ్యలో క్రీడాకారులు మచిలీపట్నం కు రానున్నారు. దాదావు పది లక్షల మంది ఈ మసులా బీచ్ ఫెస్టివల్స్ లో పాలుపంచుకునే అవకాశం ఉంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పాటు పలువురు కేంద్ర మంత్రులుహాజరుకానున్నారు. సంబంధిత వివరాలను సోమవారం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వివరించారు.ఈ నెల 6, 7, 8 తేదీల్లో బీచ్ ఫెస్టివల్స్ నిర్వహిస్తుండగా ఒక రోజు ముందుగా 5వ తేదీ నుండి నేషనల్ వాటర్ స్పోర్ట్స్ బీచ్ లో జరగనున్నాయి. బీచ్ ఫెస్టివల్ పోస్టర్‌ని మంత్రి కొల్లు రవీంద్ర తదితరులు ఆవిష్కరించారు.రాష్ట్రంలోనే తొలిసారిగా 3వ జాతీయ కియాకింగ్ పోటీలు ఈ ఫెస్టివల్స్ లో ప్రత్యేక ఆకర్షణగా నిలు స్తాయి.ఈ పోటీల కోసం 24 రాష్ట్రాల నుండిజాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు తరలి రానున్నారు.గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరును మార్చే విధంగా ఫెస్టివల్స్ జరుపనున్నారు.ఇందుకు సంబంధించిన వివరాలను మంత్రి కొల్లు రవీంద్ర వివరించారు. ఇది మన ఊరు.. మన పండుగ నినాదంతో ఈ నెల 6, 7, 8వ తేదీల్లో మచిలీపట్నం మంగినపూడి సముద్ర తీరం వద్ద నిర్వహించనున్న మసులా బీచ్ ఫెస్ట్ - 2025ను జయప్రదం చేయాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కోరారు. సోమవారం స్థానిక జెడ్పీ కన్వెన్షన్ సెంటర్ లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావుతో మసులా బీచ్ ఫెస్ట్ కు సంబంధించిన పోస్టర్ ను మంత్రిరవీంద్రఆవిష్కరించారు. బీచ్ ఫెస్టివల్ కు ఒక రోజు ముందుగా 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు నేషనల్ వాటర్ స్పోర్ట్స్ ను నిర్వహించనున్నట్లు తెలిపారు. పర్యాటక శాఖ, క్రీడల ప్రాధికార సంస్థ, కృష్ణాజిల్లా అధికార యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే బీచ్ ఫెస్టివల్ కు సంబంధించి విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మంగినపూడి బీచ్ ను ప్రపంచంలోనే ముఖ్య పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఈ ఫెస్టివల్ ను నిర్వహిస్తున్నామన్నారు. దక్షిణ భారత దేశంలోనే అతి పెద్ద ఈవెంట్‌గా మసులా బీచ్ఫెస్టివల్ఉంటుందన్నారు. నేషనల్ వాటర్ స్పోర్ట్స్ గా సీ కయాకింగ్, బీచ్ కబడీ నిర్వహించనున్నామని, స్టేట్ స్పోర్ట్స్ గా బీచ్ వాలీబాల్ ను నిర్వహించనున్నట్లు తెలిపారు. 3వ జాతీయ స్థాయి కయాకింగ్ పోటీలను రాష్ట్రంలోనే తొలిసారిగా మచిలీపట్నం మంగినపూడి బీచ్ లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సుమారు 24 రాష్ట్రాల నుండి 2వేల మంది జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు పోటీల్లో పాల్గొనేందుకు రానున్నారని తెలిపారు. వీరికి అవసరమైన భోజన, వసతి సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. వీటితోపాటు ఎమ్యూజ్ మెంట్, ఎంటర్ టైన్మెంట్, అడ్వెంచర్ స్పోర్ట్స్ కూడా నిర్వహిస్తున్నామన్నారు. హెలీ రైడ్, పారా గ్లైడింగ్, స్పీడ్ బోట్, జెట్ సీ, బంగీ లాంటి క్రీడలను కూడా ఏర్పాటు చేశామన్నారు. 5వ తేదీ ఉదయం 9 గంటలకు క్రీడాకారుల ఆధ్వర్యంలో 60 అడుగుల ఎత్తులో అమరావతి అసెంబ్లీ నమూనాతో ఏర్పాటు చేసిన గేట్ వే ఆఫ్ అమరావతిని ఆవిష్కరిస్తామన్నారు.

## కమిషన్ పట్ల మహిళలకు సన్నగిల్లిన
## నమ్మకాన్ని పెంచుతున్నాం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మహిళలకు గౌరవం పెంచే లక్ష్యంతోనే మహిళా కమీషన్ సమర్ధవంతంగా పని చేస్తుందని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్మన్ రాయపాటి శైలజ తెలిపారు. గత ప్రభుత్వం నిర్వాకం వలన మహిళలపై దాడులు, వేధింపులు, అన్యాయాల పట్ల మహిళా కమీషన్ నిశ్తేజమయ్యిందని,. అందుకే కమీషన్ మీద మహిళలకు నమ్మకం సన్నగిల్లిందన్నారు. మహిళా కమీషన్ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తరువాత మహిళలు, బాలికలపై అఘాయిత్యాలు జరగకుండా అవగాహన పెంచేందుకు ప్రణాళిలు సిద్ధం చేశామని చెప్పారు. ఘోరాలు జరిగిన వెంటనే బాధితులతో మాట్లాడి అండగా నిలుస్తున్నామని చెప్పారు.. నిందితులకు శిక్ష పడేలా చేస్తున్నాం. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, ఘోరాలు జరగకుండా ఉండేందుకు అధికారులతో సమీక్షిస్తున్నామని చెప్పారు. ఏ ఒక్క ఆడబిడ్డకు అన్యాయం జరిగినా మహిళా కమీషన్ చూస్తూ ఊరుకోదు అనే ధైర్యం మహిళలకు కలిగేలా కృషి చేస్తున్నాం. సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించడంలో మహిళా కమిషన్ కీలకపాత్ర పోషిస్తోంది. గతంలో మాదిరిగా రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా ఈ సారి మహిళా కమిషన్ రాజకీయ నిర్లిప్తతను అనుసరిస్తూ, న్యాయాధిష్ఠితంగా సాగుతోంది. అధికార, విపక్ష పార్టీలకు సంబంధం లేకుండా బాధిత మహిళలకు తక్షణ సహాయం అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. చట్టపరంగా మహిళల రక్షణకు ఉన్న హక్కుల అమలులో మహిళా కమిషన్ ఎప్పుడూ ముందుంటుంది. బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించడం నుంచి దర్యాప్తు అధికారులు చర్యలు తీసుకునే వరకూ కమిషన్ పర్యవేక్షణ లోపించకుండా పని చేస్తుంది.





# మహిళా జవాన్లు భళా

## కాశ్మీర్ మంచులో రాజస్థాన్ ఎడారుల్లో బీఎస్ఎఫ్ మహిళా జవాన్లు - అత్యంత ప్రతికూల వాతావరణంలోనూ విధుల నిర్వహణ

**త్రివిధ దళాల్లో మహిళా సైనిక శక్తి పాటవాలు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. పురుషులకు దీటుగా వారు కూడా భద్రతా విధులు నిర్వహిస్తున్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులకు ఎదురొడ్డి మరీ దేశ సరిహద్దుల్లో పహారా కాస్తున్నారు. మంచుకొండలతో పాటు రాజస్థాన్లో పాకిస్తాన్ తో సరిహద్దు కలిగిన ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 50 డిగ్రీల సెల్సియస్ ఉన్నా, ధూళి తుపాను ఎదురైనా అన్నింటినీ తట్టుకొని శత్రువు కదలికలపై నిరంతరం కన్నేసి ఉంచుతున్నారు. జైసల్మేర్ లో కఠిన వాతావరణ పరిస్థితుల మధ్య విధులు నిర్వహిస్తున్న బీఎస్ఎఫ్ కు చెందిన మహిళ సైనికుల గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.**

కాశ్మీర్ లోయలోని నియంత్రణ రేఖ ను కాపాడటానికి బోర్డర్ సెక్యూరిటీ ఫోర్సెస్ ధైర్యవంతులైన మహిళా సైనికుల బృందాన్ని మోహరించింది. మైనస్ 20 డిగ్రీల ఉష్ణోగ్రతను భరిస్తూ, సముద్ర మట్టానికి 14,000 అడుగుల ఎత్తులో నిలబడి, ప్రత్యేకంగా శిక్షణ పొందిన ఈ మహిళా సైనికులు తమ పురుష సైనికులతో కలిసి గస్తీ తిరుగుతూ స్ఫూర్తిదాయకమైన ఉదాహరణను చూపిస్తున్నారు. కాశ్మీర్ లోయ దాని సుదీర్ఘ శీతాకాలపు కరువును ఎదుర్కొంటున్నప్పటికీ, నియంత్రణ రేఖ కీలకమైన ప్రాంతంగా ఉంది, ముఖ్యంగా చొరబాటు ప్రమాదాలు పెరిగాయి. నియంత్రణ రేఖపై నిఘా తీవ్రమైంది, మహిళా సైనికులు ఈ ప్రయత్నానికి గణనీయంగా దోహదపడుతున్నారు. వారి ఉనికి మహిళల తనిఖీలో సహాయపడుతుంది, ఇది గతంలో సరిహద్దు ప్రాంతాలలో పురుష దళాలకు సవాలుగా ఉండే పని. ఆకస్మిక దాడులు, రాత్రి గస్తీ మరియు ఉగ్రవాద కార్యకలాపాలను ఎదుర్కోవడంలో శిక్షణ పొందిన ఈ మహిళా సైనికులు దేశవ్యాప్తంగా భవిష్యత్తులో మహిళా మోహరింపులకు మార్గం సుగమం చేయడంలో గర్విస్తున్నారు ఆపరేషన్ సిందూర్లో మహిళా సైనికులు కూడా కీలక భూమిక పోషించారు. ఎల్వోసీ వెంట పాకిస్తాన్ ఆర్మీ పోస్టులను ధ్వంసం చేయడంలో బీఎస్ఎఫ్ మహిళా జవాన్లు ధైర్య సాహసాలను ప్రదర్శించారు. ఏడుగురు మహిళా బీఎస్ఎఫ్ జవాన్లు పాకిస్తాన్ ఆర్మీకి చుక్కలు చూపించారు. భారత మహిళా బీఎస్ఎఫ్ జవాన్ల ధైర్య సాహసాలతో పాకిస్తాన్ సైన్యం జడుసుకుంది. బ్రతుకు జీవుడా అంటూ పారిపోయింది. ప్రస్తుతం మహిళా బీఎస్ఎఫ్ జవాన్లపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన విషయం అందరికీ తెలిసిందే. అయితే, ఆపరేషన్ సిందూర్ గురించి రోజుకో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కీలక ఆపరేషన్ సిందూర్లో క్రితం బీఎస్ఎఫ్లో చేరిన అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి నేతృత్వంలో ఆరుగురు మహిళా బీఎస్ఎఫ్ జవానులు జమ్మూ కశ్మీర్లోని అంతర్జాతీయ సరిహద్దు (ఐబి) అఖ్నూర్ సెక్టార్ వద్ద పాక్ దళాలపై నేరుగా కాల్పుల్లో పాల్గొన్నారు.

అఖ్నూర్లోని రెండు ఫార్వర్డ్ పోస్టులు, పాకిస్తాన్కు చెందిన సియోల్కోట్ ప్రాంతంలోని శత్రు పోస్టులపై మూడు రోజులు, మూడు రాత్రుల పాటు జరిపిన నిర్విరామంగా జరిపిన కాల్పులకు ఎదురొడ్డి ధైర్యసాహసాల్ని ప్రదర్శించారు. పాక్ సైన్యం చేస్తున్న కాల్పులకు ప్రతిఘటిస్తూ.. డ్రోన్లు, మోర్టార్ షెల్ను కూల్చేశారు. కాల్పుల ధాటికి కేవలం 150 మీటర్ల దూరంలో శత్రు దళాలు వెనక్కి తగ్గాయి. తమ స్థావరాల్ని వదిలి వెళ్లాయి.

ఈ ఆరుగురిలో నలుగురు 2023లోనే బీఎస్ఎఫ్లో చేరారు. మంజీత్ కౌర్, మల్కీత్ కౌర్ వీళ్లద్దరు పంజాబ్కు చెందిన వారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఫార్వర్డ్ పోస్టుల వద్ద విధులు నిర్వర్తించగా, బీఎస్ఎఫ్లో కొత్తగా చేరిన పశ్చిమ బెంగాల్కు చెందిన స్వప్న రాథ్, శాంపా బసాక్, ఝార?ండ్కు చెందిన సుమి జెక్స్, ఒడిశాకు చెందిన జ్యోతి బనియన్లు శత్రు దాడిని తిప్పికొట్టారు.



ఈ సందర్భంగా నేహా భండారి మాట్లాడుతూ.. మాకు శిక్షణ పురుష జవాన్లతో సమానంగా ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్ జరిగే సమయంలో పురుష సైన్యానికి సమానంగా శత్రువులను ఎదుర్కొనేందుకు అవకాశంగా భావించాం. దాయాది సైన్యాన్ని నిలువరించాం. మా తాత, అమ్మ,నాన్నలు సైన్యంలో పనిచేస్తున్నారు. ఇప్పుడు నాకు దేశం కోసం పనిచేసేందుకు అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాం' అని అన్నారు. ప్రస్తుతం వీరి ధైర్య సాహసాలపై ప్రశంసల జల్లు కురుస్తోంది. భారతదేశం మరియు మన పొరుగు దేశం పాకిస్తాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలను తగ్గించడానికి మహిళా యోధులు ఇప్పుడు రంగంలోకి దిగారు. సరిహద్దు భద్రతా దళానికి చెందిన మహిళా జవాన్లు నిరంతరం సరిహద్దులను కాపాడుతున్నారు. కేవలం 20-21 సంవత్సరాల వయస్సు గల ఈ మహిళలు తమ భుజాలపై భారీ ఐఎన్ ఎస్ యుఎస్ రైఫిల్స్తో 24 గంటలూ నిర్భయంగా తమ పోస్టుల వద్ద నిలబడి ఉన్నారు. జైసల్మేర్ నగరానికి 200 కి.మీ దూరంలో ఉన్న షకీర్వాలా సరిహద్దులో మహిళా బృందాన్ని మోహరించడం ఇదే తొలిసారి అని నివేదించింది.

కానిస్టేబుల్ రూపా గంగూలీ ప్రకారం, ఈ మహిళలకు 44 వారాల పాటు కఠినమైన శిక్షణ ఇవ్వబడింది , ఆ తర్వాత వారు కమాండోలుగా మారారు మరియు రెండు దేశాల మధ్య క్లిష్ట పరిస్థితిని నిర్వహించడానికి నియమించబడ్డారు. భూభాగం సులభం కాదు, ఇసుకతో నిండి ఉంది మరియు వాహనాలకు అనుగుణంగా రోడ్లు నిర్మించబడలేదు, అందువల్ల ఈ మహిళలు తమ స్థానాలకు చేరుకోవడానికి నడిచి వెళ్ళాలి. "ఇది కష్టమైన మరియు అలసిపోయే పని, కానీ అసాధ్యం కాదు" అని మరో కానిస్టేబుల్ జమ్నా రాథోడ్చెప్పారు.

ప్రతి రంగంలోనూ మహిళలు రాణించడం గురించి చర్చ జరుగుతున్నప్పుడు, వారిని పోరాట ప్రాంతాల నుండి ఎందుకు మినహాయించాలి? ఈ మహిళలు తమ దేశానికి సేవ చేయడానికి ఉత్సాహంగా ఉన్నారు మరియు వారు నిజంగా ప్రశంసనీయమైన పని చేస్తున్నారు.

సరిహద్దులను కాపాడటానికి మహిళా కమాండోలను నియమించడం పట్ల వారు ఎంతో సంతోషిస్తున్నారని బిఎస్ఎఫ్ డిఐజి అమిత్ లోధా అన్నారు.

**పెద్ద సవాల్**

రాజస్థాన్ లాంటి ఏడాది ప్రాంతంలో నిత్యం మారే వాతావరణ పరిస్థితుల మధ్య సరిహద్దులను రక్షిస్తూ విధులు నిర్వహించడం సవాలుతో కూడుకున్నదని నిపుణులు అంటున్నారు. ఇసున తిన్నెల్లో వాహనాలు కూరుకపోయే సమస్య కూడా ఉంటుందని చెబుతున్నారు. దీన్ని శత్రువు ఆసరాగా చేసుకొని దాడి చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.

సబ్ ఇన్స్పెక్టర్ హన్నా పింగోలియా మాట్లాడుతూ, రాజస్థాన్లోని విపరీత పరిస్థితుల గురించి, అక్కడ పహారా కాయడంలో ఉన్న సవాళ్లు గురించి చెప్పారు.

ప్రశ్న: ఇసుక తిన్నెల కారణంగా ఫెన్సింగ్లో ఇబ్బందులు గాలి దిశలో మార్పుల ఇసుక ఒక చోట నుంచి మరొక చోట చేరి మేట వేస్తుంది. కొన్ని సార్లు ఫెన్సింగ్ కింద గ్యాప్ల ఏర్పడుతుంటాయి. వాటిని పూడ్చేందుకు జేసీబీ లాంటి యంత్రాలు వస్తుంటాయి.

ప్రతికూల పరిస్థితులను ఆసరా చేసుకొని శత్రువులు చొరబాటుకు అవకాశం ఉంది. అయితే మేము నిరంతరం అప్రమత్తంగా ఉంటాం. ఇప్పటి వరకు అలాంటి ప్రయత్నం జరగలేదు.

**ఒంటెలు కూడా భరించలేవు!**

ఏడారి ఓడలుగా పిలిచే ఒంటెలు కూడా ప్రతికూల వాతావరణం కారణంగా ఇబ్బందులు పడుతుంటాయని సెకండ్ ఇన్ కమాండ్ అఖిలేశ్ కుమార్ తెలిపారు. "అధికారికంగా ఉష్ణోగ్రతలు 47 నుంచి 48 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతుంటాయి. అయితే సరిహద్దు ప్రాంతంలో మాత్రం ఇసుక తిన్నెల కారణంగా 52 డిగ్రీల సెల్సియస్ కూడా నమోదవుతుంటుంది. అంతటి ఉష్ణోగ్రతల్లో ఎడారుల్లో ఓడలుగా పిలిచే ఒంటెలు కూడా ఇబ్బంది పడతాయి. ఈ ఎత్తుపల్లాల్లో ముందుకు సాగడానికి అవి(ఒంటెలు) ఇబ్బంది పడతాయి. అలాంటిది సైనికుల పరిస్థితి ఎలా ఉంటుందో మీరే ఊహించుకోవచ్చు. అయితే సైనికల క్షేమం కోసం కొన్ని రక్షణ చర్యలు తీసుకుంటాం. డ్యూటీ పాయింట్లో నీరు అందుబాటులో పెడతాం. సైనికులు తమ వెంట నిమ్మకాయలు, ఉల్లి ఉంచుకుంటారు. అత్యవసరమైతే మెడికల్ ఇన్స్పెక్షన్ రూమ్ కూడా అందుబాటులో ఉంటుంది." ఈ ఇసుక తిన్నెల్లో ప్రతి అడుగు కష్టసాధ్యమైనా ధీర వనితల మాత్రం వెనకడగు వేయకుండా శత్రువుపై నిత్యం ఓ కన్నేసి ఉంచుతుంటారు. మేము సరిహద్దుల్లో ఉన్నంత వరకు పౌరులెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సైనికులు అంటున్నారు.



. బిఎస్ ఎఫ్ జవాను ప్రీతి చౌదరి తమ నిబద్ధతను వ్యక్తం చేస్తూ, "మన దేశం పట్ల ప్రేమే మమ్మల్ని ఇక్కడ ఉంచుతుంది. సబ్-జీరో డిగ్రీలు మరియు తక్కువ ఆక్సిజన్ వంటి వాతావరణాలకు అనుగుణంగా మేము బాగా శిక్షణ పొందాము, కాశ్మీర్ నుండి రాజస్థాన్ వరకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నాము" అని అన్నారు.

ఏకె 47 మరియు ఎస్ఎల్ఆర్ రైఫిల్స్తో సహా తాజా ఆయుధాలతో కూడిన ఈ మహిళా సైనికులు తీవ్రమైన వాతావరణ పరిస్థితులతో కూడిన సవాలుతో కూడిన భూభాగాల్లో పనిచేయడానికి కఠినమైన శిక్షణ పొందారు. మార్గదర్శక సమూహంలోని మరొక సభ్యురాలు మన్దీప్ కౌర్, "మేము సరిహద్దులను రక్షించుకుంటాము మరియు మొదటి మహిళా సమూహంగా ఇక్కడ ఉండటం సంతోషంగా ఉంది. పరిస్థితి కష్టం, కానీ మేము ఇక్కడ ఉన్నాము" అని చెబుతూ వారి సంసిద్ధతను ధృవీకరించారు.

బిఎస్ ఎఫ్ అధికారి నరేష్ కుమార్ మహిళల సమాన సామర్థ్యాలను నొక్కి చెబుతూ, "మహిళలు పురుషులతో సమానం మరియు ప్రతి రంగంలో మరియు వృత్తిలో రాణించారు. వారు మాతో భుజం భుజం కలిపి పనిచేస్తారు, మరియు మేము దాని గురించి గర్విస్తున్నాము" అని అన్నారు. జూలై నాటికి నియంత్రణ రేఖ వెంబడి ఉన్న ప్రతి ఫార్వర్డ్ పోస్ట్ వద్ద మహిళా సైనికులను మోహరించడం బిఎస్ ఎఫ్ ప్రణాళిక, ఇది దేశ రక్షణ దళాలలో లింగ అడ్డంకులను మరింతగా ఛేదిస్తుంది.





## ఎడారుల్లో విధులు

రాజస్థాన్లోని జైసల్మేర్ మారుమూల సరిహద్దు ప్రాంతం. ఇక్కడ ఎవరూ ఊహించని విధంగా వాతావరణ పరిస్థితులు ఉంటాయి. పగలు అధిక ఉష్ణోగ్రతలు ఉంటే, రాత్రి చలి వాతావరణం ఉంటుంది. ఈ రెండింటికి తోడు ఎప్పటికప్పుడు మారే గాలి దిశ కారణంగా ఏర్పడే ఇసుక తిన్నెలు. ఇవన్నీ భద్రతా విధులకు ఆటంకం కలిగిస్తుంటాయి. అయినా బీఎస్ఎఫ్కు చెందిన మహిళా సైనికులు మాత్రం అన్నింటినీ తట్టుకొని భద్రతా విధులు నిర్వహిస్తున్నారు. వేసవిలో ఒక్కోసారి ఉష్ణోగ్రతలు 50 డిగ్రీల సెల్సియస్ దాటినా వెరవకుండా పహారా కాస్తున్నారు."ఈ ప్రాంతంలో వాతావరణం అతిపెద్ద సమస్య. వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు 55 డిగ్రీల సెల్సియస్ దాటి నమోదవుతుంటాయి. ధూళి తుపాను సమయంలో పహారా కాయడం కష్టంగా ఉంటుంది. ఇసుక తిన్నెలు మరొక సమస్య. గాలి దిశ మారే కొద్ది అవి మారుతూ ఉంటాయి. కొన్నిసార్లు ఫెన్సింగ్నే కప్పేస్తాయి. మరికొన్నిసార్లు ఫెన్సింగ్ కింద ఉన్న ఇసుక కూడా తొలిగిపోతుంది. వేసవిలో ఇక్కడ విధులు నిర్వహించడం ఎవరికైనా కష్టంగానే ఉంటుంది. యూనిఫాం ధరిస్తే మహిళ అనే ఆలోచనను పక్కన పెడతాం. దేశ సరిహద్దుల రక్షణ కోసం ఇక్కడ మోహరించారనే ఉద్దేశంతో ముందుకు కదిలి విధులు చేపడతాం." అసిస్టెంట్ కమాండెంట్ అనితా కుమారి అన్నారు.

# వరల్డ్ కప్ షెడ్యూల్ వచ్చేసింది

- 12 ఏళ్ల తర్వాత భారత్ లో మహిళల వన్డే వరల్డ్ కప్
- సెప్టెంబర్ 5-నవంబర్ 2 మధ్యలో భారత్, శ్రీలంక వేదికగా మెగా టోర్నీ
- ఏపిలోని విశాఖపట్నంలోనూ మ్యాచ్ కు గ్రీన్ సిగ్నల్
- పాక్ జట్టుని భారత్లో అడుగు పెట్టనీయమంటున్న భారత సర్కారు

మహిళల వన్డే వరల్డ్ కప్ 2025 షెడ్యూల్ను ఐసీసీ విడుదల చేసింది. ఈ టోర్నీకి సంబంధించిన వేదికలు, తేదీలను అధికారికంగా ప్రకటించారు. ఈ ఏడాది సెప్టెంబర్ 5-నవంబర్ 2 మధ్యలో భారత్, శ్రీలంక వేదికగా ఈ మెగా టోర్నీ జరుగనుంది. భారత్లోని చిన్నస్వామి స్టేడియం (బెంగళూరు), ఏసీఏ స్టేడియం (గౌహతి), హెూల్కర్ స్టేడియం (ఇండోర్), ఏసీఏ-వీడీసీఏ స్టేడియం లో (విశాఖపట్నం) మ్యాచ్ లు జరుగుతాయి. శ్రీలంకలో ప్రేమదాస స్టేడియంలో (కొలంబో) మ్యాచ్లు జరుగుతాయి.

ఈ టోర్నీలో పాకిస్తాన్ ఆడే మ్యాచ్ లు ప్రేమదాస స్టేడియంలో జరుగనున్నాయి. పురుషుల ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సమయంలో జరిగిన ఒప్పందం ప్రకారం పాకిస్తాన్ భారత్లో పర్యటించదు. ఆ టోర్నీ పాకిస్తాన్ లో జరగాల్సి ఉండగా.. భద్రతా కారణాల రిత్యా టీమిండియా ఆ దేశంలో అడుగుపెట్టలేదు. భారత్ ఆడాల్సిన మ్యాచ్ లు హైబ్రిడ్ పద్దతి ప్రకారం దుబాయ్లో జరి గాయి. వరల్డ్ కప్ మ్యాచ్ల కోసం పాకిస్తాన్ కూడా భారత్లో ఆడదని అప్పుడే ఒప్పందం చేసుకున్నారు. భారత్, పాక్ మధ్య తాజా పరిస్థితుల (ఆపరేషన్ సిందూర్) నేపథ్యంలో పాక్ జట్టు మన దేశం లో మ్యాచ్లు ఆడతామన్న భారత ప్రభుత్వం ఒప్పుకునే పరిస్థితి లేదు.

కాగా, ఈ మెగా టోర్నీ ఆరంభ మ్యాచ్ సెప్టెంబర్ 30న బెంగళూరు లో జరుగనుంది. ఈ మ్యాచ్లో భారత ప్రత్యర్థి క్వాలిఫయర్ పోటీల ద్వారా నిర్ణయించబడుతుంది. అక్టోబర్ 29న తొలి సెమీఫైనల్ (గౌహతి లేదా కొలొంబో (పాక్ క్వాలిఫై అయితే)), 30న రెండో సెమీఫైనల్ (బెంగళూరు) జరుగనున్నాయి. నవంబర్ 2న ఫైనల్ (బెంగళూరు లేదా కొలొంబో) జరుగుతుంది. మహిళల వన్డే వరల్డ్ కప్ 12 ఏళ్ల తర్వాత భారత్ లో జరుగుతుంది. ఈ టోర్నీలో మొత్తం ఎనిమిది జట్లు (భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్తాన్) పాల్గొంటాయి. ఈ టోర్నీలో ఆస్ట్రేలియా డిఫెండింగ్ ఛాంపియన్ హెూదాలో బరిలోకి దిగుతుంది. 2022లో న్యూజిలాండ్ లో జరిగిన ప్రపంచ కప్ ఫైనల్లో ఆస్ట్రేలియా ఇంగ్లండ్ ను ఓడించి ఏడోసారి ఛాంపియన్ గా అవతరించింది. ఈ టోర్నీలో అత్యంత విజయవంతమైన జట్టు ఆస్ట్రేలియానే.




# రిటైర్మెంట్ ప్రకటించిన ఆసీస్ స్టార్




ఆస్ట్రేలియా స్టార్ ఆల్రౌండర్, వరల్డ్కప్ హీరో గ్లెన్ మ్యాక్స్ వెల్ షాకింగ్ నిర్ణయం తీసుకున్నాడు. వన్డే ఫార్మాట్కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ మేరకు తన నిర్ణయాన్ని సోమవారం వెల్లడించాడు. స్వార్థం కోసం ఆడడం తనకు అవసరం లేదన్నాడు. ఇకపై టీ20, టెస్టు ఫార్మాట్లో కొనసాగుతానని చెప్పాడు. వచ్చే ఏడాది జరగనున్న టీ20 వరల్డ్కప్కు ప్రిపేర్ అవ్వడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు.

'2027 వన్డే వరల్డ్కప్ గురించి సెలక్టర్లతో మాట్లాడాను. ఆ టోర్నీలో ఆడుతానని అనుకోవడం లేదని చెప్పా. అందుకే నా స్థానంలో ఇంకెవరికైనా అవకాశం ఇవ్వడానికి ఇదే కరెక్ట్ టైమ్ అని చెప్పాను. ఇప్పట్నుంచి జట్టులో ఉంటేనే, వరల్డ్కప్ వరకు నిలదొక్కుకోవడానికి సమయం దొరుకుతుంది. నాలో ఆట మిగిలి ఉన్నంతవరకు నేను రిటైర్మెంట్ అయ్యేది లేదని గతంలో చెప్పాను. కానీ, నా స్వార్థం కోసం ఒకటి, రెండు సిరీస్లు ఆడలేను. 2027 వన్డే వరల్డ్ కప్ కోసం జట్టు కూర్పు ఎంత ముఖ్యమో నాకు తెలుసు. అందుకే ఈ నిర్ణయం తీసుకుంటున్నాను' అని మ్యాక్స్వెల్ వివరించాడు.

కాగా, 2012లో మ్యాక్స్వెల్ అఫ్గానిస్థాన్పై వన్డేల్లో అరంగేట్రం చేశాడు. దాదాపు 13ఏళ్లు ఆసీస్ జట్టులో కీలక ప్లేయర్గా కొనసాగాడు. 2015, 2023 వన్డే వరల్డ్ కప్ నెగ్గిన ఆసీస్ జట్టులో మ్యాక్స్వెల్ సభ్యుడు. ఇక ఇప్పటివరకు 149 వన్డేల్లో ఆసీస్కు ప్రాతినిధ్యం వహించాడు. 33.81 సగటుతో 3990 పరుగులు చేశాడు. ఇందులో 4 సెంచరీలు, 23 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. మరోవైపు బౌలింగ్లోనూ మ్యాక్స్వెల్ ఆకట్టుకున్నాడు. ఆఫ్ స్పిన్తో 77 వికెట్లు పడగొట్టాడు. ఫీల్డింగ్లో 91 క్యాచ్లు పట్టాడు.

ఇక వన్డేల్లో మ్యాక్సీ డబుల్ సెంచరీ సైతం సాధించాడు. 2023 వరల్డ్కప్లో అఫ్గాన్పై ద్విశతకం నమోదు చేశాడు. దీంతో ఛేజింగ్లో డబుల్ సెంచరీ బాదిన తొలి ఆటగాడిగా రికార్డ్ సృష్టించాడు. ప్రస్తుత ఐపీఎల్లో మ్యాక్సీ పంజాబ్ కింగ్స్ జట్టులో ఉన్నాడు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో చివరి వన్డే ఆడాడు.

'కాటేరమ్మ కొడుకు'

# క్రికెట్కు గుడ్ బై

## క్లాసెన్ షాకింగ్ డెసిషన్

## ఇంటర్నేషనల్ క్రికెట్ కు దూరం కావాలని నిర్ణయం




సౌతాఫ్రికా స్టార్ బ్యాటర్ హెన్రీచ్ క్లాసెన్ ఇంటర్నేషనల్ క్రికెట్ కు గుడ్ బై చెప్పాడు. ఈ మేరకు సోషల్ మీడియాలో సోమవారం ప్రకటించాడు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి వైదొలుగుతున్న ఈరోజు తనకు బ్యాడ్ డే అని క్లాసెన్ పేర్కొన్నాడు. చాలా ఆలోచించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు. సౌతాఫ్రికా జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించడం తన కెరీర్లో గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నాడు. ఈ జర్నీలో తనకు మద్దుతుగా నిలిచిన బోర్డు, టీమ్మేట్స్, ఫ్యాన్స్కు థాంక్స్ చెప్పాడు.

కాగా, 33ఏళ్ల క్లాసెన్ ఆలస్యంగా అంతర్జాతీయ క్రికెట్ లో ఎంట్రీ ఇచ్చాడు. 2018లో టీమ్ఇండియాపై వన్డేల్లో అరంగేట్రం చేశాడు. కేవలం ఏడేళ్లలోనే కెరీర్ ను ముగించేశాడు. ఇప్పటివరకు క్లాసెన్ 4 టెస్టులు, 60 వన్డే, 58టీ20 మ్యాచ్లో ఆడాడు. టెస్టుల్లో 104, వన్డేల్లో 2141 పరుగులు, టీ20ల్లో 1000 పరుగులు చేశాడు. వన్డేల్లో 4 సెంచరీలు, 11 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

అంతర్జాతీయ క్రికెట్లో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన క్లాసెన్, ఐపీఎల్ లో తన మార్క్ చూపించాడు. 2018లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఐపీఎల్ డెబ్యూ ఆడాడు. ఆ తర్వాత సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు మారాడు. అతడిని సన్రైజర్స్ ఫ్రాంచైజీ రూ.23 కోట్ల భారీ ధరకు రిటైన్ చేసుకుంది. ఆరెంజ్ ఆర్మీలో క్లాసెన్ దూకుడైన ఆటతీరుతో అలరిస్తున్నాడు. 49 మ్యాచ్లో 169.73 స్టైక్ రేట్తో 1480 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉండడం విశేషం.

మరోవైపు, సోమవారమే ఆస్ట్రేలియా క్రికెటర్ గ్లెన్ మ్యాక్స్వెల్ కూడా వన్డే ఫార్మాట్కు వీడ్కోలు పలికాడు. ఈ మేరకు రిటైర్మెంట్ నిర్ణయాన్ని సోషల్ మీడియాలో అనౌన్స్ చేశాడు. ఇకపై టీ20, టెస్టుల్లో కొనసాగనున్నట్లు చెప్పాడు. ఒకేరోజు గంటల వ్యవధిలో ఇద్దరు ఆటగాళ్లు రిటైర్మెంట్ ప్రకటించడం వల్ల ఫ్యాన్స్ నిరాశ చెందుతున్నారు. 33ఏళ్లకే రిటైర్మెంట్ ఇవ్వడంతో షాక్ కు గురవుతున్నారు.

ఈ సీజన్లోనూ క్లాసెన్ అద్భుతంగా రాణించాడు. పలు కీలక ఇన్నింగ్స్ ఆడాడు. 13 ఇన్నింగ్స్లో 172.70 స్టైక్ రేట్తో 487 పరుగులు చేశాడు. ఇందులో 25 సిక్సు బాదడం విశేషం. ఇంటర్నేషనల్ క్రికెట్కు గుడ్ బై చెప్పినా, క్లాసెన్ ఐపీఎల్లో కొనసాగనున్నాడు.

# హార్దిక్ పాండ్యాకు బీసీసీఐ భారీ షాక్



ఐపీఎల్ 2025లో భాగంగా జూన్ 1 న జరిగిన క్వాలిఫయర్-2 మ్యాచ్లో ముంబై ఇండియన్స్ ను పంజాబ్ కింగ్స్ 5 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడించింది. తద్వారా ముంబై ఇంటికి, పంజాబ్ ప్లే ఆఫ్స్ కు చేరాయి. జూన్ 3న జరుగనున్న ఫైనల్లో పంజాబ్.. ఆర్సీబీతో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్ కూడా అహ్మదాబాద్ వేదికగా జరుగనుంది.కాగా, ఓటమి బాధలో ఉన్న ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు బీసీసీఐ భారీ షాకిచ్చింది. ఈ సీజన్లో మూడోసారి స్లో ఓవర్ రేట్ మెయింటైన్ చేసినందుకు గానూ రూ. 30 లక్షల జరిమానా విధించింది. ముంబై ఇండియన్స్ లోని సభ్యులందరికీ కూడా 50 శాతం (రూ. 12 లక్షలు) మ్యాచ్ ఫీజ్ జరిమానాగా పడింది.

ఈ సీజన్లో రూల్స్ మారడంతో హార్దిక్ సస్పెన్షన్ నుంచి తప్పించుకున్నాడు. ఈ సీజన్కు ముందు వరకు ఓ సీజన్ లో మూడు మ్యాచ్ ల్లో స్లో ఓవర్ రేట్ మెయింటైన్ చేస్తే ఓ మ్యాచ్ సస్పెన్షన్ విధించేవారు. ఇదే మ్యాచ్లో పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కు కూడా జరిమానా పడింది. ఈ సీజన్లో రెండోసారి స్లో ఓవర్ రేట్ మెయింటైన్ చేయడంతో రూ.24 లక్షల ఫైన్ విధించారు. పంజాబ్ జట్టు సభ్యులకు ఒక్కొక్కరికి వ్యక్తిగతంగా రూ. 6 లక్షలు లేదా వారి మ్యాచ్ ఫీజులో 25 శాతం (ఇందులో ఏది తక్కువైతే అది జరిమానా విధిస్తారు) కోత విధించారు.

ఇదిలా ఉంటే, నిన్నటి మ్యాచ్ లో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్కు దిగిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్ (26 బంతుల్లో 44బీ 4 ఫోర్లు, 3 సిక్సు), తిలక్ వర్మ (29 బంతుల్లో 44బీ 2 ఫోర్లు, 2 సిక్సు), నమన్ ధీర్ (18 బంతుల్లో 37బీ 7 ఫోర్లు) దంచేశారు. అజ్మ తుల్లా ఒమర్జాయ్ 2 వికెట్లు తీశాడు. తర్వాత లక్ష్యఛేదనకు దిగిన పంజాబ్ 19 ఓవర్లలో 5 వికెట్లకు 207 పరుగులు చేసి గెలిచింది. నాయకుడు శ్రేయస్ అయ్యర్ (41 బంతుల్లో 87 నాటౌట్బీ 5 ఫోర్లు, 8 సిక్సు) జట్టు గెలిచేదాకా నడిపించాడు. నేహల్ వధేరా (29 బంతుల్లో 48బీ 4 ఫోర్లు, 2 సిక్సు) రాణించాడు.

# విరాట్ కోహ్లీ పబ్ పై కేసు

## రూల్స్ పాటించనందుకే కేసు పెట్టిన బెంగళూరు పోలీసులు



టీమ్ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీకి చెందిన 'వన్8 కమ్యూన్ పబ్'కు మరోసారి అధికారులు నోటీసులు ఇచ్చారు. నిబంధనల ఉల్లంఘనల కేసులో బెంగళూరులోని కోహ్లీ పబ్పై కేసు నమోదు చేశారు. పబ్ లో ధూమపానం చేసేందుకు ప్రత్యేకించి స్మోకింగ్ జోన్ లేనందున కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. COTPA చట్టం ప్రకారం సుమోటోగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గతంలో కూడా విరాట్ పబ్పై కేసు నమోదైంది. సమయానికి మించి పబ్ను నడుపుతుండడం వల్ల గతేడాది జూన్లో వన్8 పబ్పై కేసు నమోదైంది. అంతేకాదు ఫైర్ సెఫ్టీ ఉల్లంఘన కేసులో కూడా గతంలో కేసు నమోదైంది.

# ఓటమి తట్టుకోలేని కార్ల్ సన్




నార్వే చెస్ టోర్నమెంట్ లో భారత ఛాంపియన్ డి. గుకేశ్ మాజీ వరల్డ్ నెంబర్ వన్ ప్లేయర్ మాగ్నస్ కార్ల్ సన్ పై అద్భుత విజయం సాధించాడు. ఓటమి అంచున ఆటను మలుపు తిప్పి విజయం సాధించాడు. ఆరో రౌండ్లో అద్భుత వ్యూహంతో కార్ల్ సన్ను చిత్తు చేశాడు. అయితే, ఈ పరిణామాన్ని జీర్ణించుకోలేకపోయిన కార్ల్ సన్ టేబుల్ పై గట్టిగా చరచడంతో చదరంగం పావులు కొన్ని చెల్లాచెదురుగా పడ్డాయి. గుకేశ్ మాత్రం ఎప్పటిలాగే గంభీరంగా తన విజయాన్ని ఆస్వాదించాడు. కార్ల్ సన్ షేక్ హ్యాండ్ ఇస్తూ తన చేయి గట్టిగా విదిలించినా కూడా గుకేశ్ తన ప్రత్యర్థి పరిస్థితి అర్థం చేసుకుని హుందాగా వ్యవహరించాడు. గ్రాండ్ మాస్టర్ అయిన కార్ల్ సన్పై గుకేశ్ కు ఇది తొలి విజయం. ప్రజ్ఞానంద తరువాత కార్ల్ సన్ పై గెలిచిన రెండో భారతీయ ఆటగాడిగా నిలిచాడు. ఆ తరువాత గుకేశ్ మీడియాతో మాట్లాడాడు. తన విజయంపై స్వల్పం అసంతృప్తి వ్యక్తం చేశాడు. 'నేను అనుకున్నట్టు జరగలేదు. అయినా ఓకే. ఇదీ విజయమే' అని కామెంట్ చేశాడు. ఇక ఓటమి తట్టుకోలేక కార్ల్ సన్ అప్ సెట్ కావడంపై కూడా గుకేశ్ స్పందించాడు. అతడి ఫ్రస్ట్రేషన్ను అర్థం చేసుకోగలనని అన్నాడు. తానూ గతంలో అనేక సార్లు ఇలా టేబుల్పై గట్టిగా చరిచి అసంతృప్తి వెళ్లగక్కిన విషయాన్ని తెలిపాడు.

అయితే, అంత నిరాశలో కూడా కార్ల్సన్ గుకేశ్ ను అభినందించాడు. తొలుత అతడికి షేక్ హ్యాండ్ ఇచ్చి ఆపై వెళుతూ అతడి భుజాన్ని అభినందనపూర్వకంగా తట్టి వెళ్లాడు. మరోవైపు, ఈ విజయంతో గుకేశ్ కూడా క్షణకాలం ఆశ్చర్యపోయాడు. ఎగసిపడుతున్న భావోద్వేగాన్ని తట్టుకోలేక తన సీటులోంచి లేచి వెళ్లి ఓ పక్కన కొన్ని క్షణాల పాటు నిలబడిపోయాడు.

ఇక మ్యాచ్ సందర్భంగా కార్ల్ సన్ మొదటి నుంచే తన ఆధిపత్యాన్ని ప్రదర్శించాడు. చివర్లో మాత్రం పట్టు కోల్పోయాడు. ఆరో రౌండ్లో గుకేశ్ ఒక్కసారిగా ఆటను మలుపు తిప్పి విజయాన్ని అందుకున్నాడు. నార్వే చెస్-2025 పాయింట్ల పట్టికలో 8.5 పాయింట్లతో మూడో స్థానానికి చేరుకున్నాడు. గుకేశ్ కంటే ఒక పాయింట్ ఎక్కువున్న మాగ్నస్ కార్ల్ సన్ రెండో స్థానంలో, అమెరికా ప్లేయర్ ఫాబియానో కరూయానా తొలి స్థానంలో ఉన్నారు.

## సౌతాఫ్రికా మాస్టర్ ప్లాన్..

# ఇక ఆసీస్కు చుక్కలే







వరల్డ్ టెస్టు ఛాంపియన్ షిప్-2025 ఫైనల్ కు సమయం అసన్నమవుతోంది. జూన్ 11 నుంచి 15 వరకు లార్డ్స్ వేదికగా జరగనున్న తుది పోరులో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లు అమీతుమీ తెల్చుకోనున్నాయి. ఈ క్రమంలో సౌతాఫ్రికా క్రికెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఫైనల్ మ్యాచ్ కోసం తమ జట్టు బౌలింగ్ కన్సల్టెంట్ గా ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలింగ్ దిగ్గజం స్టువర్ట్ బ్రాడ్ ను సీఎస్ఏ నియమించింది. ఫైనల్ మ్యాచ్ కు రెండు రోజుల ముందు ప్రోటీస్ జట్టుతో బ్రాడ్ చేరనున్నాడు. లార్డ్స్ మైదానంలో పరిస్థితులపై బ్రాడ్కు పూర్తి స్థాయి అవగహన ఉంది. అతడు తన కెరీర్లో ఎన్నో మ్యాచ్లు ఈ క్రికెట్ మక్కాలో ఆడాడు. ఈ నేపథ్యంలోనే అతడితో సీఎస్ఏ తమ కోచింగ్ స్టాఫ్లోకి చేర్చుకుంది.

**రికార్డుల రారాజు..** కెరీర్లో 167 టెస్ట్ లు, 121, వన్డేలు, 56 టీ20లు ఆడిన బ్రాడ్ ఎన్నో రికార్డులను నమోదు చేశాడు. టెస్టో అత్యధిక వికెట్లు (604) తీసిన బౌలర్ల జాబితాలో ఐదో స్థానంలో నిలిచిన బ్రాడ్ బౌలింగ్ తో పాటు బ్యాటింగ్లోనూ పలు రికార్డులు నెలకొల్పాడు. టెస్ట్ ల్లో బ్రాడ్ 244 ఇన్నింగ్స్ను ఆడి 3662 పరుగులు చేశాడు. ఇతని ఖాతాలో సెంచరీ (169), 13 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

**డబ్ల్యూటీసీ ఫైనల్కు సౌతాఫ్రికా జట్టు :** టెంబా బావుమా (కెప్టెన్), ఎయిడెన్ మార్క్రమ్, లుంగి ఎంగిడి, టోనీ డి జోర్జి, డేవిడ్ బెడింగ్ హమ్, కేశవ్ మహరాజ్, ట్రిస్టన్ స్టబ్స్, కార్బిన్ బాష్, సెనురన్ ముత్తుసామి, మార్కో జాన్సెన్, కగిసో రబాడ, కైల్ వెర్రెయిన్, డేన్ ప్యాటర్సన్, వియాన్ ముల్డర్, ర్యాన్ రికెల్టన్.

**డబ్ల్యూటీసీ ఫైనల్ కు ఆసీస్ జట్టు :** ఉస్మాన్ ఖ్వాజా, సామ్ కోన్ స్టాస్, మార్నస్ లబుషేన్, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, కామెరూన్ గ్రీన్, ఇంగ్లిస్, అలెక్స్ క్యారీ, వెబ్స్టర్, పాట్ కమిన్స్ (కెప్టెన్), మిచెల్ స్టార్క్, హేజెల్ వుడ్, స్కాట్ బోలాండ్, నాథన్ లయన్, మాథ్యూ కుహ్నెమాన్.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
3 జూన్2025



suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

# 'రానా నాయుడు సీజన్ 2'లో నాగ నాయుడు

'రానా నాయుడు సీజన్ 2'లో నాగ నాయుడుగా వెంకటేష్ దగ్గుబాటి తిరిగి వచ్చారు. కానీ వెంకటేష్, నాగ నాయుడుకి చాలా తేడా ఉంటుంది. నాగ నాయుడు స్వార్థపరుడు, నియమాలను ఉల్లంఘిస్తుంటాడు. కానీ నిజ జీవితంలో వెంకటేష్ మాత్రం ఇలాంటి వాటన్నంటికీ దూరంగా ఉంటారు. నాగ నాయుడు కుటుంబం కోసం ఎంతటి వరకు అయినా వెళ్తాడు, చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తాడు.. అదే అతన్ని మనం గుర్తు పెట్టుకునేలా చేస్తుంది. తాను పోషించిన పాత్ర గురించి వెంకటేష్ మాట్లాడుతూ.. 'నాగ నాయుడు పాత్రని మనం ఊహించలేం. ఎప్పుడు ఏం చేస్తాడో చెప్పలేం. కానీ అతను తన కుటుంబం కోసం ప్రాణం ఇస్తాడు. అదే నాకు కనెక్ట్ అయిన పాయింట్. నిజ జీవితంలో నాకు ఆ పాత్రకు ఉన్న కనెక్షన్ అదే. మేమిద్దరం మా కుటుంబాలను ప్రేమిస్తాము.. కానీ అక్కడే ఎంతో తేడా ఉంటుంది. నా పాత్ర ఎలా ఉంటుందో ఊహించగలరు. కానీ నాగ ఎప్పుడు ఏం చేస్తాడో ఎవ్వరూ ఊహించలేరు. నాగకి డ్రామా అంటే ఎక్కువగా ఇష్టం. నాకు మైండ్ గేమ్స్ ఆడటం ఇష్టం ఉండదు. నేను ఆడను. కానీ నాగ అలాంటి ఆటల్లో ఆశ్చర్య పరుస్తుంటాడు. అతను ఏమి ఆలోచిస్తుంటాడో మనకు తెలియదు.. అస్సలు ఊహించలేం.. ఈ సారి అభిమానుల్ని మరింతగా ఆకట్టుకునేలా ఈ పాత్ర ఉంటుంది' అని అన్నారు.



# కుబేర ఆడియన్స్ కి ఖచ్చితంగా నచ్చుతుంది

ధనుష్-నాగార్జున హీరోలుగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తెలుగు-తమిళ ద్విభాషా చిత్రం 'కుబేర' ఆడియో లాంచ్ చెన్నైలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అభిమానులు, మీడియా, చిత్ర పరిశ్రమ నుండి ప్రముఖులు హాజరయ్యారు.
ఈ కార్యక్రమంలో హీరోలు ధనుష్, నాగార్జున, హీరోయిన్ రష్మిక మందన్న, దర్శకుడు శేఖర్ కమ్ముల, మ్యూజిక్ డైరెక్టర్ దేవి శ్రీ ప్రసాద్, నిర్మాతలు సునీల్ నారంగ్, జాన్వి నారంగ్, భరత్ నారంగ్, సిమ్రాన్ నారంగ్, సినిమాటోగ్రాఫర్ నికేత్ బొమ్మి, ప్రొడక్షన్ డిజైనర్ తోట తరణి, లిరిక్ రైటర్స్ వివేక, చంద్రబోస్, నంద కిషోర్ పాల్గొన్నారు. వారందరూ ఈ సినిమా గురించి తమ ఉత్సాహాన్ని పంచుకు న్నారు. హీరో నాగార్జున మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. అడయార్‌లో పుట్టి, గిండి ఇంజనీరింగ్ కళాశాలలో చదువుకున్నాను. చెన్నై కుటుంబంలో వివాహం చేసుకుని, ఇక్కడే తన కెరీర్‌ను ప్రారంభించాను. చెన్నై ప్రేక్షకుల నుండి సంవత్సరాలుగా తనకు లభించిన ప్రేమకు కృతజ్ఞతలు. "కుబేర' ఆడియన్స్ కి ఖచ్చితంగా నచ్చుతుంది. శేఖర్ కమ్ముల గారు సినిమాని అద్భుతంగా తీశారు. ఈ సినిమా తర్వాత సూపర్‌స్టార్ రజనీకాంత్ కూలీ ప్రేక్షకులను సర్ ప్రైజ్ చేయడానికి రెడీ వుంది'అన్నారు.



# ధియేటర్, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థను నాశనం చేస్తున్నది ఆ నలుగురే



తెలుగు చిత్ర పరిశ్రమలో మొదలైన థియేటర్స్ సమస్యకు ఇండస్ట్రీలోని ఆ నలుగురే కారణం అన్నారు టీఎఫ్ సీసీ ఛైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్. ఆ నలుగురే తమ స్వార్థంతో థియేటర్స్, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థను నాశనం చేస్తున్నారని ఆయన చెప్పారు. ఎఫ్ డీసీ ఛైర్మన్ అధికారాలను దిల్ రాజు దుర్వినియోగం చేశారని, గద్దర్ అవార్డ్స్ లో తెలంగాణ కళాకారులకు, సాంకేతిక నిపుణులకు అన్యాయం జరిగిందని రామకృష్ణ గౌడ్ అన్నారు. టీఎఫ్ సీసీ కార్యాలయంలో రామకృష్ణ గౌడ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ – నేను 92లో ఇండస్ట్రీకి వచ్చాను. శివాజీ రాజాతో అల్లరి పెళ్లాం అనే మూవీ నిర్మించాను. అప్పటి నుంచి నిర్మాతగా, దర్శకుడిగా, డిస్ట్రిబ్యూటర్ గా కొనసాగుతున్నాను. 2002 వరకు థియేటర్స్ లో పర్సెంటేజీ సిస్టమ్ ఉండేది. ఆ తర్వాత ఇండస్ట్రీలో సురేష్ బాబు లాంటి కొందరు తమ స్వార్థంతో రెంట్ సిస్టమ్ మొదలుపెట్టారు. ఆ తర్వాత అల్లు అరవింద్, దిల్ రాజు, ఏషియన్ సునీల్ లాంటి వాళ్లు సురేష్ బాబు బాటలోనే నడిచి మొత్తం థియేటర్స్ ను తమ కబంధ హస్తాల్లో పెట్టుకున్నారు. మొత్తం 1500 థియేటర్స్ లో 300 థియేటర్స్ మాత్రమే ఓనర్స్ రన్ చేస్తున్నారు. మిగతా 1200 థియేటర్స్ ను వీళ్లే లీజ్ కు తీసుకుని రెంట్ మీద నడుపుతున్నారు. మరికొన్నింటికి మెయింటనెన్స్ ఇచ్చి తీసుకున్నారు. దాంతో ఒకప్పుడు తెలంగాణలో 150 మంది డిస్ట్రిబ్యూటర్స్ ఉంటే ఇప్పుడు వేళ్లమీద లెక్కపెట్టేంత మందే మిగిలారు. ఏపీలోనూ పరిస్థితి అలాగే ఉంది. పర్సెంటేజీ సిస్టమ్ పెట్టాలని మేము నిరాహార దీక్ష చేశాం.

# అక్టోబర్ 17న 'తెలుసు కదా'

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ రొమాంటిక్ డ్రామా 'తెలుసు కదా'తో అలరించబోతున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ స్టైలిస్ట్ నీరజా కోన దర్శకత్వం వహించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ



బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్ , టిజి కృతి ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ వేగంగా సాగుతోంది. సిద్ధు జొన్నలగడ్డ సరసన రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు. మేకర్స్ ఈ సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. అక్టోబర్ 17, 2025న సినిమా థియేటర్లలోకి రానుంది. ఈ ప్రీ దీపావళి ధమాకాతో దీపావళి మరింత సందడిగా మారబోతోంది. ఈ చిత్రం హెూల్సమ్ ఎంటర్ టైన్మెంట్‌ని అందించబోతోంది.రిలీజ్ డేట్ పోస్టర్ విజువల్ ఫీస్ట్ లా వుంది. ప్రేక్షకులను తెలుసు కదా వరల్డ్ లోకి తీసుకెళ్ళింది. అనౌన్స్ మెంట్ వీడియో కూడా ఆసక్తికరంగా వుంది. హీరో ఇద్దరు హీరోయిన్స్ మధ్య చిక్కుకునే కాన్ఫ్లిక్ట్ ని ప్రజెంట్ చేస్తోంది. దర్శకురాలు నీరజ కోన తన మొదటి చిత్రంతో తెలుగు సినిమాకు ఒక కొత్త వాయిస్ ని అందిస్తున్నారు. ఇది మనసుని తాకేలా, ఊహించని మలుపులతో నిండిన కథగా వుండబోతోంది. న్యూ జనరేషన్ నిర్మాత కృతి ప్రసాద్ ఈ చిత్రం కథా చర్చల నుంచే డైరెక్టర్ తో దగ్గరగా కలిసి పనిచేశారు. స్క్రిప్ట్ నుండి మౌంటింగ్, ఎగ్జిక్యూషన్ దాకా ప్రతి దశలో కొలాబరేట్ అయ్యారు.

# 'థగ్ లైఫ్' నుంచి 'విశ్వద నాయక' సాంగ్

యూనివర్సల్ హీరో కమల్ హాసన్, లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా 'థగ్ లైఫ్' జూన్ 5న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమాలోని శింబు, అశోక్ సెల్వన్, త్రిష కృష్ణన్, అభిరామి కీలక పాత్రలు పోషిస్తున్నారు. %ూ=% రెహమాన్ సంగీతం అందించారు. ఈ సినిమాలో ఇప్పటివరకు విడుదలైన మూడు పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈరోజు, ఫోర్త్ సింగిల్ – విశ్వద నాయక సాంగ్ ని విడుదల చేశారు. ఇది సినిమాలోని కమల్ హాసన్ పాత్రని



అద్భుతంగా ప్రజెంట్ చేసింది. రెహమాన్ పవర్ ఫుల్ ఆర్కెస్ట్రేషన్ తో అద్భుతమైన ట్రాక్‌ను అందించారు. లిరిక్ రైటర్ అనంత శ్రీరామ్, కమల్ హాసన్ క్యారెక్టర్ నేచర్, అభిరామి, త్రిష పాత్రలలోని డైనమిక్స్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేశారు. ప్రశాంత్ వెంకట్ రాసిన ర్యాప్ పాటకు మరో స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచింది. అలెగ్జాండ్రా జాయ్ వండర్ ఫుల్ వోకల్స్ ఎమోషన్ ని నావిగేట్ చేస్తూ... అమీన్ ర్యాప్ ఎనర్జీని మరింతగా పెంచింది. విజువల్ ఈ పాటలో కమల్ హాసన్ డిఫరెంట్ అవతార్స్ లో కనిపించడం అదిరిపోయింది.

# మరో 'మంజమల్ బాయ్స్' ఈ "డేంజర్ బాయ్స్"

కన్నడలో అనూహ్య విజయం సాధించి వసూళ్ల వర్షం కురిపించిన "అపాయవీడి హెచ్చరిక" చిత్రం "డేంజర్ బాయ్స్" పేరుతో తెలుగు ప్రేక్షకులను సైతం ఉర్రూతలూగించేందుకు సన్నద్ధమవుతోంది. ప్రముఖ దర్శకనిర్మాత శ్రీరంగం సతీష్ కుమార్ ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈ చిత్రం ప్రి-రిలీజ్ వేడుక హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్ లో ఘనంగా నిర్వహించారు!! తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్ "డేంజర్ బాయ్స్" ఫస్ట్ లుక్ రిలీజ్ చేయగా... టీజర్ ను ప్రముఖ దర్శకనిర్మాత డాక్టర్ లయన్ సాయివెంకట్, పాటలను ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, జాతీయ మానవ హక్కుల కమిషన్ మెంబర్ సత్యవర్ధన్ విడుదల చేశారు. ట్రైలర్ ను తెలుగు దర్శకుల సంఘం అధ్యక్షులు వీర శంకర్ ఆవిష్కరించారు. ఈ వేడుక కోసం బెంగళూర్ నుంచి మొత్తం చిత్రబృందం హైదరాబాద్ రావడం విశేషం. "దండుపాళ్యం, కేజీఎఫ్ కాంతారా" చిత్రాల కోవలో... కన్నడలో అనూహ్య విజయం సాధించిన ఈ చిత్రం తెలుగులోనూ సంచలనం సృష్టించడం ఖాయమని అతిధులు పేర్కొన్నారు. ఈ ట్రైలర్, సాంగ్స్ చూస్తుంటే... ఈ చిత్రం మరో "మంజమల్ బాయ్స్" అవుతుందనిపిస్తోందని వారు తెలిపారు. యశశ్విని క్రియేషన్స్ – గీతా ఫిలిమ్స్ పతాకలపై శ్రీరంగం సతీష్ కుమార్ సమర్పణలో... వి.జి.మంజునాథ్ – పూర్ణిమ ఎమ్.గౌడ్ నిర్మించిన ఈ చిత్రానికి రచన – దర్శకత్వం: అభిజిత్ తీర్థహల్లి. వికాస్ ఉత్తయ్య, రాధా భగవతి, అశ్విన్ హసన్, రాఘవ్ కొడబాద్రి, మిథున్ తీర్థహల్లి ముఖ్య తారాగణంగా కన్నడలో విజయ దుందుభి మ్రోగించిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ కి సంగీత దర్శకుడు – ఛాయాగ్రాహకుడు ఒక్కరే కావడం గమనార్హం.



# కిరణ్‌అబ్బవరం న్యూ మూవీ అప్‌డేట్

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం, యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీ గౌరి ప్రియ జంటగా "కలర్ ఫోటో", "బేబి" వంటి కల్ట్ క్లాసిక్ మూవీస్ ప్రేక్షకులకు అందించిన దర్శక నిర్మాత సాయి రాజేశ్, ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ కాంబినేషన్ లో ఓ క్రేజీ మూవీ తెరకెక్కుతోంది. ఈ చిత్రాన్ని అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై సాయి రాజేశ్, ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు.
సాయి రాజేశ్ కథను అందిస్తున్న ఈ చిత్రానికి రవి



నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ నెల 2వ తేదీ సాయంత్రం 5.35 నిమిషాలకు ఈ సినిమా టైటిల్, గ్లింప్స్ రివీల్ చేయబోతున్నారు. చాలా రోజుల తర్వాత ఈ చిత్రానికి మెలొడీ బ్రహ్మ మణిశర్మ సంగీతాన్ని అందించడం ఈ సినిమా పై అంచనాలు రేకెత్తిస్తుంది. మనసును తాకే భావోద్వేగాలతో కూడిన ఓ సరికొత్త ప్రేమ కథను ఈ చిత్రంలో ప్రేక్షకులు చూడబోతు న్నారు. "క" సినిమా లాంటి సూపర్ హిట్ కొట్టిన హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ మూవీ లవర్స్ దృష్టిని ఆకర్షిస్తోంది.

# సుధీర్ బాబు 'జటాధర'

మే31 లెజెండ్రీ సూపర్‌స్టార్ కృష్ణ జయంతి. ఈ సందర్భంగా 'జటాధర' చిత్ర యూనిట్ ఈ ఐకానిక్ యాక్టర్‌కు హృదయపూర్వకంగా నివాళులు అర్పించింది. కృష్ణ తిరుగులేని చరిష్మా, లార్జర్ దేన్ లైఫ్ స్క్రీన్ ప్రెజెన్స్ టీమ్‌కి స్ఫూర్తినందిస్తూ వారికి సృజనాత్మకతంగా ముందుకు వెళ్లటానికి తోడ్పాడునందిస్తోంది. తెలుగు వెండితెరపై దేవుడికి, తుపానుగా,సినిమా ప్రపంచంలో శాశ్వతమైన ప్రభావితాన్ని చూపించిన శక్తిగా లెజెండీ యాక్టర్ సూపర్‌స్టార్ కృష్ణను 'జటాధర' చిత్రయూనిట్ స్మరించుకుంది. తమ కథలను ఈ ప్రపంచానికి



అందించటానికి కృషి చేస్తోన్న ఈ జట్టుకు ఆయన చూపిన దారి మార్గదర్శకత్వంగా నిలుస్తోంది. 'హ్యాపీ బర్త్‌డే టు ది కింగ్ ఆఫ్ చర్మిష్మా' అంటూ సినీ పరిశ్రమపై ఆ లెజెండ్రీ నటుడి చిరస్మరణీయ ప్రభావాన్ని శ్లాఘించింది. ప్రతిష్టాత్మకంగా రూపొందుతోన్న 'జటాధర' సినిమా షెడ్యూల్ చిత్రీకరణను పూర్తి చేసుకుంది. ఈ చిత్రం నటీనటులు, టెక్నీషియన్స్ సినీ ప్రయాణంలో మైల్‌స్టోన్ మూవీగా నిలిచిపోనుంది.

# రాజేంద్ర ప్రసాద్ లేకపోతే ఈ చిత్రం లేదు



నటకిరీటి డా. రాజేంద్ర ప్రసాద్, అర్చన, రూపేశ్, ఆకాంక్ష ప్రధాన పాత్రల్లో మా ఆయి క్రియేషన్స్ బ్యానర్ మీద రూపేశ్ నిర్మించిన చిత్రం 'షష్టిపూర్తి'. పవన్ ప్రభ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మే 30న విడుదలైంది. ప్రస్తుతం ఈ మూవీకి మంచి ఆదరణ లభిస్తోంది. థియేటర్లలో సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతుండటంతో సోమవారం నాడు కల్చరల్ బ్లాక్ బస్టర్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో, నిర్మాత రూపేశ్ మాట్లాడుతూ .. "షష్టిపూర్తి'ని ఇంతలా సపోర్ట్ చేస్తున్న ఆడియెన్స్, మీడియాకు థాంక్స్. ఈ మూవీని థియేటర్లో చూస్తేనే మంచి ఫీలింగ్ వస్తుంది. ఇళయరాజా గారి మ్యూజిక్, తోట తరణి గారి సెట్స్‌ను బిగ్ స్క్రీన్‌లో చూస్తేనే ఆ ఫీలింగ్ వస్తుంది. కొత్త వారు చేసిన పాత్రల్ని కూడా ఆడియెన్స్ గుర్తు పెట్టుకుంటున్నారు. ఫ్యామిలీతో ఈ సినిమాను అందరూ చూడండి. ఈ రోజు ఇళయరాజా గారి పుట్టిన రోజు. మా టీం తరుపున ఆయనకు బర్త్ డే విషెస్ చెబుతున్నాం. రాజేంద్ర ప్రసాద్ గారు లేకపోతే ఈ చిత్రం లేదు. రాజేంద్ర ప్రసాద్ గారు, అర్చన గారి సహకారంతోనే ఈ చిత్రంలో నటించాను. నా నటనకు మెచ్చుకుంటున్నారంటే వారే కారణం. పవన్ ప్రభ నాకు మంచి స్నేహితుడు. క్లైమాక్స్ చూసి చాలా మంది ఏడ్చేస్తున్నారు. మా సినిమాను చూడని వారంతా చూడండి. అందరికీ నచ్చుతుంది' అని అన్నారు.

# జూన్ 6న 'పాడేరు 12వ మైలు'



ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి ఆశీసులతో సాయి లక్ష్మీ గణపతి మూవీ క్రియేషన్స్ బ్యానర్ పై సత్యం రాజేష్, శ్రవణ్ , కాలకేయ ప్రభాకర్ ప్రధాన పాత్రల్లో ఎన్. కె దర్శకత్వంలో గ్రంధి త్రినాధ్ ప్రొడ్యూసర్ గా లోతేటి కృష్ణ కో ప్రొడ్యూసర్ గా సుహాన హీరోయిన్ గా నటిస్తోన్న చిత్రం 'పాడేరు 12వ మైలు' అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం జూన్ 6న థియేటర్స్ లో గ్రాండ్ గా విడుదల కాబోతోంది.

# ఎస్వీ కృష్ణారెడ్డి పుట్టినరోజు వేడుకలు



సకుటుంబంగా చూసే ఎన్నో చిత్రాలను రూపొందించి తెలుగు చిత్ర పరిశ్రమకు మర్చిపోలేని ఘన విజయాలు అందించిన దిగ్దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి. 32 ఏళ్ల కెరీర్ లో 42 ఎవర్ గ్రీన్ మూవీస్ రూపొందించారు ఎస్వీ కృష్ణారెడ్డి. ఈ రోజు ఆయన పుట్టినరోజు వేడుకల్ని హైదరాబాద్ ఎఫ్ఎన్ సీసీ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, ఆమని, ఇంద్రజ, లయ, అలీ, శివాజీ రాజా, తనికెళ్ల భరణి, బ్రహ్మానందం, చంద్రబోస్, రవళి, రాజేంద్రప్రసాద్, రోజా, మురళీమోహన్, బండ్ల గణేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ – నన్ను హీరోగా నిలబెట్టిన ఫిల్లర్స్ లాంటి దర్శకులు ఇద్దరు ...ఒకరు ఈవీవీ సత్యనారాయణ, మరొకరు ఎస్వీ కృష్ణారెడ్డి. ఘటోత్కచుడు చిత్రంలో అర్జునుడిగా నటించాను. అది మా కాంబినేషన్ లో మొదటి సినిమా. ఆ తర్వాత వినోదం, ఎగిరే పావురమా, ఆహ్వానం..ఇలా పది చిత్రాలు చేశాను. నేను హీరోగా ఎదిగేందుకు ఆయన సినిమాలన్నీ ఎంతో ఉపయోగపడ్డాయి. అన్నారు.
నటుడు అలీ మాట్లాడుతూ – ఎస్వీ కృష్ణారెడ్డి, అచ్చిరెడ్డి చేసిన ఎన్నో చిత్రాల్లో నేను నటించాను. నా జీవితంలో యమలీల సినిమా ఎప్పటికీ మర్చిపోలేను. స్నేహానికి వీరిద్దరూ మారుపేరు. నాలాగే ఎంతోమంది నటీనటుల కెరీర్ లను నిలబెట్టిన దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతున్నా అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.